

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 21 పేజీలు: 12 వెల: 6.50


రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక 2లో

జయలలిత ఆభరణాలకు ఆరు ట్రంకు పెట్టెలు! 9లో






# 100% సాక్షరతకే 'తోఫా'లు

- వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారులకు నగదు జమచేసిన సిఎం జగన్
- ఇప్పటిదాకా 56,194 మందికి 78.53 కోట్లు జమ



**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చదువు మనిషికి ఆలోచన శక్తిని ఇస్తుందన్నారు. అందుకే అన్ని ప్రాధాన్యత కార్యక్రమాలకు ప్రభుత్వం కనీస విద్యాజ్ఞానం ఉండే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి అక్టోబరు-డిసెంబరు- 23 త్రైమాసికానికి అర్హులైన 10,132 మంది లబ్ధి దారులకు కంప్యూటర్ బటన్ నొక్కి రూ.78.53 కోట్లు జమ చేసారు. ఇప్పటి వరకు 56,194 మంది 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' లబ్ధిదారులకు రూ.427.27కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగా చూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్స హించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని, కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు, వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులను ప్రోత్స హించడం, పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కూడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ది రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. తమ ప్రభుత్వం కల్యాణ మస్తు, షాదీతోఫా కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత 2022 అక్టోబరు- డిసెంబరు త్రైమాసికంలో 4,536 లబ్దిదారులకు రూ.38.18కోట్లు, జనవరి-మార్చి2023 త్రైమాసికంలో 12,132 మంది లబ్దిదారులకు రూ.87.32 కోట్లు, ఏప్రిల్- జూన్ 2023లో 18,883 మంది లబ్దిదారులకు రూ.141.60కోట్లు, జూలై-సెప్టెంబరు 2023 త్రైమాసికానికి 10,511 మంది లబ్దిదారులకు రూ.81.64కోట్లు, అక్టోబరు-డిసెంబరు23 అంటే ప్రస్తుత త్రైమాసికానికి 10.132 లబ్దిదారులకు. రూ.78.53కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో 17.709 మంది లబ్దిదారులకు రూ.68.68కోట్లు ఇచ్చి సరిపెట్టారన్నారు. అదే తమ ప్రభుత్వం దాదాపు రెండు రేట్లు మేరకు లబ్దిదారులకు ప్రయోజనం కల్పించిందని ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, ఆయా కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, జిల్లాకలెక్టర్లు, ఆయాశాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా"ను అందిస్తున్నామన్నారు. వధూవరుల వివాహమైన 30 రోజులలోపు తమదగ్గర్లోని గ్రామ/ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్ధిక సాయం అందుతుందన్నారు. వేరిఫికేషన్ పూర్త యిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" అందిస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు >>2



## కేంద్ర విద్యాసంస్థలు జాతికి అంకితం

- హైదరాబాద్, తిరుపతి, కర్నూలు, విశాఖలో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఎన్డీయె హయాంలోనే కాశ్మీర్ అభివృద్ధి
- 370 ఆర్టికల్‌పై సినిమాను స్వాగతిస్తున్నా: ప్రధాని మోడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అందుబాటులోకి తెచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రకటించిన కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భవనాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఐఐఎం విశాఖ, ఐఐఐ టిడిఎం కర్నూల్ శాశ్వత క్యాంపస్‌లను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్‌ను వర్చువల్ మోడ్‌లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇచ్చిన >>2

## రైతుల చర్చలు మళ్లీ విఫలం



- శంభూ సరిహద్దులో మోహరించిన రైతులు
- ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఢిల్లీ శివార్లలో హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనలతో ఢిల్లీ పరిసరాలు అట్టుడుకుతున్నాయి. పంటలకు కనీస మద్దతు ధరపై నాల్గో దవిడత చర్చలు కూడా విఫలం కావడంతో బుధవారం ఢిల్లీని ముట్టడిస్తామని రైతు సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి. దీంతో హై అలెర్ట్ నెలకొంది. పలు వైపులనుంచి ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు వేల సంఖ్యలో బయల్దేరివెళుతున్నారు. అయితే ఢిల్లీ ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తమై రైతులను అడ్డుకుంటున్నారు.

పంజాబ్ హర్యానా సరిహద్దులోని శంభు బోర్డర్ నుంచి భారీ యంత్రాలతో రైతులు ఢిల్లీవైపు దూసుకొస్తున్నారు. బుల్‌డోజర్లు, జేసీబీలతో రైతులు రావడంతో పరిస్థితి అదుపుతప్పుతోందని కేంద్రం భావిస్తోంది. అయితే పోలీసుల బారికేడ్లు బద్దలు కొడ్తామని రైతు సంఘాలు మొడిగా ముందుకు వెళుతున్నాయి. ఈ క్రమంలో రైతుల ఆందోళనపై పంజాబ్ హర్యానా కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆందోళన చేసే హక్కు అందరికీ ఉందని,, కానీ ప్రశాంతంగా నిరసనలు చేపట్టాలని కోరింది. హైవేలపై ట్రాక్టర్లు, ట్రాలీలతో రైతులను అనుమతించొద్దని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తమకు అవసరమైన పంటలు కాకుండా ప్రభుత్వానికి నచ్చిన పంటలకు ఐదేళ్లపాటు కనీస మద్దతు ధర గ్యారంటీగా ఇస్తామని కంద్రం చెబుతోందని, లిఖితపూర్వక హామీనివ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే నాల్గో విడత చర్చలు కూడా విఫలం కావడంతో కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోకి ఎవరిని ఎంటర్ కానివ్వకుండా చర్యలు తీసుకున్నారు.

కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలను రైతు సంఘాలు అంగీకరించలేదు. దీంతో బుధవారం మరోసారి ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. తాము శాంతియుతంగానే చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతామని రైతు సంఘాలు వెల్లడించాయి. తమ డిమాండ్ల సాధనకు ఆరు రోజులుగా ఢిల్లీ శివారు శంభూ వద్ద రైతులు ఆందోళన చేస్తున్నారు. రైతు సంఘాల నేతలతో నాలుగు విడతలుగా కేంద్ర ప్రభుత్వం తరపున మంత్రులు చర్చలుజరిపారు. ఢిల్లీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆందోళన విరమించాలని, ప్రభుత్వం డిమాండ్లను పరిశీలి స్తుందని చెప్పినా రైతులు వినిపించుకోవడం లేదు. శంభూ >>2

## రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి అధికార పార్టీకి చెందిన ముగ్గురు వైఎస్సార్సీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నామినేషన్‌ల ఉపసంహారణకు తుది గడువు ముగిసింది. రంగంలో నిలిచిన వైఎస్సార్సీ అభ్యర్దులు గొల్లబాబురావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి ఏకగ్రీవమైనట్లు స్పష్టమైంది. ఇందుకు సంబంధించి ఎన్నికల అధికారి అధికార ప్రకటన చేయాల్సివుంది. రాజ్యసభలో ఇప్పుడు వైకాంగ్రెస్ పార్టీ 11 మంది ఎంపీలున్నాయి.

ఒకరకంగా ఆ పార్టీ పలు సందర్భాలో రాజ్యసభలో నిర్మాణ శక్తిగా నిలువనున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో టిడిపికి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నాలుగు దశాబ్దాలుపై బడిన రాజకీయ చరిత్ర కలిగిన టిడిపి ఈ పరిస్దితి రావడం ఇదే ప్రథమం. రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్సీ అభ్యర్దులు గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.



సిఎం జగన్‌తో రాజ్యసభకు ఎంపీలుగా ఎన్నికైన గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి

## తిరుమలలో భక్తుల నిలువు దోపిడి!

- అధిక ఛార్జీలతో దోచుకుంటున్న టాక్సీ డ్రైవర్లు
- ప్రిపెయిడ్ విధానానికి గ్రహణం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై అధిక ఛార్జీలు వసూలుచేసి ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంతదూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోఫణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు ఫిర్యాదు చేస్తున్నారు. నిర్ణీత ఛార్జీలు వసూలుచేసేలా, ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేలా టిటిడి, తిరుపతి జిల్లా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఏడునెలలుగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీయజమానుల ఒత్తిళ్లు, రాజకీయ నేతల ప్రోద్బలం పోలీసు అధికారులపై రావడంతోనే మిన్నకుండిపోయారనే వాదన లేకపోలేదు. తిరుమలకు దేశవిదేశాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటే వీరిలో 70శాతం మంది భక్తులు ఆర్టీసీ బస్సులు, రైళ్లలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందురోడ్డుపై నుండి సిఆర్ఒ, పిఎసిలు, పద్మావతి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే 300రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధిక శాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూ కాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు!:**

తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్లాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500 వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

## చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే! 9లో




మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల

## మళ్లీ సొంత గూటికి ఆళ్ల

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) మళ్లీ వైకాంగ్రెస్ గూటిలో చేరారు. సిఎం జగన్ ఆయనను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. రాజకీయాల్లో అనుహ్య నిర్ణయంతో ఒక్కసారిగా సంచలనం సృష్టించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీకి, ఎంఎల్ఏ పదవికి డిసెంబరులో రాజీనామా చేసారు. ఆయన ఎంఎల్ఎ పదవి రాజీనామాకు ఇంకా ఆమోదం లభించలేదు. ఆళ్ల రాజీనామా అప్పట్లో తీవ్ర సంచలనం >>2

## ఉత్తరాంధ్ర గర్జనతో జగన్ గుండె గుబులు

### నర్సీపట్నం 'శంఖారావం'లో లోకేష్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బాబు హయాంలో ఉత్తరాంధ్రను అద్భుతంగా అభివృద్ధి చేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఒక్కటే తీసుకువచ్చారని, బాబు హయాంలో పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు తీసుకువస్తే, ఈప్రభుత్వంలో రోజుకో కుంభకోణం, రోజుకో కిడ్నాప్, రోజుకో హత్యలు జరుగుతున్నాయని టిడిపి యువనేత నారాలోకేష్ విమర్శించారు. నర్సీపట్నం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. విశాఖపట్నం ఎంపి భార్య, కొడుకు కిడ్నాప్ అయ్యారంటే ఇక మన పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతేకాందు..రోజుకో బూకబ్జా. వైకాపాభూకబ్జాలకు వ్యతిరేకంగా మాట్లాడిన విశాఖ ఎమ్మార్వో రమణయ్యను అతికిరాతకంగా కొట్టిచంపారన్నారు. జగన్ ప్రతి సభలో తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు, ముసలోడు అంటున్నారని, రోజుతో ముసలోడు ఎవరో తేలిపోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ బస్సు నుంచి దిగాలంటే స్టూల్ వేయాలి. కొబ్బరికాయ కొట్టాలంటే రాయిని ఇద్దరు పైకి ఎత్తాలి నడుం కూడా వంగదు జగన్‌కు, జగన్‌కు బైక్ నడపడం కూడారాదు. ఆటు ఇద్దరు ఇటో ఇద్దరు పట్టుకోవాలి, గత నాలుగేళ్ల పది నెలలుగా గంటసేపు కూర్చొని ఒక్కశాఖకూడా సమీక్ష చేయలేదని విమర్శించారు. సాయంత్రం 6గంటలయితే చాలు ఇంటికెళ్లి పడుకుంటాడన్నారు. జగన్ టైం, డేట్‌నువ్వు ఫిక్స్ చేయి...తిరుమల >>2



మంగళవారం సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

# తెలంగాణలో ఉచిత విద్యుత్‌కు ఆంక్షలెన్నో

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణలో ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు విద్యుత్ శాఖ చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తయింది. మార్చి నెల నుండి అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమలుకు విద్యుత్ శాఖ సిద్ధం చేసిన మార్గదర్శకాల్లో పలు ఆంక్షలు, నిబంధనలు విధించినట్లు తెలియవచ్చింది. నెల వారీగా ఉచితంగా అనుమతించే వినియోగం పేరిట (ఫ్రీ మంత్లీ కంన్సప్షన్ (ఎఫఎంసి)) పేరిట ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. విద్యుత్ శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు షరతులు వర్తించనున్నాయి. గత 2022–23 ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున వాడిన విద్యుత్‌కు అదనంగా 10 శాతం విద్యుత్‌ను మాత్రమే గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా సరఫరా చేయనుంది. నెలకు 200 యూనిట్ల గరిష్ట పరిమితికి లోబడి ఈ పథకం అమలు కానుంది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబ వార్షిక విద్యుత్ వినియోగం 960 యూనిట్లు అయితే, సగటున నెలకు 80 యూనిట్లు వాడినట్లు నిర్ధారిస్తారు. దీనికి అదనంగా మరో 10 శాతం అంటే 8 యూనిట్లును కలిపి గరిష్టంగా 88 యూనిట్ల కరెంటును మాత్రమే ఆ కుటుంబానికి ఉచితంగా సరఫరా చేయనున్నారు. 88 యూనిట్లకు మించి వాడిన విద్యుత్‌కు సంబంధిత శ్లాబ్‌లోని రేట్ల ప్రకారం బిల్లులు వసూలు చేయనున్నారు. ఒక వేళ 2022–23లో సగటున నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినట్లుతే ఇక పథకం వారికి వర్తించదు. ఈ విధంగా వార్షిక విద్యుత్ వినియోగం 2,400 యూనిట్లు మించిన వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారు. ఇక నెలకు అనుమతించిన పరిమితి (ఎఫఎంసి) మేరకు ఉచిత విద్యుత్‌ను వాడిన వినియోగదారులకు జీరో బిల్లులను జారీ చేయనున్నారు. అంటే వీరు ఎలాంటి చెల్లింపులూ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక వేళ వినియోగం అనుమతించిన పరిమితికి మించినా, గరిష్ట పరిమితి 200 యూనిట్ల లోపే వాడకం ఉంటుంది. ఇప్పుడు కూడా అదనంగా వాడిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును సంబంధిత టారిఫ్ శ్లాబు ప్రకారం జారీ చేశారు. అదే నెల వినియోగం 200 యూనిట్లకు మించితే మాత్రం వాడిన మొత్తం కరెంట్‌కు బిల్లును యధాతథంగా జారీ చేస్తారు. ఇటువంటి వారికి ఎలాంటి ఉచితం వర్తించదు. కాగా విద్యుత్ బిల్లులు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సిన వినియోగదారులకు గృహ జ్యోతి పథకం వర్తించదు. బకాయిలన్నీ చెల్లించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింప చేస్తారు. గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బిల్లులను చెల్లించకుండా బకాయి పడిన వారికి సైతం పథకాన్ని నిలుపుదల చేస్తారు. బిల్లులు చెల్లించిన తదుపరి మళ్లీ పునరుద్ధరిస్తారు. ఇదే సమయంలో పరిమితికి లోబడి యూనిట్లు వాడిని ఒక కుటుంబంలో ఒక కనెక్షన్‌కు మాత్రం ఉచితాన్ని అందించనున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి తదుపరి విడిపోయి ఒకే ఇంట్లో వేర్వేరు విద్యుత్ కనెక్షన్లతో ఉన్నా వారిలో ఒక్కరికి మాత్రమే దీన్ని వర్తింప చేయనున్నారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 1,09,01,255 దరఖాస్తులు రాగా, ఇందులో 64,57,891 దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానమైన తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉన్నారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నిర్ధారించింది. వీరిలో 34,59,585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండటంతో, వీరికి తొలి విడతగా ఉచిత కరెంట్‌ను వర్తింప చేయనున్నారు.

# 100% సాక్షరతకే 'తోఫా'లు

>> చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే,అదే కులంలో వివాహాలు చేసుకున్న వధువులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు. 17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ..68.66 కోట్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిందన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని, కార్యరణాలు చేప ట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్టీ వధువు పెళ్లికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు, బిసి వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతిభావంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కళ్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసగోపాలకృష్ణ (వేణు), సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్,, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వర్చువల్ పలు జిల్లాల నుంచి లబ్దిదారులు సిఎం జగన్‌తో మాట్లాడారు.


# రైతుల చర్చలు మళ్లీ విఫలం

>> సరిహద్దులో బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన రైతులు వేల సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. రైతులతో చర్చలు విఫలమైన నేపథ్యంలో హర్యానాలో ఇంటర్నెట్ సేవలపై విధించిన నిషేధాన్ని పొడిగించారు. ఇంటర్నెట్, ఎస్ఎంఎస్‌లపై కూడా నిషేధం అమలు చేస్తున్నారు. రైతులు ఢిల్లీకి ఎంటర్ కాకుండా శంభు బార్డర్ వద్ద పెద్ద ఎత్తున భద్రతా దళాలు మోహరించాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



మంగళవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి అయోధ్యలోని రామాలయం సందర్శించిన దృశ్యం

# రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్,ఫిబ్రవరి :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బీజేపీ నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురు మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.లోక్‌సభ ఎంపీగా 6పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కుచెందిన జైపూర్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా సోనియా సోనియా 2006 నుంచి రాయ్‌బరేలీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమేథీలో రాహుల్ ఓడిపోయినప్పటికీ సోనియా రాయబరేలీ స్థానాన్ని నిలుపుకొని ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుచుకున్న ఏకైక స్థానంగా నిలిచింది.

# నేటినుండి మేడారం మహాజాతర

## గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర మొదలుకానుంది. కోట్లాదిమంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకువచ్చేందుకు ఇక్కడి నుండి వేరువేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్దరాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలుదేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌ల్రాడు మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం 4 గంటలకు పయనమై పస్ర నుండి పడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5 –6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

**మరుసటి రోజు సమ్మక్క ఆగమనం**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్ధమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురుచూస్తారు.

# విద్యా సంస్థలు జాతికి అంకితం

>> మాట నిలబెట్టుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు. ప్రధాని మోడీ జమ్మూ పర్యటన విజయవంతమైంది. పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక శిక్షణ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. 2024కు ముందు జమ్మూకాశ్మీర్‌లో నాలుగు మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 12 కాలేజీలకు పెంచామన్నారు. దీనితో 500సీట్ల నుంచి 1300సీట్లకు పెరిగాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌ను అభివృద్ధిచేసి తీరుతామన్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా ఆర్టికల్ 370 గురించి మరోసారి ప్రస్తావన తెచ్చారు. ఆ ప్రాంతంలో చోటుచేసుకున్న అభివృద్ధి, వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో మమేకమయ్యారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానున్నట్లుగా తాను విన్నట్లుగా పేర్కొన్నారు. ఇది మంచి విషయమని ఆయన తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయుక్తమవుతుందన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధాన అడ్డుగోడగా ఉండేదని అన్నారు. దీనిని బీజేపి తొలగించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో పయణిస్తుందన్నారు. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజల రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని అన్నారు. వారసత్వ రాజకీయాలపై ఆయన మండిపడ్డారు.

# జగన్ గుండె గుబులు

>> కొండనో, ఇక్కడున్న రామతీర్థం కొండనో నువ్వు డిసైడ్ చేయి.చంద్రబాబునాయుడు వస్తారు ఇద్దరిలో ఎవరు ముందుంటారో చూద్దాం. ఎవరు ముసలోడో తేలిపోతుందని ఛాలెంజ్ విసిరారు. ఆయన నాడు-నేడు అంటే చాలా మంది ఆశ్చర్యపోయారు.32 వేల పాఠశాలల్లో పనులు ప్రారంభించి ఆపేశారని, జగన్ ఓ మెంటలోడని...మనం కట్టిన భవనాలు, పాఠశాలకు రంగులేసి ఏదో ఈయన పొడిచినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. మన పిల్లలకు విద్య దూరం చేసారని ఆరోపించారు. అన్ని పాఠశాలలు కలిపి మన దగ్గరకు తీసుకువస్తాడంట. 117 జివొ తీసుకువచ్చి ఉపాధ్యాయులకు పోస్టులు ఇచ్చే పరిస్థితి లేదు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కూల్స్ డ్రాపౌట్స్‌లో దక్షిణ భారతదేశంలోనే మన రా ష్ట్రం ఒకటో స్థానంలో ఉంది. భారతదేశంలో 12.6 శాతం ఉంటే ఎపిలో 16.3 శాతంఉందన్నారు. గతేడాదిలో లక్షా 73 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకుండా ఆగిపోయారు. ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాఠశాలలు కట్టారు. ప్రహరీగోడలు నిర్మించారు, మరుగుదొడ్లుకట్టారు. ఏకంగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు కూడా తీసుకువచ్చారు. మేం వస్తే 117జిఒ రద్దుచేసి, విద్యను ప్రతి గడపకు తీసుకువెళ్తాం.అన్న ఎన్టీఆర్, చంద్రబాబుకలిసి లక్షా 75 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసాం. టిడిపి-జనసేన ప్రభుత్వంలో పెండింగ్ పోస్టులన్నీ డిఎస్సీ ద్వారా భర్తీచేస్తామన్నారు.

# మళ్లీ సొంత గూటికి ఆళ్ల

>> కలిగించింది. వ్యక్తిగత కారణాలతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెలువరించారు. సిఎం జగన్ తాను ఆశించిన రీతిలో మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతర పరిణామాల్లో షర్మిల తన కుమారుని వివాహ నిశ్చితార్థానికి తన అన్న సిఎం జగన్ శుభలేఖ ఇవ్వడానికి వచ్చారు.ఆమె వెంట ఆళ్ల సిఎం జగన్ దగ్గరకు వెళ్లారు.అనంతర పరిణామాల్లో షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరారు.ఎందుకనో నెల తిరిగి,తిరిగక ముందే ఆర్కే మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నారు.ఆయన పార్టీకి చెందిన ఎంపీ అయోధ్యరెడ్డి తదితరులతో కలిసి సిఎం జగన్‌ను కలిసారు. సిఎం జగన్‌ను కలిసిన తరువాత ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని పార్టీ నిలబడెతుందన్నారు.ఆ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు.నారా లోకేష్‌కు రెండవసారి పరాజయం తప్పదన్నారు. అనుకోని కారణాలు, ఇతరంశాలతో తాను రెండునెలలు పార్టీకి దూరంగా ఉన్నానన్నారు. తనకు వైఎస్ కుటుంబం అంటే అభిమానం అన్నారు. వైఎస్ జగన్ మాత్రమే ముఖ్యమంత్రిగా పేద ప్రజలందరికి న్యాయం చేస్తానన్నారు.అప్పటికి,ఎప్పటికి సిఎం జగన్ తన పట్ల చూపిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు.తాను ఆయనతోనే ఇక ఉంటానన్నారు. ఎపిలో జగన్ తిరిగి సిఎం కావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175,వైనాట్ 25 ఎంపీ అనే రీతిలో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 21-02-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ 11:28 , పునర్వసు మ 2:17
వ.రా 11:05 -12:51,
దు:మ 12:06 - 12:53,
శుభసమయం -
రాహుకాలం - మ .12:00-1:30 వరకు

## వారఫలం

**మేషం:** క్రయ విక్రయాల్లో లాభాలు కాంట్రాక్టులు పొడిగింపు సఫలం.

**వృషభ:** చర్చలు సఫలీకృతం. అవసరాలకు ధనం అందుతుంది.

**మిథునం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. క్రయ జయం.

**కర్కాటకం:** మానసిక ప్రశాంత దూరం అవుతుంది ఆలోచనలు వేధిస్తాయి.

**సింహం:** నూతన ప్రణాళికలు ఫలిస్తాయి. ప్రేమ వివాహాలు కుదురుతాయి.

**కన్య:** ఆరోగ్య విషయంలో మెలకువలు అవసరం. కొత్త స్నేహాలు.

**తుల :** కోర్టు వ్యవహారాలు అనుకూలం, ఆస్తి లాభం. రాజకీయ పదవులు లభిస్తాయి.

**వృశ్చికం:** అధికారులతో జాగ్రత్త. చర్చలు సఫలం.

**ధనుస్సు:** ప్రయాణాలు కలిసి వస్తాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు.

**మకరం:** నూతన ప్రణాళికలతో లాభాలు పొందుతారు. వస్త్ర లాభం.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సంతాన పురోగతి.

**మీనం:** కార్య జయం. కొత్త విద్య అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి మురుగా శివపార్వతి, సి/o ప్రసాదరావు

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 966820
2nd Prize Rs.7000/- 30396
3rd Prize Rs.3500/-
12371 27321 37133 78564 79962
81975 84608 88906 89235 95053
4th Prize Rs.200/-
0066 2409 2799 3982 4194 4460 7840
9448 9875 9987
5th Prize Rs.100/-
0705 1561 4760 4794 5115 5191 5628
5862 6716 7862
6th Prize Rs.50/-
0023 1321 2104 3047 5455 6914 8729
0158 1342 2388 3923 5585 6997 8995
0225 1345 2444 3970 5731 7198 9046
0380 1410 2654 4180 5770 7399 9171
0489 1548 2726 4232 5813 7409 9361
0595 1644 2632 4270 5815 7455 9386
0617 1671 3025 4283 5841 7470 9466
0785 1696 3115 4288 5902 7597 9785
0851 1788 3178 4329 6103 7725 9764
0879 1852 3224 4547 6159 8174 9994
0998 2029 3294 4765 6193 8287
1145 2036 3457 5007 6202 8444
1210 2041 3602 5008 6437 8505
1215 2045 3624 5299 6463 8652
1261 2088 3638 5391 6640 8693

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 213497
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
00204 03125 05714 10597 22468
23980 35474 85522 88846 91981
4th Prize Rs.200/-
1767 2243 2876 3318 3349 3362 4092
4963 6427 7964
5th Prize Rs.100/-
0985 1365 2001 2603 4045 4232 5400
6331 7098 8845
6th Prize Rs.50/-
0051 1470 2781 4526 5435 6680 8391
0102 1497 2871 4528 5505 6788 8703
0111 1552 2901 4599 5689 6832 8706
0281 1827 3030 4602 5719 6987 8715
0456 2104 3339 4895 5755 7036 8818
0646 2105 3445 5028 5793 7460 8830
0683 2165 3496 5146 6209 7574 9284
0715 2217 3706 5151 6244 7669 9767
0859 2279 3750 5188 6360 7692 9777
1047 2433 3846 5191 6488 7731 9893
1109 2449 3960 5299 6506 7941
1114 2584 3989 5301 6520 7951
1129 2666 4179 5311 6546 8015
1277 2699 4262 5343 6578 8201
1427 2701 4468 5351 6583 8205

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:20/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 678246
2nd Prize Rs.7000/- 18526
3rd Prize Rs.3500/-
16305 21586 30360 50237 59015
62274 66669 80232 97670 98577
4th Prize Rs.200/-
2333 3577 4149 6530 6918 7239 8404
9277 9618 9947
5th Prize Rs.100/-
0633 2656 2930 4748 6361 6757 7630
8803 9029 9992
6th Prize Rs.50/-
0036 1479 2560 4191 6047 7277 8750
0095 1591 2648 4223 6174 7321 8929
0308 1623 2687 4499 6181 7417 8953
0307 1629 3044 4532 6329 7522 9107
0482 1674 3385 4669 6440 7536 9414
0507 1720 3448 4726 6560 7561 9513
0523 1728 3486 4813 6596 7897 9520
0559 1816 3545 4879 6605 7899 9522
0735 1835 3591 4984 6615 7954 9653
0748 1989 3739 4999 6694 8116 9862
0808 2034 3810 5525 6886 8221
1242 2177 3869 5582 6974 8224
1271 2191 3935 5793 6979 8614
1371 2408 4042 5799 6995 8690
1441 2499 4046 5993 7064 8742

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 154573
2nd Prize Rs.7000/- 64835
3rd Prize Rs.3500/-
06444 12008 56163 57191 66141
69759 84370 85597 86097 92225
4th Prize Rs.200/-
1387 1620 2868 3230 4450 5900 5981
7518 7639 8816
5th Prize Rs.100/-
1734 2873 6000 6040 7010 7471 7649
7817 9428 9652
6th Prize Rs.50/-
0193 2077 3502 4715 5686 6909 9800
0235 2099 3505 4745 5798 6924 9082
0258 2173 3524 4756 5855 7154 9199
0426 2333 3676 4775 5917 7531 9315
0567 2340 3695 4792 5982 7631 9461
0611 2366 3714 4821 5997 7914 9518
0808 2540 3829 4986 6005 7943 9585
1151 2659 3991 5101 6053 7946 9670
1269 2724 4092 5191 6310 8180 9710
1377 2903 4197 5267 6458 8210 9969
1384 2910 4258 5364 6464 8345
1417 2978 4451 5368 6550 8455
1462 3250 4551 5469 6657 8657
1551 3310 4571 5484 6682 8798
1652 3431 4649 5536 6877 8885

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 333340
2nd Prize Rs.7000/- 86161
3rd Prize Rs.3500/-
03229 04306 07176 38862 47763
63100 69137 84762 87006 98995
4th Prize Rs.200/-
1172 2526 3150 3741 4562 4966 5326
5411 7792 8230
5th Prize Rs.100/-
0061 2597 5026 5156 5468 6048 7290
7496 7621 7756
6th Prize Rs.50/-
0066 1218 2969 4134 6281 7925 8875
0073 1360 3017 4456 6284 7953 9046
0268 1471 3134 4478 6306 8046 9078
0342 1649 3233 4543 6418 8123 9116
0444 1846 3291 4768 6520 8175 9291
0501 1915 3366 4812 6702 8259 9540
0559 1967 3396 4832 6753 8346 9597
0803 2034 3425 4838 6799 8380 9627
0825 2134 3491 4909 7217 8391 9645
0919 2235 3531 5229 7271 8413 9650
0962 2289 3584 5252 7282 8414
0978 2333 3656 5706 7368 8427
1040 2549 3728 5908 7403 8455
1054 2640 3872 6256 7477 8712
1056 2834 4125 6266 7865 8738

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 583605
2nd Prize Rs.7000/- 20632
3rd Prize Rs.3500/-
04522 18223 22944 26622 30917
36044 64498 67228 79466 86510
4th Prize Rs.200/-
3769 4615 5276 7228 7258 7530 8190
9161 9578 9788
5th Prize Rs.100/-
0586 2821 3088 3112 4070 5671 5898
8574 8808 9169
6th Prize Rs.50/-
0236 1311 3271 4572 6088 7554 9160
0309 1355 3308 4604 6099 7581 9186
0324 1815 3420 4631 6106 7738 9364
0340 1822 3482 4833 6238 7812 9407
0366 1907 3668 4864 6285 7924 9419
0390 2139 3844 4870 6315 8080 9453
0411 2223 3872 4913 6458 8288 9510
0512 2381 3929 5245 6641 8338 9881
0760 2501 3970 5455 6648 8345 9890
0805 2740 3992 5553 6743 8399 9906
0825 2930 4151 5602 6803 8434
1048 2940 4343 5796 6929 8754
1114 3014 4392 5877 7261 8798
1234 3033 4480 5888 7280 8929
1258 3208 4542 5996 7510 9095

### KALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/02/24

DAY - KALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 415773
2nd Prize Rs.7000/- 76068
3rd Prize Rs.3500/-
02664 11873 25574 33489 41797
54413 78028 85453 92658 93129
4th Prize Rs.200/-
1956 2140 3173 3950 6194 8163 8208
9081 9325 9588
5th Prize Rs.100/-
0018 0476 1465 3003 3052 3788 5114
6596 8301 9166
6th Prize Rs.50/-
0158 2352 3402 4202 6033 7341 9330
0252 2374 3480 4498 6051 7407 9347
0588 2380 3546 4565 6108 7482 9512
0677 2464 3549 5023 6133 7532 9517
0867 2506 3597 5072 6289 7646 9548
0948 2551 3609 5125 6378 7800 9556
1138 2628 3659 5150 6618 7954 9574
1332 2638 3761 5196 6623 7957 9625
1376 2669 3803 5209 6625 8253 9892
1379 2710 3813 5292 6748 8262 9978
1679 2712 3853 5328 6847 8748
1928 3019 3859 5387 6864 8863
2055 3325 4111 5411 6944 8967
2160 3348 4124 5508 7299 9193
2340 3354 4175 5637 7301 9278

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 859276
2nd Prize Rs.7000/- 89715
3rd Prize Rs.3500/-
05452 13038 13323 42258 61275
65690 70760 73135 80053 85675
4th Prize Rs.200/-
1716 2980 4242 4396 5855 5935 5970
6572 7729 7954
5th Prize Rs.100/-
0826 1446 3265 4042 4361 5878 6509
6855 7321 8546
6th Prize Rs.50/-
0031 1276 2318 4061 5582 7180 8988
0107 1302 2381 4115 5660 7351 9010
0231 1421 2394 4121 5666 7387 9013
0308 1510 2399 4185 5778 7396 9029
0318 1600 2426 4261 5838 7477 9328
0335 1612 2608 4446 6009 7530 9334
0403 1715 2628 4580 6132 7561 9488
0574 1724 2892 4604 6156 7845 9547
0608 1838 2942 4704 6359 7914 9626
0631 1887 3034 4719 6551 8129 9912
0835 1896 3150 4976 6770 8253
1003 1981 3212 5160 6838 8456
1064 2072 3442 5280 6907 8576
1158 2209 3588 5323 7080 8740
1198 2315 3913 5415 7066 8749

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 743542
2nd Prize Rs.7000/- 24322
3rd Prize Rs.3500/-
05687 40847 48982 50566 55359
58138 61262 68527 79126 88006
4th Prize Rs.200/-
0589 1078 2926 5085 5779 6596 7686
8576 9638 9686
5th Prize Rs.100/-
0111 0244 2072 2519 4047 5401 5777
7718 8012 9928
6th Prize Rs.50/-
0011 1499 2484 4043 5373 6923 8597
0108 1615 2589 4164 5389 6981 9132
0162 1618 2566 4368 5577 7003 9323
0261 1713 2735 4371 5787 7038 9378
0279 1804 2774 4602 5791 7092 9481
0367 1856 3016 4650 5802 7145 9643
0378 1959 3083 4886 5878 7205 9712
0460 2079 3467 4970 6172 7459 9722
0578 2088 3489 5110 6258 7611 9760
0618 2208 3786 5184 6279 7711 9867
0793 2256 3737 5235 6435 7840
0830 2351 3773 5238 6483 7977
1008 2373 3880 5249 6576 8045
1203 2459 3942 5351 6669 8162
1378 2474 3977 5361 6763 8315

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 156691
2nd Prize Rs.7000/- 36184
3rd Prize Rs.3500/-
09172 12121 15572 33948 39294
41153 43273 56650 67819 83347
4th Prize Rs.200/-
0517 0939 1869 3463 3581 5058 6727
6832 7655 7740
5th Prize Rs.100/-
0711 0976 1554 1565 1756 5632 6278
6418 6628 7252
6th Prize Rs.50/-
0069 1353 2677 4345 5635 7696 9248
0259 1398 2765 4447 5644 7727 9283
0286 1422 2975 4568 5789 7764 9336
0390 1546 3328 4780 5870 7805 9341
0486 1679 3399 4781 5995 7927 9399
0527 1709 3549 4790 6114 7986 9470
0560 1776 3614 4796 6381 8116 9527
0852 1898 3772 4811 6699 8515 9627
0870 1956 3821 4940 6780 8651 9653
0942 2081 3879 4954 6963 8753 9681
0960 2215 3923 5092 7092 8831
0978 2258 3978 5249 7196 8937
1015 2548 3985 5354 7303 9134
1025 2622 4217 5515 7351 9179
1117 2669 4249 5615 7644 9209

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 638335
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
16322 27731 38916 49531 51684
62343 73325 73944 84365 95382
4th Prize Rs.200/-
1145 1222 3853 3453 3669 4584 5678
6451 6962 9345
5th Prize Rs.100/-
3698 4108 4857 5271 5584 6676 7100
7991 8828 9408
6th Prize Rs.50/-
0071 1394 2516 3926 5169 6843 8971
0191 1422 2547 3952 5364 6886 9364
0379 1508 2548 4132 5417 6913 9375
0683 1526 2559 4271 5593 7028 9376
0734 1528 2643 4285 5754 7206 9419
0746 1596 2661 4497 5842 7366 9458
0769 1674 2840 4501 6111 7537 9463
0858 1685 2947 4614 6129 7936 9615
1019 1842 2951 4637 6222 7959 9825
1152 1943 3270 4685 6262 8025 9865
1281 2124 3271 4693 6331 8189
1248 2128 3399 4760 6497 8262
1306 2144 3484 4806 6757 8297
1328 2219 3618 4841 6766 8826
1380 2411 3732 5086 6817 8865

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 126735
2nd Prize Rs.7000/- 72750
3rd Prize Rs.3500/-
15695 26296 26911 37235 48689
59786 61604 72217 83150 94656
4th Prize Rs.200/-
0363 1309 2490 3927 4384 4917 5503
6875 8160 9861
5th Prize Rs.100/-
1708 2444 3331 4290 4647 4730 8386
9543 9639 9820
6th Prize Rs.50/-
0003 1588 2922 4851 6257 7581 9697
0208 1800 3081 4951 6374 7825 9158
0236 1831 3282 5102 6530 7862 9394
0350 1996 3314 5475 6827 7865 9425
0358 2013 3463 5514 6893 7934 9494
0424 2057 3490 5570 6934 8010 9618
0562 2108 3671 5621 6938 8108 9675
0984 2471 3960 5622 7169 8138 9695
1243 2483 3996 5703 7212 8243 9769
1300 2602 4119 5864 7221 8394 9957
1334 2729 4205 6017 7388 8471
1403 2713 4256 6029 7397 8514
1428 2795 4466 6156 7412 8820
1497 2911 4572 6231 7530 8833
1566 2904 4805 6234 7569 8951

# దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో మంగళవారం అంగరగ వైభవంగా భక్తి శ్రద్దలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఓ నాగేశ్వరరావులు పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండువగా భక్తులు దర్శించుకుంటుండగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరువీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చితా) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్దకు చేర్చారు.అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు చుట్టుపక్కల ప్రజల హారతులందుకున్న స్వామి అమ్మవార్లను తరువాత ఆలయానికి చేర్చారు.

**ఏడాదిలో ఒక్కరోజు . . . భీష్మఏకాదశి నాడు :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నెల నెలా ఒక ఉత్సవంతో పాటు ప్రతి పౌర్ణమికి ఆలయం లోపల ఉయ్యాల సేవ, అలాగే అమావాస్యకు గ్రామోత్సవం నిర్వహించటమే కాకుండా భక్తుల సౌకర్యార్థం నంది సేవను ఏర్పాటు చేశారు. ఇక ఏడాదిలో ఒక్కరోజే లోబావి ఉత్సవం , వైష్ణవ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితి. అలాగే భీష్మఏకాదశి నాడు విజ్ఞానగిరి వద్దకు స్వామిఅ మ్మవార్లను చేర్చి అక్కడ పూజలు, హారతులిచ్చి చుట్టుపక్కల ప్రజలకు దర్శన భాగ్యం కల్పించటం జరుగుతుంది.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామి అమ్మవార్లను ఇక్కడకు చేర్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ చక్కటి ఏర్పాట్లను చేపట్టారు.ఆర్జి నుంచి మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేశారు. ఇక్కడ పండగ వాతావారణం కల్పించారు.సగం పట్టణం భక్తి భావంతో మోకరిల్లి పూజలు జరుపుకున్నారు. ఉత్సవంతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం సాగింది.



## నంది గోశాలను సందర్శించిన భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారంఉదయం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా బేటరాయణహళ్లి గ్రామంలోని నంది గోశాలను సందర్శించారు.. ఈసందర్భంగా గోమాతలకు పూజలు చేశారు.. గోసేవ అనంతరం, గోశాల నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. గోమాతలకు అందుతున్న ఆహారం, సౌకర్యాలపై ఆరా తీశారు.. ఈసందర్భంగా గోశాల నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు.

## కుటుంబకలహాలతో విజయవాడ భక్తుడు ఆత్మహత్యాప్రయత్నం

### - సకాలంలో స్పందించిన తిరుమల సిఐ సత్యనారాయణ

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తమ కష్టాలు స్వామితో మొరపెట్టుకుని సంతోషజీవితం గడుపుదామని వచ్చిన ఓ భక్త బృందంలోని దంపతులు చివరకు స్వామివారి చెంత విబేధాలతో, భర్త ఆత్మహత్యాప్రయత్నానికి పాల్పడేందుకు సిద్ధమయ్యాడు. అయితే విషయం తెలుసుకున్న తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణ తమ సిబ్బందితో సకాలంలో అక్కడకు చేరుకుని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని కాపాడారు. వివరాలిలా....విజయవాడకు చెందిన సాయిహర్ష(32) కుటుంబసభ్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలో సప్తగిరి రెస్ట్హౌస్లో గదిని తీసుకున్నారు. రాత్రి కుటుంబసభ్యులతో కలసి ఏడుకొండలవాని దర్శనం చేసుకున్నారు. తిరిగి గదికి వచ్చారు. ఆ సమయంలో భార్యభర్తల మధ్య చిన్నపాటి విషయంగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో అతని భార్య గదినుండి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన హర్ష జీవితంపై విరక్తితో కాలినడకదారిలో తిరుపతికి చేరుకునేందుకు బయలుదేరాడు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అవ్వాచారికోన వద్దకు చేరుకున్నాడు.అప్పటికీ భార్య ఆచూకీ సమాచారం లేకపోవడంతో ఇక జీవితం వద్దని నిర్ణయించుకుని లోయలో దూకి ఆత్మహత్యా ప్రయత్నానికి ప్రయత్నించాడు. దానికంటే ముందుగా అక్కడ ఉన్న టిటిడి సూచనల బోర్డుల్లోని తిరుమల 2 టౌన్ సిఐ సత్యనారాయణ ఫోన్నంబర్కు విషయం చెప్పాడు. లోయలో దూకేస్తున్నానని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన సిఐ సత్యనారాయణ సమాచారాన్ని సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి అందజేసి విజయవాడ వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోగలిగారు. అవ్వాచారి కోన వద్దకు చేరుకున్న పోలీసులు హర్షను పట్టుకుని తిరుమలకు తీసుకెళ్ళారు. అక్కడ అతని కుటుంబసభ్యులకు అప్పగించడంతో పోలీసుల సమయస్పూర్తిని, కుమారుడి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఒకింత ఆనందం వ్యక్తం చేశారు.

# మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్రెడ్డి

### - సిటిజన్షిప్ ఎమెండ్మెంట్ యాక్ట్కు బేషరుతుగా పార్లమెంట్లో మద్దతు పలికింది నిజం కాదా?

### -ఎన్నికల వేళ మైనారిటీల ఓట్లకోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలు -'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సెక్యులర్ భావాలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు పార్లమెంట్లో సపోర్టు చేశామని విజయసాయిరెడ్డి మాట్లాడటం అబద్ధమని, మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని, టిడిపిని నమ్మొద్దు అని విజయసాయిరెడ్డి మాట్లాడటం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా ఉందని శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ అన్నారు.. భాజపాతో పొత్తు కోసం జగన్ చేయని ప్రయత్నం లేదన్నారు. అవినీతి నేరాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వైకపాతో పొత్తుఉ భాజపాతో సహా అన్ని పార్టీలు విముఖత చూపుతున్నాయనేది నిజం అని అన్నారు.. భాజపా ఏ బిల్లు ప్రవేశపెట్టినా వ్యతిరేకించమని సాక్షాత్తూ విజయసాయిరెడ్డి 2019 డిసెంబర్20న పార్లమెంట్లో వ్యాఖ్యలు చేశారని షరీఫ్ గుర్తు చేశారు. గడచిన అయదేళ్లలో భాజపా ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులను జగన్రెడ్డి సమర్థించారని అన్నారు.. ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సిఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ) బిల్లు ప్రవేశపెట్టినపుడు ముస్లింల మనోభావాలను పట్టించుకోకుండా స్వార్థప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మరీ బేషరతుగా మద్దతు తెలిపారని అన్నారు.. ఎన్నికల సమయంలో మైనారిటీల ఓట్ల కోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలకు తెర తీస్తున్నారని షరీఫ్ ధ్వజమెత్తారు. గడచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో మైనారిటీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, మైనారిటీ సబ్ప్లాన్ను నీరుగార్చారని అన్నారు. షాదీతోఫా పథకానిన అటకెక్కించారని ధ్వజమెత్తారు. రంజాన్ తోఫాను రద్దుచేశారని ఆయన గురు చేశారు. హజ్ హౌస్ల నిర్మాణాలను నిలిపివేశారని అన్నారు. మసీదుల, షాదీఖానాలకు నిధులు విడుదల చేయలేదన్నారు మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు.. వైకాపా నాయకుల ఒత్తిడితో నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారని అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో



పదవతరగతి చదువుతున్న మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి తెచ్చారన్నారు. లౌకిక విధానంలో మత సామరస్యం, శాంతియుత సోదర భావంతో కూడుకున్న కుల ాలకు, మతాలకు అతీతంగా శాంతిని కాపాడింది తెలుగుదేశం పార్టీనే అని, 1983కు ముందు మత ఘర్షణలుకు మారుపేరుగా నిలిచిన హైదరాబాద్ పాతబస్తీలో శాంతియుత వాతా వరణం నెలకొల్పి, మతసామరస్యాన్ని కాపాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని షరీఫ్ పేర్కొన్నారు.

## టిడిపికి గుడ్బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీకి బలమైన బీసీ నాయకుడిగా ఉన్న మాజీ ఎంఎల్ఏ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆ పార్టీకి గుడ్బై చెప్పేసారు.మాజీ ఎంఎల్ఏకు రాజకీయాల్లో మంచిపట్టే ఉంది.ఆయన స్వతంత్ర అభ్యర్థిగాను తన సత్తా చాపిన పరిస్థితులున్నాయి.దీర్ఘకాలికంగా ఆయన టీడీపీని నమ్ముకున్నారు.ఆయన నిన్న.మొన్నటి వరకు టీడీపీ ఇన్చార్జిగా ఉన్న నూజివీడు నియోజకవర్గం ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిదిలో ఉంది.ఈ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసేందుకు ముద్దరబోయిన పూర్వరంగం సిద్ధం చేసుకున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్కు చెందిన కృష్ణాజిల్లా పెనమలూరు ఎంఎల్ఏ కొలను పార్దసారధి టీడీపీలో చేరారు.దాంతో ఆయనను ఇక్కడి టీడీపీ ఇన్చార్జిగా నియమించింది టీడీపీ అధిష్టానం,అప్పటికే టీడీపీ అదిష్టానంపై గుర్రుగా ఉన్న ముద్దరబోయిన టీడీపీని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు.ఆయన ఇప్పటికే సీఎంవో కార్యాలయానికి వెళ్ళి సీఎం జగన్ను కలిసినట్లు ప్రచారం జరుగుతుంది .ఆయన ఒక్కటి ,రెండు రోజుల్లో టీడీపీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్లో చేరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. నూజివీడు సిట్టింగ్ ఎంఎల్ఏకే వైకాంగ్రెస్ టిక్కెట్టును తిరిగి ఇచ్చే పక్షంలో ముద్దరబోయినను కృష్ణాజిల్లాలో మరో నియోజకవర్గానికి పంపుతామని వైకాంగ్రెస్ అధిష్టానం వాగ్దానం చేసినట్లు సమాచారం, టీడీపీకి రాజీనామా చేసిన విషయాన్ని ముద్రబోయిన మీడియాకు ధృవీకరించారు. రాజీనామా లేఖను ప్రదర్శించారు.

## భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, భద్రత చర్యలు భేష్

### -టిటిడిపై హోం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ప్రశంసలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలు భేష్గా ఉన్నాయని భారత హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభినందించింది. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనంతో బాటు అన్నప్రసాదాలు, వసతి కోసం గదుల కేటాయింపు, భద్రత తదితర అంశాలపై టిటిడి అనుసరిస్తున్న విధానం బావుందని ప్రశంసించారు. హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బ్రిజ్లాల్, కమిటీ సభ్యులు బిప్లవ్కుమార్దేవ్, నీరజ్శేఖర్, దిలీఫ్ఘోష్, దులాల్చంద్రగోస్వామి, రాజా అమరేశ్వర్నాయక్, డాక్టర్ సత్యపాల్సింగ్, డాక్టర్ నిషికాంత్దూబే, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, జిల్లా ఎస్పి మల్లికా గార్గ్,ఎస్ఇ 2 జగదీశ్వర్రెడ్డి, విఎస్ఒ నందకిశోర్ తదితరులతో కలసి మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో సమీక్షించారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు నిత్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తిరుమలకు వస్తున్న యాత్రికులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణతోబాటు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు, విపత్తుల నిర్వహణ ప్రణాళికలను ప్రశంసించారు. అనంతరం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి ఆవిర్భావం నుండి చేపడుతున్న వివిధ సామాజిక, ధార్మిక, సంక్షేమ కార్యకలాపాలను 40నిమిషాలు ఆడియో విజువల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## కృష్ణాబోర్డు పరిధిపై విచారణ ఏప్రిల్ 30కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) పరిధి అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్పై మంగళవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.విద్యుత్తు కేంద్రాలను కెఆర్ఎంబీ పరిధిలోకి తీసుకుని రావాలని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్లో కీలకంగా ప్రస్తావించింది.ఈ అంశాలపూ వచ్చే ఏప్రిల్ 30న తుది వాదనలు వింటామని కేసు విచారణను చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో కేఆర్ఎంబీ వ్యవహరించిన విధానాలు,విద్యుత్తు కేంద్రాలకు సంబంధించిన మార్గనిర్దేశకాలు, నిర్లక్ష్యదోరణిని ఏపీ సుప్రీం కోర్టులో సూటిగా ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు పలు అంశాల్లో కెఆర్ఎంబీ పొంతనలేని రీతిలో వ్యవహరించిందని అభియోగించింది,అయితే ఏపీ వాదనలకు ప్రతి వాదనలు చేయలేని పరిస్థితుల్లో సుదీర్ఘ వాదనలు కోసం విచారణ వాయిదా వేయాలని తెలంగాణా ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు.దీనిపై ఏపీ ప్రభుత్వ న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు,తెలంగాణా వాదనలు వినేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.ప్రతివాదనలు సిద్ద మన్నారు. రెండు ప్రభుత్వాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత విచారణను సుప్రీం కోర్టు ధర్మాపరం వాయిదా వేసింది.



## నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కొలుసు పార్థసారధి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఏలూరు పార్లమెంట్, నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కొలుసు పార్థసారధిని నియమించటమైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటనలో తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు ఆపరేషన్స్ అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, డిజైనింగ్ విభాగం చీఫ్ ఇంజినీరింగ్గా నియమించారు. ప్రస్తుతం ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యు.సుధాకర్ను గుంతకల్లులోనే పూర్తిస్థాయిలో అదనపు డిఆర్ఎంగా సర్దుబాటు చేశారు. అలాగే హైదరాబాద్ ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యం.కోటేశ్వరరావును అదే డివిజన్లో అదనపు డిఆర్ఎంగాను, అక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యస్.ఆదీల్ ఉర్ రహీమాన్ను హైదరాబాద్ పూర్తి స్థాయి అదనపు డిఆర్ఎంగాను,

గుంటూరు డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పన అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న ఆర్.శ్రీనివాస్ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేకు బదిలీ చేశారు. గుంటూరు డివిజనల్లో ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సైమన్ను అక్కడే పూర్తి స్థాయిలో అదనపు డిఆర్ఎంగా నియమించారు.

## సెకండరీ హెల్త్ డైరెక్టరేట్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** సెకండరీ హెల్త్ డైరెక్టరేట (గతంలో ఏపీవీవీపీ) పరిధిలో 185 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్లు నియామకానికి ఈ నెల28, మార్చి 1వ తేదిలో వాకిన్ రిక్రూట్మెంట్ను నిర్వహించనున్నట్లు వైద్య సర్వీసుల నియామక సంస్థ సభ్య, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు.ఈ నెల 21,23,26 తేదిల్లో నిర్వహించాల్సిన ఈ వాకిన్ రిక్రూట్మెంట్ను అనివార్య కారణాలతో ఈ నెల 28,మార్చి1 నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యూలర్ కాంట్రాక్ట్ కోటేషన్ పద్దతిలో పోస్టుల్ని భర్తీ చేస్తామ న్నారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తాడేపల్లిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ భవనంలో నిర్వహిస్తామన్నారు.ఈ నెల 21,23.26 తేదీల్లో నిర్వహించాలనుకున్న వాకిన్ రిక్రూట్ ట్మెంట్కు బదులు 28, మార్చి1 తేదీల్లో నిర్వహిస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** భీష్మ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపై విష్ణుసహస్ర నామ స్తోత్ర అఖండ పారాయణం చేపట్టారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విష్ణుసహస్రనామస్తోత్రం 108 శ్లోకాలను మూడుదఫాలు పారాయణం చేశారు. లోక కల్యాణం కోసం తిరుమలలో విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని టిటిడి వేదపండితులు పారాయణం చేస్తున్నారు. మంగళవారం అఖండపారాయణంలో భాగంగా తిరుమల వేదవిజ్ఞాన పీఠం ఆచార్యులు కోగంటి రామానుజాచార్యులు, మారుతి, అనంతగోపాలకృష్ణ అఖండ పారాయణం చేశారు. మొదట శ్రీగురు ప్రార్థనతో సంకల్పం చెప్పారు. భీష్మాచార్యులు విష్ణుసహస్రనామాన్ని ధర్మరాజుకు వివరించగా మహావిష్ణువు ఆమోదించారని, ఈ పారాయణం వల్ల విశేష ఫలితాలు సిద్దిస్తాయని పురాణాల ఐతిహ్యం. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు వందే కృష్ణం నామోచ్చరణ చేశారు.

## రూ.43లక్షలు టిటిడి ట్రస్టులకు విరాళాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలైన భక్తులు విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం కర్నాటక బెంగుళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్జైన్ టిటిడి ట్రస్టులకు 43లక్షలు రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఉదయం తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందించిన డిడిలలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు 33.33లక్షలు రూపాయలు, ఎస్వీబిసి ట్రస్ట్కు 10.11లక్షలు రూపాయలు వినియోగించాలని కోరారు.

## మార్చి 8నుండి జూబ్లీహిల్స్ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8వతేదీ నుండి 16వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు మార్చి 7వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. తొమ్మిదిరోజులపాటు అంగరంగవైభవంగా జూబ్లీహిల్స్లోని స్వామివారి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు, రాత్రి 8గంటల నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 17వతేదీ సాయంత్రం 3గంటల నుండి 5గంటల వరకు పుష్పయాగం జరిపిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో వాహనసేవలు జరిగే వివరాలు... మార్చి 8వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, మార్చి 09 వతేదీ శనివారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంస వాహనం,10 వతేదీ ఆదివారం ఉదయం సింహ వాహనం ,రాత్రిముత్యపు పందిరి వాహనం, 11న సోమవారం ఉదయం కల్పవృక్షవాహనం ,రాత్రి సర్వభూపాలవాహనం,12న మంగళవారం ఉదయం (పల్లకీఉత్సవం) మోహనీ అవతారం, రాత్రి గరుడసేవ , 13న బుధవారం ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనం,14 గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహ నం, 15 శుక్రవారం ఉదయం రథోత్స వం, రాత్రి అశ్వవాహనం, 16న శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావ రోహ ణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, జూబ్లీహిల్స్ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్బాబు బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పాలన

### అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం - తెలంగాణ మంత్రి పొంగులేటి

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్పార్టీని గెలిపించి అధికారం ఇచ్చారని, వారి విశ్వాసాన్ని చూరగొనేలా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలంగాణా మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని, అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ,మంత్రులు ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి మంచి పరిపాలన సాగిస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి నిర్ణయాన్ని వారికి అన్ని విధాలా ఆదుకునేలా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణా రాష్ట్రప్రజలతో బాటు తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.కుటుంబసభ్యులతో కలసి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

JM FINANCIAL
HOME LOANS

స్వాధీనతా ప్రకటన

[illegible]

| [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| --- | --- | --- | --- |
| 1. | [illegible] LAN: HHYD22000024469 | [illegible] | 1. 16-ఫిబ్రవరి-2024 2. 24-నవంబర్-2023 3. రూ.25,70,421/- |
| 2. | [illegible] 2. Ms. [illegible] R.S.No.235 [illegible] 521137. LAN: HVIJ22000022998 | [illegible] RCC [illegible] R.S.No.235 [illegible] | 1. 16-ఫిబ్రవరి-2024 2. 24-నవంబర్-2023 3. రూ.39,12,746/- |

[illegible] తేదీ : 21-02-2024

JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ [illegible]

వార్త

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు. తెలుగు ప్రజలప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు, మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించింది. ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వంమూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శల వెనుక తెలుగుభాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతితెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తేప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ భాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉండేది. కానీ 2011నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య6.93శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠిభాష దక్కించుకున్నది. 2001లో 6.99శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09శాతానికి పెరిగింది. తెలుగు నాలుగోస్థానానికి చేరుకున్నది. ఇక ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమో ననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమనిచెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిదికాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం. తెలుగురాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగుమాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంచిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లం వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారేతప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగాభావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధి కార సంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండురాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేయని అధికారులపై చర్యలుతీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్రఉంది. క్రీ.పూ. నాటికి తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి. క్రీ.పూ 200సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజుఎరికల్ ముతురాజ్ ధనుంజేయుడు చెక్కించడాన్ని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహనరాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథాసప్తశదిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. ఏకోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకు పైగా చరిత్రఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్ లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించినఅనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు. సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల్లో కూడా ఎంతోఘనంగా జరుపుకుంటున్నాం. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడంలేదు. అటు అభివృద్ధి పైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావంపడుతుందంటే ఆశ్చర్యం కలగక తప్పదు. పోలీసు స్టేషన్‌ల్లో నమోదు అవుతున్నకేసులు, న్యాయస్థానంలో వాదన ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాకఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషువాడడంవల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధి తో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు. సదస్సులు, ప్రపంచ మహాసభలు అంటూ పెద్దఎత్తున కార్యక్రమాలుచేయడమేకాదు త్రికరణ శుద్ధిగా తెలుగు అమలుకు పాలకులు కృషి చేయాలి.

> మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.
>
> జేన్ పోర్టర్



> మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.
>
> లియో టాల్‌స్టాయ్



# బీటలు వారుతున్న మాతృభాషా సౌధాలు

**ఆంగ్లభాషావ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్న మాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.**



సుంకవల్లి సత్తిరాజు

నాగరికత లేని మానవ ప్రపంచ అస్థిత్వాన్ని, మానవ సంబంధాలకు దూరమైన జీవితాలను, భాషలు లేనిప్రపంచాన్ని ఊహించలేం. వర్ణించలేం. వ్యక్తుల, వ్యవస్థల, దేశాల మధ్య వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడంలో 'భాష' ప్రధాన పాత్ర వహిస్తున్న మాట కాదనలేని సత్యం. గతంలో ప్రస్తుతం జీవిస్తున్న మనం లేము. అయినప్పటికీ గతం మనకు తెలియకుండా పోలేదు. దానికి కారణం గతానికి సంబంధించిన జ్ఞాపకాలను చరిత్ర పుస్తకాల్లో పదిలంగా భద్రపరచుకోవడమే. శతాబ్దాల ప్రపంచ జీవనప్రస్థానంలో చోటు చేసుకున్న అనేక పరిణామాలను, మానవ ప్రపంచం రాతియుగం నుండి ఆధునిక యుగంవరకు సాగించిన సుదీర్ఘ పయనంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి తరతరాలకు అందించడంలో తోడ్పాటునందించిన భాషల విలువను విస్మరించలేం. భాషల వలనే చరిత్రను గ్రంథస్థం చేసి తరతరాల వారసత్వ సంపదను సుస్థిరం చేయగలిగాం. భాషలు లేని కాలంలో అభివృద్ధి జరగలేదు. ఏ భాషలైతే మూగసైగల నుండి ఆధునిక నాగరికత వైపు మనిషిని పయనింప చేసాయో, ఆ భాషలన్నీ క్రమక్రమంగా అంతర్థానమైపోతున్నాయి. చరిత్ర గర్భంలో కలిసిపోతున్నాయి. వేలాది భాషలు అంతరించిపోయి, వేళ్ల సంఖ్యలో లెక్కించే విధంగా పరిమిత సంఖ్యకు కుదించబడుతున్నాయి. భవిషత్తులో కేవలం ఆంగ్ల భాష మాత్రమే ఏకైక ప్రపంచ భాషగా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సంకేతాలు, సాంకేతిక భాషలే ప్రపంచాన్ని శాసించే రోజులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలోప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి వారి మాతృభాషలను పరిరక్షించుకోవడం, ఆయా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగాభావిస్తున్న మాతృ భాషల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల ప్రజల మాతృభాషల్లోనే వారి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలి. 'హస్తినకు రాజైనా అమ్మకు బిడ్డే' అన్నట్టుగా ప్రపంచంలో ఎన్ని భాషలున్నా, ఎవరెన్ని భాషలు నేర్చుకున్నా, ఎంతగా ఆంగ్ల భాషా ప్రావీణ్యమున్నా ప్రతీ ఒక్కరూ వారి మాతృభాషతో ఒక విడదీయరాని అనిర్వచనీయమైన ఆత్మీయబంధాన్ని కలిగి ఉండడం సహజం. మాతృభాషల పట్ల మమకారం ప్రదర్శించడం కూడా సమంజసం, సముచితంగానే భావించాలి. ప్రపంచంలోను, భారతదేశంలోను తమ తమ భాషల మనుగడ కోసం తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి. అయినప్పటికీ కొన్నిభాషల పట్ల వివక్షత కొనసాగడం, బలవంతంగా ప్రజలపై రుద్దే కార్యక్రమాలు కొనసాగడం భావ్యం కాదు. ప్రపంచంలో సుమారు 7వేల భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. స్పెయిన్‌లో ఏడు అధికార భాషలున్నాయి. పాపువా న్యూగినియాలో 800 భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. ఆంగ్ల భాష మాట్లాడే వారి సంఖ్య సుమారు 1452 మిలియన్లు, చైనీస్(మాండరిన్)లో 1118 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడతారు. పాపువా న్యూగినియా అత్యధికభాషలు గలదేశంగా పిలవబడుతున్నది. ఇంగ్లీష్, చైనీస్ మాండరిన్, హిందీ, స్పానిష్ ఫ్రెంచ్ వంటి భాషలను ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిదికోట్లకు పైగా ప్రజలు మాట్లాడు భాషగాప్రపంచంలో 16వ స్థానంలో ఉన్నట్టుగా తాజానివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో అధికార భాషగా ఉన్న హిందీని సుమారు 60కోట్ల మంది ప్రజలు మాట్లాడతారు. హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలోఉంది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో మరాఠా 15వ స్థానంలోను, తమిళం 18వ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోను ఉంది. ప్రపంచలో వేలాది భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మందికేవలం 23 భాషలను మాత్రమే మాట్లాడతారు. కేవలం 40 భాషలను మాత్రమే ఎక్కువ మంది ప్రజలు మాట్లతారు. 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలున్న




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

భారతదేశంలో అత్యధికులు హిందీ మాట్లాడతారు. బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడ భాషలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 780భాషలు ఉన్నాయని, పాపువా న్యూగినియా తర్వాత భారతదేశంలోనే అత్యధిక భాషలున్నాయని తెలుస్తున్నది. భారతదేశం 22 అధికార భాషలున్నాయి. భారతదేశంలో 41శాతం పైగా హిందీ మాట్లాడే ప్రజలున్నారు. భారతదేశంలో సుమారు 121 భాషలు, 19 వేలకు పైగా మాండలికాలు ఉన్నట్టు అంచనా. అందుకే భారత దేశాన్ని బహుభాషా సంపద దేశంగా పిలుస్తారు. భావ వ్యక్తీకరణకు సులువైన మార్గం'భాష'. వివిధదేశాల్లోని విభిన్నమైన సంస్కృతులను, జీవన విధానాలను, ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియచెప్పడానికి 'భాష' ఒక వారధి లాంటిది. భాషల వలన గ్రంథసౌలభ్యం ఏర్పడింది. వివిధ దేశాలకు సంబంధించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక అంశాలను గ్రంథస్తం చేయడంలో భాష అత్యంత కీలకపాత్ర వహిస్తున్నది. ఒక్కోదేశంలో ఒక్కోభాష వ్యాప్తిలో ఉండడం, భారత దేశం వంటి కొన్ని దేశాల్లోనూ బహుభాషలు వాడుకలో ఉండడం విదితమే. అందరూ అన్ని భాషలు నేర్చుకోవడం, సాధ్యం కాదు. అన్ని భాషలను అవగతం చేసుకోవడం కష్టసాధ్యం. అందుకే ప్రపంచ ప్రజలందరికీ అనుసంధాన కర్తగా ఏదోఒక భాష ఉండాలని ఆలోచన ఏర్పడిన కారణంగా, అప్పటికి చాలా మంది ఆంగ్ల భాషను అభ్యసిస్తూ, ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ భాషగా ఆంగ్ల భాషను ప్రకటించడం జరిగింది. ఆంగ్ల భాషాధిక్యతను వ్యాప్తిచేయడంలో ఆంగ్లేయుల స్వార్థచింతన, కుటిల ప్రయత్నాలు కారణమున్న వాదన తోసి పుచ్చలేం. మెకాలే విద్యా విధానం భారతదేశంలో ఆంగ్ల భాషా విస్తరణకు తోడ్పడింది. ఆంగ్లభాషా వ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నమాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి. తమఅస్థిత్వాన్ని, భాషను పరిరక్షించుకోవడానికి జరిగిన ప్రయత్నమే'బంగ్లాదేశ్ భాషోద్యమం' తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణిపౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లా ప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపం దాల్చింది. తత్ఫలితంగానే బంగ్లాదేశ్ పాక్ నుండి విడిపోవడానికి కారణమైనది. 1952 వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషా పోరాటం రక్తపాతానికి దారి తీసింది. పాక్ పాలకుల భాషా వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన భాషోద్యమం ప్రపంచం వ్యాప్తంగా మాతృభాషలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను చాటిచెప్పింది. ఆలస్యంగానైనా ఐక్యరాజ్య సమితి మాతృభాషల అస్థిత్వాన్ని గుర్తించింది. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింప చేయాలి. అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్ఠాపన కోసం యునెస్కో ప్రతీ ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది. తెలుగునాట జీవిస్తున్న మనం తెలుగు భాషా పునాదులు కదిలిపోకుండా చూడాలి. మాతృభాష మనసులోనుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పనికొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ, మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగు భాష మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగు భాషకు తెగులు పుట్టించడం భావ దారిద్ర్యం నుండి మొలకెత్తిన ఆలోచన తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రేవికి దర్పణం. కావ్య, చిత్ర, శిల్ప కళా సౌందర్యంలో తెలుగు భాష వికసిస్తుంది. సాహితీ వనంలో తెలుగు భాషా పరిమళం గుబాళిస్తుంది. తెలుగు మాటలు ముత్యాల సరాలు, తెలుగుఅక్షరాలు, తెలుగు నాలుకలకు పవిత్రమైన బీజాక్షరాలు, మాటలు కావవి కోటి వీణల సుస్వరాల సమామారాలు. తెలుగు భాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. ఇదే సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశవ్యాప్తంగాను అనేక మంది ప్రజలు మాట్లాడుతున్న భాషలను కాపాడుకోవాలి. మాతృభాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయంగా విశేష కృషి జరగాలి. •

# పథకాలు కాదు,పన్నుల భారం తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన రాజకీయ పార్టీలు రాబోవు ఎన్నికల కోసం ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. కాని, విద్యావంతులు, ఆలోచనాపరులైన ప్రజలు మొదట ప్రభుత్వ నేతల పనితీరు, ప్రభుత్వ లోటుపాట్లను దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారు గాని, అవినీతి, అక్రమాలను సహించరు. ఈ సైలెంట్ ఓటర్ల ఓట్లు ప్రభావం కూడా ఎక్కువే. ఉదా తాజాగా తెలంగాణా, కర్ణాటక ఎన్నికలు. అవసరమైన వరకే సంక్షేమ పథకాలు, నిరాడంబర పాలన, కేంద్ర రాజకీయాలతో సంబంధం లేకుండా 20 సంవత్సరాలపైగా పరిపాలన సాగిస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వంటి వారి విజయాలు కూడా తెలిసిందే. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాకర్షక పథకాలతో అడ్డగోలు పన్నుపోట్లు, అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. అసలు ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం (ఛార్జీలభారం తగ్గిస్తే అందరికీ ప్రయోజనమే గాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్, పొల్యూషన్, చమురు దిగుమతి వంటి సమస్యలు కూడా తగ్గుతాయి) వంటి పథకాలను ఏ ప్రజలు డిమాండ్ చేశారు? ఎన్నిక పథకాలు ప్రవేశపెట్టినా, ఆ భారం మళ్లీ పన్నుల రూపంలో




ప్రజలపై పడేదేగానీ ఈ నాయకుల సొంత సొమ్ముకాదు. వీటి వలన కొందరు అనుచిత లబ్ధిపొందుతుంటే, పన్నులభారం, జీవన వ్యయం మాత్రం అందరికి పెరుగుతూ ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల స్థితి దిగజారుతుంది. పరిపాలన గాడి తప్పుతూ సమాజం నేరమయమైపోతుంది. కనుక ప్రజలు పట్టించుకోని, మేనిఫెస్టోల్లో ఎన్ని పథకాలను ప్రకటించినా, అవసరమైన సంక్షేమ పథకాలను మాత్రం ఎటువంటి ఆసరా లేని పేదలకి మాత్రమే అందించడం, పన్నుల భారం తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, సుపరిపాలన వంటి వాటికే మొదటి ప్రాధాన్యతనిస్తే వారుహర్షిస్తారు. ఇక సమాజంలో నేరాలు, వాహన ప్రమాదాలు, ముఖ్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాల పెరుగుదలకు కారణమవుతున్నసారా నియంత్రణకి కేరళ, బీహార్ రాష్ట్రాల్లో వలె మద్యపాన నిషేధం కూడా కచ్చితంగా అమలుచేస్తామని హామీఇస్తే అత్యధిక ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు సమర్థిస్తారు. మన నాయకులు తరతరాలకు సరిపోయే కోట్లరూపాయలు కూడబెట్టినా జల్సాగా తిరగనిస్తే పాడవుతారని తమ పిల్లలను, క్రమశిక్షణకోసం విదేశాల్లో సైతం చదివిస్తారు కదా! అలానే ఇకనైనా పిల్లల వంటి అమాయక ప్రజలనికూడా బాధ్యతగల పౌరులుగా, చైతన్యవంతులుగా మార్చడానికి మన నేతలు కృషి చేయాలి. •

# ప్రజావాక్కు



## త్వరగా ఏర్పాటు చేయాలి

**శాసనసభ** ఎన్నికలకుముందు తెలంగాణరాష్ట్రంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి ఇప్పటికీ నాలుగు నెలలు దాటినా ఇంత వరకు క్షేత్రస్థాయిలో పనులు మొదలు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయితే పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. అలాగే మంచి మద్దతు ధర రైతులకి లభించడంతోపాటు పసుపు ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ ఉత్పత్తులపై పరిజ్ఞానం పెంచడంతోపాటుకొత్తపరిశోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యేక పసుపు బోర్డు ఉండాలని కొన్ని సంవత్సరాల నుంచి కర్షకులు ధర్నాలు చేస్తూ వచ్చారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## పంచ సూత్రాల ఫార్ములా

**భారత్**కు ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా చాలా పేరు ప్రఖ్యాతి సంపాదించింది. అది క్వాడ్ రూపంలో కావొచ్చు. ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమి ద్వారా కానీ అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా కావొచ్చు. ఒక రకంగా వీటి కర్మ క్రియగా భారత్‌నిలుస్తుంది. అంతేకాదు పారిస్‌లో వాతావరణ ఒప్పందానికి కట్టుబడి వాతావరణ పరిరక్షణ కోసం పంచసూత్రాల ఫార్ములా చేపట్టింది. ఆ మాటకు కట్టుబడి ఒక కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అంది వ్వాలి అని లక్ష్యంగా పెట్టుకుంది.

-భారత అవినాష్, జనగామ

## బతుకమ్మ పేరు పెట్టాలి

**రాష్ట్రంలో** కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుంది. ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం. 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోనిబాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు. గతప్రభుత్వం ఈ కాలేజీనితొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది. ఈ భవనానికి బతుకమ్మ పేరు పెట్టాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## సిరిధాన్యాలకు మద్దతేది?

**దేశంలో** జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలను తగినంత పెంచడం. గత సంవత్సరం చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ పూజలలో వీటి వినియోగంపై ఆశించిన గుణాత్మక మార్పు రాలేదు. ప్రభుత్వంవైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో అభిలషణీయమార్పులు తీసుకురావడానికి తగినప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## పథకం అమలులో విఫలం

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ వైఎస్సార్ జలకళ. ఈ పథకం అమల్లో ఈ ప్రభుత్వంఎంతో దారుణంగా విఫలమైంది. రాష్ట్ర రైతాంగం ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతోటి వైఎస్సార్ జలకళలో బోర్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 233149 మంది పైచిలుక రైతులు ప్రాథమికంగా అభ్యర్థన పెట్టుకోగా వాటిని గ్రామ విఆర్‌ఓ స్థాయిలోనే సుమారు నలభైవేల అభ్యర్థులను తిరస్కరించారు. అనగా సుమారు 20శాతానికి ప్రాథమిక స్థాయిలోనే కుదించారు. రాష్ట్రప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో రైతుల పొలాల్లో బోర్ల కోసం ఈ పథకానికి గరిష్టంగా ఖర్చుపెట్టింది సుమారు 66 కోట్ల రూపాయలు మాత్రమే.

-డి. మహేశ్వర్ రెడ్డి, తూర్పు ఎర్రబల్లి

## ప్రాణాలు కాపాడుకోవాలి


**భారత్‌లో** హృదయ సంబంధిత, శ్వాసకోశ వ్యాధుల తరువాత అత్యధికులు కేన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి లక్షణాలు బయటపడగానే నిర్లక్ష్యం చేయక పరీక్షలు చేయించుకోవడంద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు. వాధ్యుల విషయంలోనిర్లక్ష్యం తగదు. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది.

-మా.శ్రీ రాజు, పాల్వంచ

# ఆచరణ దిశగా బాల్య వివాహాల నిర్మూలన!

భువన్ రిభు

బాల్య వివాహం అనేది బాల్యఅత్యాచారం. ఈ నేరాన్ని కేవలం సామాజిక అన్యాయంగా కప్పిపుచ్చడానికి ఎటువంటి సభ్యోక్తి లేదు. బాల్యవివాహాల సమస్యపై దేశం మొత్తం పేలవంగా వ్యవహరిస్తుండగా, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్యవధువుల్లో ఒకరు భారతదేశంలో నివసిస్తున్నారు. బాల్య వివాహాలలో భారతీయ రాష్ట్రాలమధ్య కూడా భారీ అసమానతలున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం బాల్య వివాహాల జాతీయ సగటు 23.3 శాతం కాగా, కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాలు అతిఎక్కువ 29.3శాతంగా ఉన్నాయి. సామాజింగా ఆమోదయోగ్యమైన ఆచారాలు, పరిమిత విద్యావకాశాలు, వరకట్నం, యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఇంటి నుండి పారిపోతారనే తల్లిదండ్రుల భయాలు, యుక్త వయసులో ఉన్న బాలికల అభద్రతా భావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి సవాళ్లు బాల్య వివాహాలను అనుమతించడమే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి. అయితే బాల్య వివాహాల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు చాలాఅభినందనీయం. ఈ యేడాది అక్టోబరు 16న ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏకీకృతమై, విభిన్న విధానాలతో వ్యూహాన్ని రూపొందించాయి. తద్వారా పిల్లలను చదివించాలని విద్యాశాఖ చూస్తుంటే ప్రతి గ్రామ పంచాయతీలో తల్లిదండ్రులు ప్రతిజ్ఞలతో అవగాహన కల్పించే బాధ్యతని పంచాయతీరాజ్ శాఖ నిర్వర్తించింది. ఒక మార్గదర్శక చర్యలో పోలీసు, డిపార్ట్‌మెంట్ కూడా ఈ ప్రచారంలో భాగమై, ప్రతిజ్ఞ చేసి, ప్రపంచానికి దిశా నిర్దేశకంగా ఒక మార్గదర్శిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ కూడా ప్రతిజ్ఞలు లాంటిచర్యలు తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకోవడంలో ప్రభుత్వ సంస్థ, పర్యవేక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకున్న సమిష్టి చర్యను మరింత ఉధృతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో, పిల్లల భాగస్వామ్యం, అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజంలో న్యాయపరమైన ప్రతిఘటన, బాధ్యతాయుతమైన ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పర్యవేక్షక ఏజెన్సీల పనితీరు, ఈ సూచికలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నమూనాలో మంచి నిర్మాణ పటిష్టతను సూచిస్తాయి. ఈ అంశాలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్కలంగా రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం అనేది ఈ దిశలో ముందడుగుగా చెప్పొచ్చు. ఈ సమ్మిళిత విధానం వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్, టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్' అనే పుస్తకంలో



సూచించిన పికెట్ వ్యూహానికి చాలా పోలికలున్నాయి. బాల్య వివాహాలను నిరోధించే ప్రక్రియను అనేక రెట్లు వేగవంతం చేసే పికెట్ వ్యూహం అవసరం. బాల్యవివాహాలను అరికట్టడంలో విద్యను కీలకసాధనంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం, షాదీ తోఫా పథకం ద్వారా 141.60కోట్ల రూపాయల గణనీయమైన కేటాయింపుతో, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇతర బలహీనవర్గాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. విశేషమేమిటంటే ఈపథకాలకు అర్హత సాధించేందుకు బాలికలు కనీసం 10వ తరగతి పూర్తిచేసి ఉండాలనే నిబంధన కేంద్రీకృతవిధానాన్ని నిర్ధారిస్తుంది. మరో ఎత్తుగడగా, బాల్యవివాహాలకు పాల్పడుతున్న కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. అలాంటి వివాహాలు జరిపించిన వారు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలనుండి ప్రయోజనం పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు, తద్వారా బాల్యవివాహాల నేరానికి వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కఠినమైన చట్టాన్ని అమలు చేయకపోవడం అనేది బాల్య వివాహాల నిలకడకు మూల కారణాలలో ఒకటి. బాల్యవివాహ నిర్మూలనలో తిప్పికొట్టడానికి కఠినమైన చట్టాన్ని అమలు చేయడం, నేరస్తులపై విచారణ చేయడం, కీలకమైన నిరోధక యంత్రాలు. లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో) 2012, మహిళల బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ఉద్దేశించిన మోడల్ స్టేషన్‌లు దిశా పోలీసు స్టేషన్‌లు ఈ దిశలో చాలా ముఖ్యమైన అడుగు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గత రెండునెలల్లో దిశ పోలీసులు34 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నఏమిటంటే, బాల్యవివాహం నేరం అని దానిలో ఎవరైనా పాల్గొంటే విచారణ చేయవలసిఉంటుంది. రాష్ట్రవ్యాప్త డ్రైవ్‌లుండాలి అనే స్పష్టమైన సందేశం ఇవ్వడం లేకుంటే అవగాహన ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. రెండవది, ప్రవర్తన మార్పును నిర్ధారించడానికి ఈ కారణంలో అన్నిమతాలకు చెందిన మతపెద్దలను, అన్ని మతాల వారిని చేర్చుకోవడం తక్షణ అవసరం. ఈ రెండు అంశాలు, రాష్ట్రంలో ఇప్పటికే జరుగుతున్న పనితో కలిపి, రాష్ట్రంలో బాల్య వివాహాలను తొలగించడానికి మరింత పదును పెట్టే బడ్జెట్‌కార్యాచరణ ప్రణాళిక అవసరం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురగోతిని సాధించింది. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు. పోరాటం ప్రశంసల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుంది. ఇది అన్నిస్థాయిలు, వర్గాలలో చురుకైన భాగస్వామ్యం, సమిష్టి నిర్ణయం తీసుకోవడానికి పిలుపునిస్తుంది. ఈ చర్య ప్రతిధ్వనించేలా మనమంతా ముక్తకంఠంతో పిలుపునిద్దాం. కఠినమైన చట్టాలు, వాటి సుస్థిరమైన అమలు కోసం న్యాయపూరిత చర్యతో మనం ఏకం చేద్దాం. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా కాకుండా నేరంగా గుర్తించాలని ప్రకటించుదాం. విద్య, ఆర్థిక సహాయం ద్వారా యువతులకు సాధికారత కల్పించే సహాయ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరుదాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ పోరాటం మాత్రమే కాదు. ఇది యావత్ భారతావని కలిసి పోరాడేందుకు పిలుపు. అచెంచలమైన సంకల్పంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడండి. •

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'తెదేపా గెలుపునకు బిసి వర్గాలే వెన్నెముకలా పనిచేయాలి'

ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల బిసి దళ అధ్యక్షుడు చల్లారి గణేష్ ఆధ్వర్యంలో విజయవాడలోని చిన్ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ బిసి దళ నాయకులు రాబోయే ఎన్నికల్లో బిసి వర్గాలన్నీ ఐక్యంగా ఉండి టిడిపి గెలుపుకోసం అలాగే పార్టీకి వెన్నెముకలాంటి బిసి వర్గాలకు మీ నుండి సహాయ సహకారాలు అందించాలని కోరిన మీదట పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బిసిలకు అండగా ఉంటానని చిన్ని భరోసా కల్పించారని గణేష్ మంగళవారం



మీడియాకు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రి అయ్యే విధంగా శాయశక్తుల కృషి చేస్తామని గణేష్ బిసిదళం తరపున చిన్నికి హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తరిగొప్పుల హుస్సేన్ బాబు, ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావు, మోర్ల తిరుపతిరావు, కోమటి వెంకటేశ్వరరావు, బెజవాడ శంకర్, బండారు రాజు, బొల్లికొండ శ్రీనివాసరావు, దుద్యాల స్వామి, సాదం నరసింహారావు, తన్నీరు సీతారాములు, కొండిబోయిన రవికుమార్, చల్లపల్లి కృష్ణ, బిసి దళ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్, హుస్సేన్ బాబు, బెజవాడ శంకర్ మోర్ల తిరుపతిరావు వేములకొండ సాంబశివరావు కేశినేని శివనాద్ (చిన్ని)ని శాలువతో సత్కరించి బొకే అందచేసి అభినందనలు తెలిపారు.

## 'మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం దారుణం'

గంపలగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఏపి రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షునిగా రైతుల కోసం



ఎన్నో పోరాటాలు చేసిన మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై హత్యాయత్నం జరగడం చాలా అన్యాయం, దాడులు చేసి దుండగులు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపరచడం పిరికిపంద చర్య అని తెలుగురైతు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు.

## ఎఐసిటిఈ అవగాహన ఒప్పందం

విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రముఖ డిజిటల్ వర్క్‌ఫ్లో కంపెనీ తమ సర్వీస్‌నౌ ప్లాట్‌ఫారమ్‌పై మొదటి సంవత్సరం 10వేల మంది, మూడు సంవత్సరాల్లో 25వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అఖిలభారత సాంకేతి విద్యా మండలి (ఎఐసిటిఈ)తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఎంవోయు కేంద్రీకృత అభ్యాసాన్ని విద్యార్థులకు అందిస్తూ నౌ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లో సర్వీస్‌నౌ అడ్మినిస్ట్రేటర్ డెవలపర్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నిరంతర విద్యామార్గాన్ని సృష్టిస్తుందని తెలిపారు.

## నవజ్యోతిర్లింగ ప్రత్యేక పర్యాటక రైలు

విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: భారతీయ రైల్వేలు భారత్ గౌరవ్ పథకం కింద సేవలు అందించే అత్యంత విజయవంతమైన ప్రైవేట్ రైలు ఉలా రైల్, మహా శివరాత్రి సందర్భంగా తమ మార్చి 6 నుండి 18 వరకు 13రోజులు ఈ యాత్రలో భారతదేశ పురాతన సంప్రదాయాలు, దైవత్వంతో నిండిన గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని సందర్శించడానికి ఈ ప్రత్యేక అవకాశంతో కచ్చితంగా గొప్ప అనుభూతిని అందిస్తుందనితెలిపారు.

## ప్రామాణికతపై ఉపాధ్యాయులకు శిక్షణ

విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) క్లబ్‌ల రెండు రోజుల రెసిడెన్షియల్ టీచర్స్‌కి ఫిబ్రవరి 19, 20 తేదీల్లో నిర్వహించే ట్రైనింగ్ ప్రోగ్రామ్‌నకు



మంగళవారం విజయవాడ ప్రముఖ హోటల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి హాజరైన 50మంది స్టాండర్డ్స్ క్లబ్ ఆఫ్ స్కూల్స్ మరియు కాలేజీల టీచింగ్ స్టాఫ్‌ని ఎంచుకుని విద్యార్థులకు నాణ్యమైన విధ్యనందించడంలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని 'బిఐఎస్' విజయవాడ సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ ఎమ్ఎజె వినోద్ అన్నారు. అనంతరం విజయవాడ జాయింట్ డైరెక్టర్ రమాకాంత్, సాగర్ ఎం, వివేక్‌వర్ధన్, కృష్ణవీర్, ప్రీతారాయ్‌లు పాల్గొని పలు సూచనలు చేశారు.

## బిసి అభ్యర్థి చేతిలో లోకేష్ ఓటమి ఖాయం: ఆర్కే

మంగళగిరి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపుకు తనవంతు కృషిచేస్తానని,బిసి అభ్యర్థి చేతిలో నారా లోకేష్ ఓటమి ఖాయమని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.గత రెండు నెలల క్రితం వైసీపీ కి రాజీనామా చేసిన ఆర్కే సోమవారం తిరిగి ఆపార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదవాళ్ళ జీవితాలు సంతోషంగా ఉండాలని పేదవాడు గొప్పవారు కావాలని...ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు చెందిన ప్రతి మధ్యతరగతి కుటుంబంలో వెలుగులు నింపడానికి సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున్న కార్యక్రమాల్లో రెండు నెలల పాటు వైదొలగిన పరిస్థితి నుంచి తిరిగి జగనన్న బాటలో నడవాలని వైసీపీలోకి రావడం జరిగిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తున్న ఆయన తనయుడు వైఎస్ జగన్మోహనరెడ్డి మరో 20-30ఏళ్ళపాటు ముఖ్య మంత్రిగా నిలబడగలిగితే పేదల జీవితాలు



ఉన్నతస్థితికి చేరుకుం టాయని,ప్రజలందరూ జగనన్నకు అండగా నిలబడాలన్నారు.వై నాట్ 175లో తాను కూడా భాగస్వాముడిని కావాలని,అదే విధంగా 25పార్లమెంట్ స్థానాలకు గాను 25పార్లమెంట్ స్థానాలను వైసీపీ తిరిగి కైవశం చేసుకునేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.2014నుంచి 2024వరకు రెండు పర్యాయాలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కలి ్పంచినందుకు సీఎం జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మంగళగిరిలో రానున్న ఎన్నికల్లో ఏ అభ్యర్థిని ఇచ్చినా..ఆ అభ్యర్థి విజయానికి పూర్తిస్థాయంలో కృషిచేసి మంగళగిరి నియోజకవర్గంలో మూడవసారి వైసీపీ కి విజయాన్ని అందిస్తామన్నారు.2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పై ప్రతిపక్షాలు అన్నీ ఏకమైనా ఆయనకు ప్రజలు అండగా నిలబడ్డారని గుర్తుచేశారు.ఎసీ ్స,ఎస్టీ,బిసి,మైనార్టీ లకు చెందిన మధ్యతరగతి ప్రజలకు ఎవరూ అండగా నిలబడ కూడదని,వారిని రాజకీయంగా,ఆర్థికంగా సామాజికంగా ఎదగకూడదని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను తిరిగి ఎండగటా ్టల్సిన అవసరం ఉందన్నారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు చేపట్టిన బలవంతపు భూసేకరణ ను రద్దుచేస్తామన్నారు.మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో అంచనాలు సిద్ధమై ఇప్పటికే పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,మిగిలిన అభివృద్ధి పనులను కూడా పూర్తిచేస్తామన్నారు

## అత్యంత తెలివైన పిసి శ్రేణి

విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ బుక్ 4 ప్రో 360, గెలాక్సీ బుక్ 4 ప్రో, గెలాక్సీ బుక్ 4 360 సిరీస్‌తో నూతన ఇంటెలిజెంట్ ప్రాసెసర్ మరింత స్పష్టమైన ఇంటరాక్టివ్ డిస్‌ప్లే బలమైన శెక్యూరిటీ సిస్టమ్‌తో అత్యంత తెలివైన పిసి శ్రేణిగా నిలుస్తుందని సంస్థ పేర్కొంది.

# అమరావతి వార్త



## ప్రజల్ని కంటికి రెప్పలా చూసుకునే నేత సిఎం జగన్

గుంటూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : బడుగు,బలహీన వర్గాల వారందర్ని కంటికి రెప్పలా చూసుకునే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినీ తెలిపారు.స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగంతో మంత్రి ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహనరెడ్డి అని గర్వంగా చెప్పుకునేలా పరిపాలన



సాగిస్తున ్న సీఎం జగనన్న అని చెప్పారు.ప్రతిఒక్కరికి కనీస అవసరాలైన ఇళ ్ళ,మంచివిద్య,మంచి వైద్యం,ఇవనీ ్న ఉచితంగా అందేలా చేస్తున్న గొప్ప ప్రభుత్వం తమది అని చెప్పారు. గడిచిన రెండు ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ విజయం సాధించలేక పోయిందని మంత్రి తెలిపారు.అందుకు గల కారణాలను అన్వేషించాల్సి న అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలసి పనిచేస్తే గెలుపు సులువు అవుతుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గెలిచి చూపాల్సి న అవసరం ఉందన్నారు.

## కమనీయంగా రమాసత్యనారాయణ స్వామి కళ్యాణం

గుంటూరు కల ్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేట 2/13వ లైనులోని ఓంకారక్షేత్రంలో 90వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు కార్యదర్శి నంబూరు శ్రీమన్నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం నగర సంకీర్తన,నిత్యపూజలు జరిగాయి.అనంతరం కళ్యాణాల్లో చివరగా రమాసత్యనారాయణస్వామి వార్ల కళ్యాణం అద్భుతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ బుధవారం ఉదయం 8గంటలు శ్రీరామ పట్టాభిషేకం,పూర్ణాహుతి,వసంతోత్స వం,భక్తులందరికి అన్న సమారాధన,సాయంత్రం పరివార దేవతలతో సీతారాముల ఊరేగింపు జరుగుతాయన్నారు.

## భక్తి శ్రద్ధలతో భీష్మ ఏకాదశి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్ ్సలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో శ్రీమాన్ గుదిమెళ్ళ శ్రీకూర్మనాధస్వామి వారిచే భీష్మఏకాదశి సందర్భంగా మహాభారతంలో భీష ్మని ప్రత్యేకతను,త్యాగశీలతను విశ్లేషణాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి మరియు వారి శిష్యబృందం భీష్య పితామహుడు మనకందించిన విష్ణుసహస్రనామ పారాయణం భక్తిశ్రద ్ధలతో నిర్వహించారు.తొలుత కార్యక్రమాలను ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,బొల్లేపల్లి లలితాంబ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## యార్డుకు లక్షా 50వేలకు పైగా మిర్చి బస్తాల రాక

గుంటూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,50,758 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,41,015 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 1,05,655 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 20,200వరకు,ఐదవ నంబర్ రకం రూ.13,500నుంచి 18,000 వరకు, 273 నంబర్ రకం రూ.13,000 నుంచి రూ.17,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 21,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.21,000వరకు, బాడిగి రూ.10,500 నుంచి 20,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

## విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు చర్యలు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: స్థానిక ఏపీఆర్‌డీసీ కళాశాలను ప్రభుత్వంలో విలీనంపై కళాశాల ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా ప్రభుత్వం వారు ఏపీఆర్‌డీసీని సర్వోతోముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయ సంకల్పించి దీనిని రెసిడెన్షియల్ పద్ధతిలోనే రాష్ట్రం యొక్క కాలేజీగా అంటే స్టేట్ వైడ్ కాలేజీగా ఉన్నత విద్యాశాఖ క్రింద నిర్వహించుటకు నిర్ణయించారని, తదనుగుణంగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నుండి కమిషనరేట్ ఆఫ్ కల్లెజియట్ ఎడ్యుకేషన్‌కు కాలేజీని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, జాతీయస్థాయిలో డిగ్రీ కళాశాలలు పర్యవేక్షించే యూజీసీ నెక్ కూడా డిగ్రీ



కళాశాల అయిన ఏపీఆర్‌డీసీ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కింద కాకుండా ఉన్నత విద్యాశాఖ క్రింద ఉండవలెనని, ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారు ఏపీఆర్ ఈఐ సొసైటీ కింద ఇతర డిగ్రీ కాలేజీలు లేనందువల్ల ఏపీఆర్‌డీసీకి కనీసం ట్రాన్స్‌ఫర్ మీదనైనా లెక్చరర్లను ఇవ్వడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కెమిస్ట్రీ, ఫిజిక్స్, కామర్స్, ఇంగ్లీషు సబ్జెక్టులో లెక్చరర్లు లేక చాలాకాలం నుంచి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కళాశాల పరీక్షలు రాసి ఉత్తీర్ణులుగా నియామకమైన విద్యార్థులకు రెగ్యులర్ లెక్చరర్లు కనీసం కాంట్రాక్టులు ఉండాలని, కాలేజీ ఉన్నత విద్యాశాఖ కింద ఉన్నట్లయితే ఇతర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ట్రాన్స్‌ఫర్ ద్వారా రెగ్యులర్ లేక కాంట్రాక్టు లెక్చరర్లను కాలేజీకి పంపించి విద్యార్థులకు మంచి ప్రమాణాలు కల్గిన విద్యను అందించవచ్చని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనుమతించిన కొత్త కోర్సులు పెట్టుటకు అవసరమైన ల్యాబ్లు, క్లాస్‌రూములు, హాస్టళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూర్చుటకు కమిషనర్ ఆఫ్ కాలేజెస్ వారు ఏర్పాటు చేసి కాలేజీని సర్వతోముఖాభివృద్ధిగా అభివృద్ధి దిశగా తీసుకెళుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ బీద విద్యార్థుల అభ్యున్నతికి సేవకు వీలు కలుగుతుందని ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయానికి స్వాగతిస్తూ కళాశాల ప్రిన్సిపల్ వైఎన్ఎస్ చౌదరి ధన్యవాదాలు తెలిపారు.

## 'నిజాంబ' పరమపవిత్ర సూఫీ తీర్ధయాత్ర

### - బాబా భక్తులతో విజయనగరం దర్బార్ దర్గాకు పయనం

వేమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : విజయనగరం సూఫీ క్షేత్రంలో హజరత్ సయ్యద్ చాదర్ వలీబాబా వారి ఈ నెల 20, 22,23 తేదీల్లో మూడు రోజుల ఉర్సు గంధ మహోత్సవాన్ని పురస్కరించుకుని అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ బాబా అతావుల్లా షరీఫ్ వలి అల్లా వారి దివ్య ఆశీస్సులతో ప్రియశిష్యుడు గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ వందలాది మంది



బాబా వారి భక్తులతో జంపని షరీఫ్ నుండి చీమలపాడు బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ వారి దర్గాను అమ్మజాన్‌వారిని సందర్శించి చాదర్ ఈతర్ పూలు సమర్పించి బాబా వారి మహాదివ్య సమాధి వద్ద వారి పవిత్రాత్మలకు శాంతి చేకూరాలని దువా (వేడుకోలు) జరిపారు. అనంతరం విజయనగరం షరీఫ్ దర్గా అండ్ దర్బార్‌కు బస్సుల్లో కార్లలో బయలుదేరి వెళ్లారు. ఇంకా ఈ కార్యక్రమంలో షేక్ కాలేషావలి, ఎస్‌కె నాగుల్‌మీరా (రాయపూడి) పొన్నూరు, జీలాని, జి.శ్రీదర్, జాన్ జవహర్, రహ్మాన్, తాజుద్దీన్, అతావుల్లా షా ఖాదరీ, ఫరీద్, ఎండి గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య వంతమైన సమాజంలో రాజ్య పరిపాలన కష్టం

### --రామన్ మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్ వెల్లడి

### --వర్సిటీలో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : పాలకులు వారికి అనుకూలమైన నిర్ణయాలతో పాలన చేస్తూ సమాజంలో అధికశాతం ఉన్న ప్రజలను అణగదొక్కేందుకు విలువలు పతనం చేయడం జరుగుతుందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత,సఫాయి కర్మచారి సంఘటన్ కన్వీనర్ బెజవాడ విల్సన్ అభిప్రాయం వ్యక్తంచేశారు.వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో భారతదేశ ఆర్థికాభివృద్ధి-దేశ నిర్మాణం-అంబేడ్కర్ ఆలోచన విధానం అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది.ప్రారంభ సభకు అంబేడ్కర్




చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించి అంబేడ్కర్ చైర్‌లో జరుగుతున్న పరిశోధనలు,కార్యకలాపాలను వివరించారు.కీలకోపన్యాసకులుగా పాల్గొ ్గన్న బెజవాడ విల్సన్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విద్య అందరికీ అవసరమని భావించారని దాని ద్వారా చైతన్యవంతమైన సమాజ నిర్మా ణం జరుగుతుందని వెల్లడించారు.అయితే చైతన్యవంతమైన సమాజంలో రాజ్య పరిపాలన కష్టసాధ్యంగా భావించిన కొందరు పాలకులు సమాజంలో ఉన్న విలువలను పతనం చేసుకుంటూ ముందుకు సాగుతూ ఉండడం బాధాకరమన్నారు.అయితే ఒకసారి దేశ నిర్మాణం జరిగిందని మరొకసారి దేశ నిర్మాణం జరగాలంటే యువత ముందుకు రావలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.అంబేడ్కర్ అశుద్ధ వృత్తులను వీడి కలం పట్టండని సూచించారన్నారు.ఓటుహక్కు అనే సార్వజనీన నిర్ణయంతో రాజకీయ అధికారం అందిపుచ్చుకుని ఫ్యూడల్ వ ్యవస్థను తరిమి కొట్టాలని అన్నారు. అనంతరం సదస్సు సావనీర్ విడుదల చేశారు.బెజవాడ విల ్సన్‌ను వరి ్సటీలో అడ్జంక్ట్ ప్యాకల్టీగా నియమిస్తున్నట్లు విసి ప్రకటించారు.సదసు ్సలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,దూరవిద్య కేంద్రం డైరెక్టర్,అధ్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ బట్టు నాగరాజు,సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు,హైదరాబాద్‌నుంచి వచి ్చన ఆచార్య జి.వి.రత్నాకర్,సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు,అంబేడ్కర్ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్ లు మాటా ్లడారు.పరిశోధకులు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడి

గుంటూరు విద్య, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : పాఠశాల విద్య గుంటూరు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డి పాతబస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీచేశారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు



తప్పనిసరిగా ఏఎఫ్‌పి ప్యానల్‌స ఉపయోగించి విద్యాబోధన చేయాలని సూచించారు.అదేవిధంగా బైజూస్ టాప్స్ విద్యార్థులందరూ వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని,ఆరో తరగతి నుంచి టోఫిల్ తప్పనిసరిగా బోధించాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవిఎస్ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీలు: భయాందోళనలో గ్రామస్తులు

దుర్గి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :అడిగొప్పలలో పట్టపగలే గృహాలలో దొంగలు చోరీలకు పాల్పడుతూ భారీ ఎత్తులో బంగారు, నగదును ఎత్తుకెళ్తున్నారు. గత 20 రోజుల నుంచి నాలుగు చోట్ల చోరీలు జరుగుతుండటంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. 20రోజుల క్రితం ఆవుల గురవయ్య గృహంలో పట్టపగలు దొంగలు 15 సవర్ల బంగారం, 5 సవర్ల వెండి, రూ.15వేలు నగదును చోరీ చేశారు. గత ఐదు రోజుల క్రితం యాగంటి ముసలయ్య ఇంట్లో చోరీకి పాల్పడిన 20 సవర్ల బంగారం, 10 సవర్ల వెండి, రూ.1.50లక్షల నగదు చోరీ చేశారు. సోమవారం రాత్రి బొడ్రాయి సెంటర్‌లోని నాలుగు దుకాణాలలో చోరీకి పాల్పడిన దొంగలు మూడు దుకాణాల షట్టర్లు రాకపోవటంతో అరవపల్లి వెంకటేశ్వర్లు చిల్లర దుకాణంలో చోరీ చేసి రూ.35వేల నగదును ఎత్తుకెళ్లారు. అడిగొప్పల సమీపంలోని నరమాలపాడులో పట్టపగలే చోరీ జరిగి భారీ మొత్తంలో బంగారం, వెండి నగదు చోరీ జరిగింది. తరుచూ దొంగతనాలు జరుగుతుండటంతో గ్రామస్తులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీలకు పేరుకుపోతున్న బకాయిలు

### బిల్లులు చెల్లించాలని అధికారులను కోరుతున్న విద్యుత్ శాఖాధికారులు

కారంపూడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలకు విద్యుత్ బకాయిలు భారీగా పెరిగిపోతున్నాయి. బిల్లు చెల్లించకుండా విద్యుత్తు ఎలా సరఫరా చేయాలంటూ ఆ శాఖ అధికారులు అంటున్నారు. మండలంలో గ్రామ పంచాయతీల నుండి 10 కోట్ల 46 లక్షల 40,939 రూపాయలు బకాయిలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డికి గ్రామీ పంచాయతీ విద్యుత్ బకాయిల వివరాలను తెలిపారు. విద్యుత్తు బకాయిలను గ్రామ పంచాయతీలకు విడుదలవుతున్నా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 30 శాతం నిధులు విద్యుత్ శాఖకు చెల్లించాలని అధికారులు తెలిపారు. గత 20 రోజుల క్రితం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాలో జమయ్యాయి. ఆ నిధులను గ్రామాలలో పనులకు ఖర్చు పెట్టడంతో గ్రామ పంచాయతీలలో నిధులు ఖాళీ అయ్యాయి. కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు బకాయిలు ఉంటే విద్యుత్తు సరఫరా కష్టతరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. గ్రామ పంచాయతీలకు జమ అయిన వెంటనే బిల్లు చెల్లించే విధంగా చూస్తామని ఇటీవల కాలంలో నిధులు ఖర్చు పెట్టినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధికారులకు తెలిపారు. బకాయిల చెల్లింపులకు సహకరించాలని అధికారులు కోరారు.

## నరకం చూపిస్తున్న జాతీయ రహదారి!

ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో గత దశాబ్ద కాలంగా జాతీయ విస్తరణ పనుల్లో భాగంగా నిలిచిన విస్తరణ పనులు నేటివరకు ఎన్‌హెచ్-30 విజయవాడ ఉన్నతాధికారులు పూర్తిచేయకుండా మీనమేషాలు లెక్కిస్తుండడం వల్ల రామచంద్రాపురం మలుపులో ప్రయాణీకులు వాహనదారులకు ప్రత్యక్ష నరకం కనబడుతోంది. ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు బోపాల్‌కు చెందిన డిపిఎల్ కంపెనీకి చెందిన గుత్తేదారు విస్తరణపనులు సుమారు రూ.570కోట్లతో చేపట్టిన పనులను ఈ గ్రామంలో గృహాల తొలగింపులో గుత్తేదార్ నష్టపరిహారం ఎలైన్‌మెంట్ విషయంలో హెచ్చుతగ్గులతో నష్టపరిహారం చెల్లించే విషయంలో కొందరు నిర్వాసితులు కోర్టుకు వెళ్లడంతో గుత్తేదార్ 10 సంవత్సరాల పాటు పనులను నిలిపేశాడు. ఈ పనులను గుత్తేదారు ఇటీవల ప్రారంభించినట్లే ప్రారంబించి ఒకటి రెండు గృహాలను తొలగించి చేతులు దులుపుకున్నారు. ఈ గ్రామంలో ఈ రహదారి విస్తరణ పూర్తికాకపోవడంతో ప్రమాదకరమైన మలుపులో బారీ వాహనాలు వెళ్లే సమయంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండడం గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ప్రయాణం సాగక గమ్యానికి సకాలంలో చేరలేక నరకయాతన పడుతున్నారు. ఈ ప్రమాదకర మలుపులో రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇకనైనా గత దశాబ్దకాలంగా నిలిచిపోయిన ఈ జాతీయ రహదారి విస్తరణ పనులను గుత్తేదార్ వెంటనే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకొని ఈ ఎండా కాలంలో ఈ విస్తరణ పనులు పూర్తిచేసి మలుపుల్లో పెద్దపెద్ద గుంతల్లో ప్రమాదాల నివారణకు నరకకూపం కాకుండా ప్రయాణం సాఫీగా జరిగే విధంగా పూర్తి చేసి ఆదుకోవాలని మైలవరం తిరువూరు నియోజకవర్గాల ప్రజలు ప్రయాణీకులు వ్యాపారులు ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## దయనీయ స్థితిలో వైకాపా :'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: పార్టీని వదిలిపోయిన వాళ్లను బ్రతిమాలి వెనుకకు తెచ్చుకునే దయనీయ పరిస్దితి వైకాపా, ముఖ్యమంత్రి జగన్ చేరారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు నెలల క్రితం వైకాపాకు గుడ్‌బై చెప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేను బతిమాలి, బామాలి తిరిగి తెచ్చుకోవడమే అందుకు నిదర్శనం అని అన్నారు. కానీ ఇలా ఎన్ని తిప్పలు పడినా మంగళగిరిలో లోకేష్ విజయాన్ని, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభంజనాన్ని అడ్డుకోవడం జగన్ తరం కాదని అన్నారు. అదే సమయంలో జగన్‌తో చేతులు కలిపి అమరావతి విధ్వంసంలో పావుగా పనిచేసిన కరకట్ట కమల్‌హసన్ వేషాన్ని కూడా ప్రజలంతా గమనిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. షర్మిల పిసిసి అధ్యక్షురాలు అయినప్పటినుంచి జగన్‌లో భయం పట్టుకుందని, ఆమె ఏ నిర్ణయం తీసుకున్నా తాను ఆ బాటలో నడుస్తానని, మోసపూరిత వైకాపాను ఓడిద్దామన్న వ్యక్తి అసలు ఇంతలోనే ఎలా మారారోకూడా సమాధానం చెప్పాలని అన్నారు. జగన్ ప్రభుత్వం అవినీతిని బయటపెడతా, కోర్టులో కేసులు వేస్తా అని ఘీంకరించిన వ్యక్తి ఇప్పుడు మళ్లీ లోకేష్‌ను ఓడిస్తా, వైకాపాను గెలిపిస్తానంటుంటే చూస్తున్న జనం నవ్వుకుంటున్నారని ప్రత్తిపాటి చురకలు వేసారు. తెలుగుదేశం-జనసేన పొత్తులో ఇప్పటికే చిచ్చు పెట్టటానికి వైకాపా ప్రయత్నం చేస్తుందని ప్రత్తిపాటి అన్నారు. 77మంది సిటింగ్ ఎమ్మెల్యేలన బదిలీచేసానని బీరాలు పోయిన జగన్‌కు మరో 50 రోజులలో ప్రజలు తనను మడతపెడతారని, అర్దమయ్యే ఇలా కాళ్లబేరానికి వచ్చినట్లు కనిపిస్తుందని ప్రత్తిపాటి వివరించారు.

## కరాటే పోటీల్లో విజేతలు



చిలకలూరిపేట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: ఆల్‌ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2024 పోటీలు ఈనెల 18వ తేదీన మచిలీపట్నంలో జరిగాయి. ఈ పోటీలలో పట్టణంలోని ఆర్‌విఎస్ సివిఎస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌కు చెందిన విద్యార్దులు బహుమతులను గెలుచుకున్నారు. వీరిలో సిహెచ్ నిఖిల మొదటి బహుమతిని సాధించగా,సిహెచ్ జ్ఞానలక్ష్మి, వి హేమంత్‌లు ద్వితియ బహుమతులను కైవసం చేసుకున్నారు. దీనిని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ కార్యదర్శి మైలవరపు శివానందకుమార్, ప్రిన్సిపల్ షేక్ గౌస్, కరాటే ఉపాధ్యాయుడు రాజ, అధ్యాపక బృందం విజేతలను అభినందించారు.

## పియం మత్స్య సంపద యోజన కింద డిసిఎం వాహనం అందజేత

చిలకలూరిపేట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: మత్స్య సంపద అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం కృషిచేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన ఎ వినయ్‌బాబుకు ప్రధానమంత్రి యోజన క్రింద40శాతం రాయితీతో మంజూరైన డిసిఎం వ్యాన్‌ను రాజేష్‌నాయుడు అందచేసారు.ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యవినియోగం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఫిష్ ఆంధ్రా ఫిట్ ఆంధ్రా పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. నిరుద్యోగ యువతకు 40శాతం రాయితీ, ఎస్ఎస్‌టి యువతకు 60శాతం రాయితీతో వీటిని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే పథకం ద్వారా రాయితీపై త్రీవీలర్, ఫోర్‌వీలర్ వాహనాలను కూడా ప్రభుత్వం అందచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి సంజీవరావు, నియోజకవర్గ అధికారి భాగ్యలత, మండల అధికారి పి సంధ్యారాణి పాల్గొన్నారు.




## సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన 'మల్లెల'



చిలకలూరిపేట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: నియోజకవర్గానికి చెందిన 58మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహయనిధి నుంచి మంజూరైన రూ 58లక్షల 93వేల చెక్కులను నియోజకర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్బంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ వ్యాధుల బారినపడి, చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహయనిధితో అండగా నిలుస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమంది పేద, మద్య తరగతి ప్రజలు లబ్ది పొందుతున్నారని, ముఖ్యమంత్రి సహయనిధి వారికి మరింత బాసటగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వర్లు, సొసైటీల అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, మంగు ఎడుకొండలు, వైసిపి నాయకులు పఠాన్ తలహాఖాన్, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, తాళ్ల అంజిరెడ్డి, వెంగళరాయుడు, కొప్పురావూరి పటేల్, ఆదంవలి, కె రామకృష్ణ, కాట్రు రమేష్, కోటానాయక్, భాస్కరరెడ్డి, సింగయ్య, నాగూర్, శివమణి, బాలకోటినాయక్, రవీంద్ర, శ్రీనివాసరావు, సుధీర్, ముజఫా, జోగిబాబు, రాఘవా, సాంబశివరావు, మోషే, కరిముల్లా, సైదావలి, ఉస్మాన్, మౌలాలి, సైదా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్ధికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: పట్టణంలోని 23వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త నాయుడు హనుమంతురావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హనుమంతురావును పరామర్శించడం జరిగింది.



కాగా మంగళవారం ప్రత్తిపాటి పౌండేషన్ ద్వారా రూ10వేలు ఆర్ధికసహయాన్ని వార్డు కౌన్సిలర్ కంచర్ల కరుణ, పార్టీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, గుడిపల్లి సాంబశివరావు, టి మోహన్‌కృష్ణ, కందుల రమణ, యం బొల్లయ్య, ఎన్ ప్రసాద్, కె సుధాకర్, కె వెంకటేష్‌లు అందచేశారు.

## ఎస్టీయు రాష్ట్ర ఆర్ధిక కార్యదర్శిగా ఎన్నికైన కోటేశ్వరరావుకు సత్కారం

నాదెండ్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె కోటేశ్వరరావు భీమవరంలో జరిగిన ఎస్‌టియు రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర ఎస్‌టియు ఆర్ధిక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. చిలకలూరిపేట ప్రాంతంలో ఎస్‌టియు బలోపేతానికి కోటేశ్వరరావు ఎంతో కృషిచేశారు. కాగామంగళవారం గణపవరం కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రత్యేక సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణానాయక్ కోటేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ కార్యదర్శి రతన్‌రాజు, ఉషారాణి, సిబ్బంది తదితరులు కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు.




## అంకమ్మతల్లి గుడి నిర్మాణానికి 'మల్లెల' రూ40వేల ఆర్ధికసాయం

నాదెండ్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: మండలంలోని బుక్కాపురం గ్రామంలో అంకమ్మతల్లి గుడి నిర్మాణానికి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు రూ40వేలు విరాళంతో పాటు 100 బస్తాల సిమెంట్‌ను అందచేశారు. ఈ విరాళాన్ని మల్లెల రాజేష్‌నాయుడు తరుపున రాజేష్‌నాయుడు అన్న మల్లెల కోటేశ్వరరావు అక్కడికి వెళ్లి గ్రామ పెద్దల సమక్షంలో గుడికమిటి



సభ్యులకు అందచేశారు. విరాళం అందచేసిన రాజేష్‌నాయుడుకి బుక్కాపురం గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆ గ్రామానికి చెందిన పి సారమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న రాజేష్‌నాయుడు, వైసిపి నాయకుడు మల్లెల కోటేశ్వరరావు ద్వారా రూ 20వేలు ఆర్ధిక సహయాన్ని వారి కుటుంబసభ్యులకు అందచేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## రొంపిచర్ల మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, ఫిబ్రవరి 20ప్రభాతవార్త : మండలంలోని విప్పర్లరెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ మాజీ ప్రెసిడెంట్ దుద్దుకుంట నారాయణరెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసారు. అదే విధంగా గ్రామంలోని పార్టీ నాయకులుగ్రామ పెద్దలతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## మీడియా పై అధికారపార్టీ దాడులు శోచనీయం : టిడిపి

నరసరావుపేట, ఫిబ్రవరి 20ప్రభాతవార్త : రాష్ట్రంలో మీడియా సంస్దలపై, పాత్రికేయులపై అధికారపార్టీ చేస్తున్న దాడులు శోచనీయమని తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. స్దానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపించిన సమయంలో ప్రజలతో పాటు మీడియాను బెదిరించి, దాడులు చేసి బ్లాక్ మెయిల్‌కు వైకాపా పాల్పడటం సిగ్గుచేటన్నారు. దౌర్జన్యాలతో ఎన్నికలలో గెలిచే ప్రయత్నం వైకాపా చేస్తుందని విమర్శించారు. ఇసుక దోపిడి చేస్తున్న అధికారపార్టీని అడ్డుకుంటే, మీడియా వార్తలు రాస్తే పాత్రికేయులపై భౌతిక దాడులు చేసారని తెలిపారు. అదే విధంగా సాక్షతూ ముఖ్యమంత్రి సభలో విలేకరులపై దారుణంగా వందలాది మంది దాడి చేసిన పట్టించుకునేవారు లేకుండా పోవటం అన్యాయం అన్నారు. ఇష్టనుసారం అధికారం ఉందని వైకాపా చేస్తున్న దౌర్జన్యాలకు ఖచ్చితంగా సమాధానం చెపుతామన్నారు. ఎన్నికలలో వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, దౌర్జన్యాలకు పాల్పడేవారికి తగిన గుణపాఠం చెప్పుతామని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.



## సియం వైఎస్ జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే, రైతులు

నరసరావుపేట, ఫిబ్రవరి 20ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటులింగంగుంట్ల రైతులు ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లింగంగుంట్ల ఆగ్రహారం



భూముల సమస్యలను పరిష్కారించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సియంకు కృతఙ్ఞతలు తెలిపారు. అదే విధంగా రైతులు తమ కుటుంబాలు భూములకు సంబంధించి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆ కష్టాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వం చూపిన మార్గంతో తీరి పోయాయని తెలిపారు.తమ గ్రామ రైతులు జీవితం మొత్తం సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలను ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడి శ్రీనివాసరెడ్డి సియంకు పరిచయం చేసారు. ముఖ్యమంత్రిని ఘనంగా ఎమ్మెల్యేతో పాటు గ్రామ పెద్దలు, వైకాపా నాయకులు పొన్నపా
టి ఈశ్వర్‌రెడ్డి, వద్దుల సుబ్బారెడ్డి, పి విజయ్, కామిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అంతర్ జిల్లా స్ధాయి కబడ్డీ పోటీలు

### - క్రీడా ప్రాంగణాన్ని, వసతులను పరిశీలించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఈ నెల 21వ తేదీ నుండి 33వ ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్ స్ధాయి బాల, బాలికల కబడ్డీ పోటీలు స్ధానిక వృందా మహిళా జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరగనున్నాయి. ఈ పోటీలు జరిగే వేదికను మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. ఏర్పాట్లను, వసతులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీలలో ముందుగా క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 23 వరకు జరిగే ఈ పోటీలను ప్రారంభించేందుకు మంత్రి అంబటితో పాటు నరసరావుపేట నియోజకవర్గ పార్లమెంట్ ఇన్‌చార్జి అనీల్‌కుమార్ యాదవ్, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు.

## డాక్టర్ గుళ్ళపల్లి శ్రీధర్ కుటుంబసభ్యులతో 'అంబటి' భేటీ



సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : పట్టణంలోని సంజన వైద్యశాల నిర్వాహకులు, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ గుళ్ళపల్లి శ్రీధర్ కుటుంబసభ్యులతో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు భేటీ అయ్యారు. వారు ఏర్పాటు చేసిన అల్పాహారం స్వీకరించారు. స్ధానిక అంశాలపై చర్చించారు. మంగళవారం వారి నివాసంలో జరిగిన ఈ భేటీలో మంత్రితో పాటు శ్రీధర్ తల్లిదండ్రులు, ప్రముఖ వైద్యులైన డాక్టర్ శ్రీరామచంద్రశేఖర్, గిరిజలు, మున్సిపల్, నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైకాపా అనుబంధ సంఘాల బాధ్యులు, కౌన్సిలర్లు ఉన్నారు.

## నకొదమగుండ్లలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కారంపూడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: మండలంలోని చినకొదమగుండ్లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా॥ ఎం.విజయ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యనిపుణులు డా॥కె.వి.చక్రవర్తి, డా॥ బి.సత్యసాయి అక్షిత్, డా॥ ఎం.లక్ష్మణారెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. 410 మందికి వైద్యపరీక్షలు చేశారు. కంటి సమస్యలు ఉన్న 80 మందిలో 60 మందికి కళ్లజోళ్లు రిఫర్ చేశారు. గత క్యాంపులో 90 మందికి కళ్లజోళ్లు వచ్చాయన్నారు వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్ సిబ్బంది విజయలక్ష్మి, ఎస్‌కే షాహినా, ఆశ పరిశుద్ధం ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్యసిబ్బంది రసూల్, విజయలక్ష్మి, సరళ, శ్రీనివాసరావు, శాంతకుమారి, రాణి, వెంకటరతనం, సునీత, మాధవి, రాము, సాగర్, కీర్తన, రత్నకుమాంరి, రజని, ధనలక్ష్మి, 104 సిబ్బంది రమేష్, శివసుధాకర్‌రెడ్డి, ఆశాలు పరిశుద్ధం, శివపార్వతి, మల్లేశ్వరి, రమణ, సుజాత, సావిత్రి, వెంకటలక్ష్మి, ఏసమ్మ, మేరి, జానిబేగం, దుర్గ, రూతమ్మ, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.



## ఎంవిఆర్‌కే ముత్యాలుకు సతీవియోగం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : శ్రీ మాజేటి గురవయ్య విద్యాసంస్థల అధినేత మాజేటి వెంకట రామకోటి ముత్యాలు సతీమణి ఆండాళ్ తాయారు 79సంవత్సరాల వయస్సులో అస్వస్థతతో అరండల్‌పేటలోని తమ నివాసగృహంలో కాలం చేశారు.వారికి ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు సంతానం 8మంది మనుమలు,మనుమరాళ్ళు ఉన్నారు.కీర్తిశేషులు ఆండాళ్ తాయారు మృతికి సంతాపంక వ్యక్తంచేస్తు శ్రీమాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం జరిపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బోసుబాబు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయలక్ష్మి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శారద,టీచింగ్,నాన్ టిచింగ్ సిబ్బంది ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని వ్యక్తంచేశారు.

## 'మక్కెన'ను మర్యాదపూర్వకంగా కలిసిన కాపునేతలు



వినుకొండ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును నియోజకవర్గం కాపు సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. క్రియాశీల రాజకీయాల్లో మక్కెన వెంట తామంతా ఉంటామని మద్దతు తెలియజేశారు.

## నూజెండ్ల మండల సర్వసభ్య సమావేశం



నూజెండ్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో ఎంపిడివో వీరభద్రాచారి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వి.అప్పాపురంలో డ్రోన్ సర్వే ప్రారంభం



నూజెండ్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: మండలంలోని వి. అప్పాపురం, తిమ్మాపురం, కొండ్రపోలు అగ్రహారం భూములకు సంబంధించి 5వేల ఎకరాలకు డ్రోన్ సర్వే ద్వారా మ్యాపింగ్ గుర్తించి రైతులకు సెటిల్మెంట్ చేయడం జరుగుతుందని మండల సర్వేయర్ చండీరాణి తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాల్లో డ్రోన్ సర్వే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. త్వరితగతిన పూర్తి చేసి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, విలేజ్ సర్వేయర్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'జర్నలిస్టులపై దాడులు హేయం'



వినుకొండ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా రాప్తాడులో ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థూపం సెంటర్ నుంచి నిరసన ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య అని దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యార్లగడ్డ బుజ్జి, ఎల్. వెంకట్రావు, సందు కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ వడ్డెంపూడి



రాజుపాలెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : నకరికల్లు అడ్డరోడ్డు వద్ద ఇటీవల ప్రమాదానికి గురైన గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తలు చందోలు రాము, కాకుమాను లక్ష్మణులను మంగళవారం డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్ పరామర్శించారు. రూ.20 వేలు ఆర్ధిక సహాయం అందజేయడంతో పాటు ప్రమాదంలో కాలు భాగాన్ని కోల్పోయిన కార్యకర్తకు కృత్రిమ కాలు ఏర్పాటుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి అండగా ఉంటానని డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు డాక్టర్ పవన్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ముపాళ్ళ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్ధులకు, కస్తూరిభాగాంధీ బాలికల వసతి గృహంలో మంగళవారం కాకతీయ జనసేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్ధులకు ఎగ్జామ్ కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి, ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా చక్కటి చేతివ్రాతతో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రతి విద్యార్ధి ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే ఆ లక్ష్యం చేసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నవ శారదా, పాఠశాల ఉపాధ్యాయురాలు గన్నమనేని శ్రీనివాసరావు, విద్యార్ధులు పాల్గొన్నారు.


## నకరికల్లులో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లు గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ గ్రామంలో పర్యటించి టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు సంగుల కొండలు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి 20 కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీలో చేరాయి. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో



పార్టీలో చేరిన వారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులను చవిచూశారన్నారు. తెలుగుదేశంతోనే సంక్షేమం జరుగుతుందని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల వేల్పుల రాజు, మహిళా అధ్యక్షురాలు దూదేకుల హుస్సేన్‌బి, క్లస్టర్ ఇన్‌ఛార్జి అలీభాష, గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి వెంకట్రావు, చేజర్ల మాజీ ఎంపిటిసి అట్లూరి పుల్లమ్మ, మాజీ ఎంపిపి సాగి కోటేశ్వరరావు, దీపంగి ఇస్మాయిల్, సంగుల అప్పారావు, రావెళ్ళ గోపి, ఆకుల వెంకటేశ్వర్లు, మైలవరపు కాశీ, భవాని, కిషోర్, జసేన నాయకులు, మండల ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, రోడ్ల శ్రీను శిరిగిరి మణికంఠ, చిరుతన రామాంజనేయులు, బత్తిన సుబ్బారావు, డి కొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలాధికారిని కలసిన రెవెన్యూ అధికారులు



యద్లపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల రెవిన్యూ అధికారులు మంగళవారం నియోజక వర్గ ఎన్నికలాధికారి బి నారదమునిని కలిసి అభినందనలు తెలిపారు. మండల రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు కెఎ చారి, కార్యదర్శి ప్రేమరాజ్‌ల అధ్యర్యంలో సంఘం సభ్యుల బృంధం మర్యాదక పూర్వకంగా కలసి అభినందనలు తెలపటం జరిగిందన్నారు. నియోజక వర్గ ఎన్నికలాధికారిగా బదిలీపై వచ్చిన బి నారదముని బాధ్యతలు చేపట్టారు. కలసిన వారిలో డిప్యూటి తహాశీల్దార్ శ్యామలత, అర్ఐ చక్రవర్తి, సీనియర్ అసిస్టెంట్ మెసెస్, కార్యాలయ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఆర్ధికసాయం



యద్లపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని పుట్టకోట గ్రామానికి చెందిన మద్దిబోయిన హుస్సేన్ అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందటం జరిగింది. హుస్సేన్ మృతి చెందిన వార్త తెల్సుకున్న నియోజక వర్గ వైఎస్సార్‌సిపి సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. అయన తరుపున మల్లెల కోటేశ్వరరావు హుస్సేన్ పార్దివ దేహం వద్ద నివాళులు అర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఇరవై వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేసారు. అయనతోపాటు గ్రామ సర్పంచ్ మొలమంటి వెంకట సుబ్బారావు, మానం సాంబయ్య, గుత్తి సింగయ్య, బొంత రమణయ్య, మిరియాల సురేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారిగా లక్ష్మీ కుమారి



పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పొన్నూరు రిటర్నింగ్ అధికారిగా(ఎన్నికల అధికారి) అనంత లక్ష్మీ కుమారిని నియమిస్తూ ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. తొలుత శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు పొందడం ఎంత ముఖ్యమో, ఓటు హక్కును కూడా వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్‌లలో ఎక్కడైనా చేపట్టాల్సిన పనులున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనావళిని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధనావళికి ఎవరు విరుద్ధంగా వ్యవహరించిన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

## సీఎం జగన్ మానసపుత్రిక వలంటీర్ల వ్యవస్థ: 'కిలారి'

పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరవేయడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న వాలంటీర్ వ్యవస్థ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మానసపుత్రిక అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వాలంటీర్‌కు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



రాష్ట్రంలో అత్యధికశాతం ఉన్న పేదల అభ్యున్నతికి గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదని, వారి కోసం ఆలోచన చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ సకాలంలో పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అందుతున్నాయంటే వాలంటీర్ వ్యవస్థ వల్లేనన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల ముగింటకే తీసుకెళ్ళారన్నారు. పేద వర్గాలు కూడా ఇంగ్లీషు చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారన్నారు. ఎంపిడిఓ రత్నజ్యోతి, ఎంపిపి భవనం పద్మలీల, మునిపల్లె సొసైటీ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, కొఠారు వెంకటరమణ, జాలాది యానాదిరావు, ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, షేక్ సైఫుల్లా, బొద్దులూరి రంగారావు, పెరికల కృష్ణమోహన్, కందుల వెంకటసుబ్బారావు, నాగిశెట్టి నరసింహా, నూతలపాటి మనోహరనాయుడు,శ్రీనాథ్‌రెడ్డి, బొనిగల నాగమల్లేశ్వరరావు, రుద్రపాటి ఆదిశేషు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాలవారికి ఓటు హక్కు సాధ్యం కాదు

పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఆదేశాలు, నిబంధనల మేరకు ఇతర రాష్ట్రాల వారికి ఏపిలో ఓటు హక్కు కల్పించడం సాధ్యం కాదని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వివిధ



రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఓటర్ల తుది జాబితా విడుదలైన నేపథ్యంలో 18సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు, ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొన్నారని వారికి ఓటు హక్కుఇవ్వడం సాధ్యపడదన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్థానికంగా నిద్రించే వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఓటు హక్కు బదిలీకి కూడా ప్రస్తుతం దరఖాస్తులు చేసుకోకుండా ఉండే మంచిదన్నారు. ఫారం-7, ఫారం-8కి సంబంధించి జిల్లా కలెక్టర్ మాత్రమే చూడాల్సి ఉంటుందన్నారు. డబుల్ ఎంట్రీలు, మరణించినవారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు బిఎల్వే ద్వారా ఫిర్యాదు చేయించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 15వందలకు మించి ఓటర్లు ఉండరన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేశామన్నారు. ఇంకేమైనా ఏర్పాట్లు చేయాల్సి వస్తే చేస్తామని చెప్పారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీకుమారి, చేబ్రోలు తహశీల్దార్ రమాదేవి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, శివయ్య, గోపిశెట్టి వాసు, రుద్రపాటి ఆదిశేషు తదితరులున్నారు.

## నాజర్‌కు పరామర్శ



పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: ముస్లీం మైనార్టీ నాయకుడు, నియోజకవర్గ వర్గ మసీదుల కమిటి కన్వీనర్ షేక్ నాజర్‌పై ఇటీవల మోటర్‌బైక్ పడడంతో కాలుకు దెబ్బతగిలింది. ఇంట్లో విశ్రాంతి తీసుకొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు, వైకాపా ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి యండేటి వెంకట సుబ్బయ్య నాజర్‌ను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొన్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. కొద్దిరోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు.

## కాపులకు న్యాయం చేసిన ఘనత వైకాపాదే

పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే న్యాయం చేస్తుందని కాపునాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లాలో ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న అంబటి రాంబాబు, కిలారి వెంకట రోశయ్యలు, వీరిలో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఉమ్మారెడ్డి వెంకటరమణను నియమించడం కూడా నిదర్శనమన్నారు. ఉమ్మారెడ్డి వెంకటరమణ నియామకం పట్ల కాపు సంఘం తరఫున



స్వాగతం పలుకుతున్నారు. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. నియోజకవర్గంలో 45వేల మంది కాపు సామాజిక వర్గం వారు ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రజల ఆకాంక్షల మేరకు పొన్నూరు పట్టణంలో ఒక కాపు కళ్యాణమండపాన్ని, మండల పరిధిలోని వెల్లలూరులో కాపు కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసేందుకు ఈ నెల 22వ తేదీన ఉదయం 11గంటలకు శంఖుస్థాపన కార్యక్రమం చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డీపీవీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొంటారని, విద్యావంతం చేయాలని, నియోజకవర్గంలోని కాపు సోదరులంతా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో కాపునాయకులు కోరాు వెంకటరమణ, ఆకుల వెంకటేశ్వరరావు, దేగల శ్రీరామమూర్తి, నాగిశెట్టి నరసింహా, శివయ్య, గోపిశెట్టి వాసు తదితరులున్నారు.

## బిల్లుల ఆమోదంలో రికార్డు సృష్టించిన 17వ లోక్‌సభ

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : పార్లమెంటరీ సాంప్రదాయాలు,విలువలకు భిన్నంగా 17వ లోక్‌సభ సమావేశాలు జరిగినప్పటికీ కొనసాగాయని అనుట ఏడాదికి 55రోజులు లోక్‌సభ సమావేశాలు జరగలేదంటే ప్రజాస్వామ్యం ఎంతవృధా అయిందో తెలుస్తుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు.17వ లోక్‌సభ విద్యాపాటు



జరిగిన తీరు బిల్లులపై జరిగినచర్చా కార్యక్రమం నగర సంస్థ కార్యాలయంలో జరిగింది.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ల వి.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ 17వ లోక్‌సభ చివరి సమావేశాలు రెండురోజుల క్రితమే ముగిశాయని లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ లేకుండానే సమావేశాలు నిర్వహించడం, పార్లమెంటును అతిక్రమించినవారు సమాజిక ప్రయోజనాలు, ఆర్డినెన్స్‌లపై ఆధారపడటం కీలకబిల్లులపై అరకొరగా చర్చలు జరపడం 17వ లోక్‌సభ ప్రత్యేకతలున్నారు, కేంద్ర ప్రభుత్వ శ్రద్ధ నిర్దర్శనాలు గా చెప్పవచ్చున్నారు.విద్యావేత్త ఆర్.రామచంద్రరావు మాట్లాడుతూ జవహర్‌లాల్‌నెహ్రూ ఉన్న మొదటి పార్లమెంట్ సమావేశాలు ఏడాదిలో 135రోజులు జరిగాయి నరేంద్రమోదీ ప్రధానిగా ఉన్న 17వ లోక్‌సభ సమావేశాలు ఏడాదికి కేవలం 55రోజులే జరిగాయన్నారు.విశ్రాంత అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మొత్తం 543మంది ఎంపీల్లో 9మంది గత ఎన్నికల్లో ఎన్నికలేనూ.ఏ సంప్రదింపుల్లో పాల్గొనలేదన్నారు. వర్షులో జి.కె.రెడ్డి,మురళీకృష్ణ,తదితరులు ప్రసంగించారు.

# బాపట్ల జిల్లా వార్త



### నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపటమే ఆల్ తెలుగుప్రజాపార్టీ లక్ష్యం

## బిసిలకు రాజ్యాధికారం కావాలి

బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపటమే తమ పార్టీ లక్ష్యమంని అల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అద్యక్షులు కటికల శివభాగ్యారావు అన్నారు.పట్టణంలోని పటేల్‌నగర్‌లో గల కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చేతి వృత్తుల వారు తయారు చేసిన ప్రోడక్ట్‌లను



ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయానికి సంబందించిన శిక్షణ తీసుకునే వారికి పూర్తిగా ఇవ్వాలని వారికి పూర్తి నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రభుత్వ కాంట్రాక్ట్ వ్యవస్థను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వమే ఎలక్ట్రీషియన్,ఫిట్టర్,వెల్డర్ రంగాలలో యువతకు శిక్షణ ఇచ్చి వారికి కాంట్రాక్టులు వచ్చే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ధనవంతులకే కాంట్రాక్టులు వస్తున్నాయని అవిధంగా కాకుండా చిన్న వారికి కూడా కాంట్రాక్టులు వచ్చే లా చూస్తామన్నారు. డీగ్రీ చదివిన ప్రతి ఒక్కరికి కాంట్రాక్టు చేసుకునేఅవకాశం కల్పిస్తామన్నారు. అంతేకాకుండా ఏవరైనా విదేశాలకు వెళ్ళాలని అనుకుంటే వారి కోసం పరిక్షలు నిర్వహించి తర్ఫీదు ఇచ్చి ప్రభుత్వమే ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అవసరం లేదని పనిచేసే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉద్యోగం ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. బాపట్ల జిల్లాలో ప్రస్తుతం స్నేహ్ క్లబ్ అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్నకాలంలో సచివాలయ,డిఎస్సీ ఉద్యోగాలకు ,ఇతర ఉద్యోగాలకు సంభందించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కసారి అల్ తెలుగు ప్రజా పార్టీకి అవకాశం కల్పిస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం అనే పదం లేకుండా చేస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ రాష్ట్రంలో కర్నూల్‌లో తప్ప మిగిలిన 174 స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జంగా నాగేశ్వరరావు,కటికల మోషే తదితరులు పాల్గొన్నారు.

## 'ఎంపి సురేష్ స్థాయి మించి వ్యాఖ్యలు'

బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: బాపట్ల ఎంపి నందిగామ సురేష్ తన స్థాయిని మించి మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ సీటు అశీస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు



అన్నారు.బాపట్ల ఎంపి గత రెండు రోజుల క్రితం మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై చేసిన వాఖ్యలకు మంగళవారం ప్రసాదరావు స్పందించారు.ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఎంపి స్థాయి వ్యక్తిఎంపి ని గురించి మాట్లాడాలన్నారు. కాని సిఎంస్థాయి,జాతీయ స్థాయి వంటి వ్యక్తుల గురించి మాట్లాడకూడదన్నారు. తనకు ఇ ంకా సీటు రాలేదని కాని చంద్రబాబు అనుమతితోనే మాట్లాడతానన్నారు. ఎంపి ఎంపి నిదుల గురించి.పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలోని సమస్యల గురించి, దేశంలోని సమస్యల గురించి చట్టసభలలో మాట్లాడాలన్నారు.అదే విదంగా రాష్ట్రంలోని సమస్యల గురించి ఎంపి విదుల గురించి మాట్లాడాలన్నారు.అంతేకాని వ్యక్తుల పై ఇష్టాను సారంగా మట్లాడకూడదన్నారు.ఎదైనా మాట్లాడ దల్చుకుంటే నోటికి ఇష్టమొచ్చినట్లుకాదు ప్రతిది డాక్యుమెంట్‌లతో మాట్లాడాలన్నారు.చంద్రబాబు ఆదేశిస్తే నందిగామ సురేష్‌తో చర్చకు తాను సిద్ధమన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి,దేశ సార్వభౌమత్వం గురించి మాట్లాడాలన్నారు.వ్యక్తులను బూతులు తిట్టడం.వ్యక్తులను నాపై పోటీ చేయాలనటం సరైనదికాదన్నారు. ఆయన స్థాయిని మించి మాట్లాడటం మంచిది కాదన్నారు..

## నిరుపేదలకు అండగా వైకాపా ప్రభుత్వం: కోనా రఘుపతి

బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:నిరుపేదలకు అన్ని విదాలుగా రాష్ట్ర ప్రభుత్వం కొండంతం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు ,వైఎస్ఆర్ షాదీ తోఫా పదకంలోఅర్హులైన లబ్ధిదారులకు త్రైమాసిక నగదు



పంపిణికార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్ వీక్షణా సమావేశం ద్వారా బటన్ నోక్కి ప్రారంభించారు.దీనిలో బాగంగా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రంజిత్‌బాష,శాసన సభ్యులు కో నా రఘుపతిచేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ,దివ్యాంగులు,భవన నిర్మాణ కార్మికుల అడపిల్లల వివాహాలకు అయ్యే ఖర్చు ను సామాజిక బాధ్యతగా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.బాపట్ల జిల్లాలో 284 నూతన వదువరులకు రూ.2.40 కోట్ల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అయిందన్నారు. పేద సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సిహెచ్‌కృష్ణ, జిల్లా సాంఘీక సంక్షేమ సాధికారత అధికారిణి రాజాదిబోరా,డిఆర్‌డిఏ అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో శోభాయాత్ర

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త : హిందూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన శోభయాత్రలో భాగంగా జరిగిన సభకు ముఖ్యఅతిధిగా తులసీ యోగేష్,ముఖ్యవక్తగా స్వతంత్ర భారత్ రమేష్,సభాధ్యక్షులు హిందూ చైతన్య వేదిక జిల్లా సహ సంయోజకులు చెరుకూరి శ్రీహరి,మరియు హిందూ చైతన్యవేదిక ప్రాంత అధ్యాయన టోల్ సదస్సు మున్నలూరి నాగేశ్వరరావు జిల్లా సంయోజకర్ కె.దుర్గాబాబు,ఎస్.వీరయ్యచౌదరి,భజరంగ్ రామకృష్ణ,రామ్మోహన్ సాయి రాధాకృష్ణ,తదితరులు పాల్గొని శివాజీ మహరాజ్ హిందూ సమాజం కోసం చేసిన కార్యక్రమాలను చేసిన పనులను



కొనియాడారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభయాత్ర బైక్ ర్యాలీ హిందూ హైస్కూల్ వెనుక పల్నాడు బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభమై కొరిటెపాడు పార్కులోని శివాజీ మహారాజ్ విగ్రహం వరకు కొనసాగింది.యాత్రలో శివాజీ సైనికులు హిందూ బంధువులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రూ.2,540 కోట్లు అక్రమార్జన చేసిన ఘనత ఎమ్మెల్యే కిలారిదే

### -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపణ

పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అండదండలతో ఎమ్మెల్యే కిలారి రూ.2,540కోట్లు అక్రమార్జన చేశారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. స్థానిక ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద మంగళవారం రాత్రి జగ(న్)త్+కిలా(రి)డిపై పొన్నూరు ప్రజా ఛార్జిషీట్ సభలో నరేంద్రకుమార్ మాట్లాడారు. ఒక్కసారి అవకాశం ఇస్తే జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గాన్ని ఏ విధంగా లూటీ చేశారో చూశారు కదా? అని ప్రశ్నించారు. 2019లో చేసిన




తప్పును నియోజకవర్గ ప్రజలు మళ్ళీ 2024లో చేయవద్దని, ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అక్రమార్జనను కళ్ళకు కట్టినట్లు ఎల్ఈడి స్క్రీన్‌పై వేసి చూపించారు.దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్లుగా సీఎం జగన్, ఎమ్మెల్యే కిలారి నిలిచారన్నారు. నియోజకవర్గంలో 25సంవత్సరాలు తాము అధికారంలో ఉన్నా,, లేకపోయినా ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత తమ కుటుంబానిదేనన్నారు. నియోజకవర్గంలో పచ్చని పొలాల్లో మైనింగ్ చేసి రూ.2.114కోట్లు అక్రమార్జన చేసిన ఘనత కిలారిదేనన్నారు. డ్వాక్రా అక్కచెల్లమ్మలకు రావాల్సిన రుణాలను కూడా బినామీ పేర్లతో రూ.100కోట్లు స్వాహా చేసిన ఘనత ఎమ్మెల్యే కిలారిదేనన్నారు. దేవుళ్ళను కూడా అడ్డుపెట్టుకొని దోచుకొన్న ఘనత ఎమ్మెల్యే కిలారికే దక్కుతుందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరైన పొన్నూరు నియోజకవర్గంలో ప్రశాంతత లేకుండా చేశారన్నారు. చేబ్రోలు మండలంలో దళితభూములు, ప్రభుత్వభూములు, అసైన్డ్ భూముల్లో క్వారీయింగ్ చేసి అక్రమార్జన చేశారన్నారు. ఎదురు తిరిగినవారిపై పోలీసులతో నోరు మూయించారన్నారు. తెల్లజొన్న, మొక్కజొన్న, వరి కొనుగోళ్ళలో అవినీతి జరిగిందని ఇప్పుడున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తే ఇంత వరకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. అంటే దీన్ని బట్టి ఎమ్మెల్యేలు చేసే అవినీతిలో కలెక్టర్లకు కూడా భాగస్వామ్యముందన్నారు. అధికారులు ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను కాపాడాల్సి వుండగా, వారే అవినీతిని, అక్రమాలను ప్రోత్సహిస్తుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. విద్యావంతులైన, ఆలోచనా పరులైన ప్రజలు ఆలోచించకపోతే రానున్న కాలంలో వైకాపా అక్రమాలకు అంతేలేకుండా పోతుందన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేసిన అవినీతిపై ధూళిపాళ్ళ నిప్పులు చెరిగారు.


## ఉమ్మారెడ్డి వెంకటరమణను కలిసిన లయన్స్‌క్లబ్ నాయకులు

పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణను లయన్స్ జిల్లా గవర్నర్ మేళం కృపానందం, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ సభ్యుడు కలపాల పరమేశ్వరరావులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీగా విజయం సాధించాలని కోరారు. తమ పూర్తి మద్దతు ఉంటుందని వెంకటరమణకు హామి ఇచ్చారు.



## ప్రజల అవసరాలు తీర్చేందుకే సచివాలయాలు : ఎమ్మెల్యే శివకుమార్

కొల్లిపర,పిబ్రవరి 20 ప్రభాతవార్త: ఎటువంటి అవినీతి లేదు..అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నాం..కోటి రూపాయలతో వెల్‌నెస్ సెంటర్..రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు ఖర్చు చేసాం..సంక్షేమం..అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆసక్తికర ప్రసంగం



చేసారు.మండల పరిధిలోని అన్నవరంలో నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయాన్ని స్థానిక నేతలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామ అవసరాలు..ప్రజలకు సంక్షేమం..అందించాలనే సంకల్పంతో సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం రూపొందించిందన్నారు.ఈ సచివాలయాల ఏర్పాటుతో అసలైన లబ్ధిదారులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సువర్ణపాలన అందిస్తునా న్నరన్నారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి,గ్రామ సర్పంచ్ తాతా శ్రీలక్ష్మి,ఎంపీడీఓ విష్ణుప్రసాద్,వైసీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి,ఎంపీటీసీ తుమాటి భీమారాణి,మాజీ సర్పంచ్‌లు బొమ్మి శ్రీనివాసరెడ్డి,తాతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉండండి..సంఘాన్ని బలోపేతం చేయండి

### -ఏపి ఆర్యవైశ్య సత్రాల కమిటీ సభ్యుడు సుబ్బరంగయ్య

కొల్లిపర,పిబ్రవరి 20 ప్రభాతవార్త: ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ ఐకమత్యంతో పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఏపి ఆర్యవైశ్య సత్రాల కమిటీ సభ్యుడు సుబ్బరంగయ్య స్పష్టం చేసారు.మండల కేంద్రం కొల్లిపర ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్బరంగయ్య మాట్లాడుతూ సంఘ సమస్యలు వస్తే అందరూ కూర్చుని



సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.అనంతరం కొల్లిపర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మునగాల రామలక్ష్మణరావు,కార్యదర్శిగా తాతా సతీష్‌కుమార్,కోశాధికారిగా తూనుగుంట్ల కిషోర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పరిశీలకులు మువ్వల శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమంలో సొనిశెట్టి సురేష్‌బాబు,ఆలపాటి పూర్ణచంద్రరావు,చుండూరు వెంకటరత్నం,సుగ్గల సురేష్‌కుమార్,మునగాల శివకోటేశ్వరరావు,మునగాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'పంట మార్పిడితో అధిక దిగుబడి'

కొల్లిపర,పిబ్రవరి 20 ప్రభాతవార్త: పంట మార్పిడి వలన దిగుబడులు పెరిగే అవకాశం ఉందని ఐసీఏఆర్,ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని దావులూరులో గొట్టిముక్కల శ్రీధర్ అనే రైతు సాగు చేసిన సజ్జ పంటలను శాస్త్రవేత_్తలు ,వ్యవ సాయాధికారులు పరిశీలించారు.ఐసీఏఆర్ మరియు



వ్యవసాయ సాంకేతక యాజమాన్య సంస్థ ఆద్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్తలు రైతులకు చిరుధాన్యాల పంటల సాగు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలకు రానున్న రోజుల్లో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు.ప్రధశాన శాస్త్రవేత్త పి.సుబ్బారాయుడు మాట్లాడుతూ పసుపు పంట తర్వాత వేసవి కాలంలో సజ్జ పంట సాగుకు మంచి అనుకూలంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఆత్మాపీడీ పి.రామాంజనేయులు,ఏడిఏ ఎన్.ఉషారాణి,ప్రకృతి వ్యవసాయం డీపీఎం రాజకుమారి,మండల వ్యవసాయాధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల సేవలు అభినందనీయం: అశోక్‌బాబు

అమృతలూరు, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త: వైయస్ఆర్‌సిపి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి వివక్షతకు తావులేకుండా వాలంటీర్లు ప్రజలకు సేవలందించడం అభినందనీయమని వేమూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు కొనియాడారు. మండలంలో ఉత్తమ సేవలందిస్తున్న వాలంటీర్లకు 4వ ఏడాది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. మండలంలో మొత్తం 237మంది వాలంటీర్లు సేవలందిస్తుండగా వీరిలో 5గురు రేవల్ల వెంకటేష్-అమృతలూరు, యస్.రేణుక-యలవర్రు, కరేటి ఈశ్వర్ రాజు-పెదపూడి, గండికోట గోపరాజు-తురుమెళ్ల, చుండూరు ఏమిమ-ప్యాపర్రు గ్రామ వాలంటీర్‌లకు సేవారత్న అవార్డులు ప్రధానం చేశారు. 227మంది వాలంటీర్‌లకు సేవా మిత్ర అవార్డులను అశోక్‌బాబు, ఎంపిపి నరేంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ కరోనా, ప్రకృతి విపత్తుల



సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వాలంటీర్లు ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి అండగా నిలిచారని తెలిపారు. ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ గతంలో పెన్షన్‌లు అందుకొండానికి వృద్ధులు, మహిళలు నానా ఇబ్బందులు పడేవారని, నేడు వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి 1వతేది ఉదయాన్ని పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలందరికి అందేలా కృషిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మూలా ్వరు లావణ్య, ఎంపిడిఓ కె.స్వరూపరాణి, ఎఓ కె.వాణి, ఎపిఎం రాంబాబు, సర్పంచ్ దేవరకొండ రాము, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, వైయస్ఆర్‌సిపి మండల కన్వీనర్ యలవర్తి సురేష్‌బాబు, వైయస్ఆర్‌సిపి నాయకులు బట్టు మోషే తదితరులు పాల్గొన్నారు.

# ధనుష్ కొత్త చిత్రం ఫస్ట్‌లుక్

మల్టీ టాలెంటెడ్ సూపర్‌స్టార్ ధనుష్, యాక్టర్‌గా తన 50వచిత్రానికి దరకత్వం వహిస్తునానరు. సందీప్ కిషన్‌తో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ధనుష్‌కు దర్శకుడిగా ఇది రెండోసినిమా..కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్రలో కన్పించనున్నారు.. ప్రాజెక్టు డి 50ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. మంగళవారం మేకర్ ఈ తమిళం, తెలుగు, హిందీ త్రిభాషా టైటిల్‌ను 'రాయన్'గా అనౌన్స్ చేశారు.. ధనుష్, సందీప్ కిషన్, కాళదాస్ జయరామ్‌లను అప్రాన్‌లతో ఉన్న రాయన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ విడుదలచేశారు.. ధనుష్ ఫుడ్ ట్రక్ ముందు నిలబడి ఉండగా, సందీప్ కిషన్ వాహనం లోపల , కాళిదాస్ దానిపై కూర్చున్నారు. వారు తమ



చేతుల్లో స్కేవర్లు, కత్తులతో కన్పించారు.. ధనుష్ అప్రాన్‌పై రక్తపు గుర్తులను గమనించవచ్చు... డ్రెస్సింగ్ వారు చెఫ్‌లను సూచిస్తుండగా, వారి ముఖాల్లోని ఎక్స్‌ప్రెషన్, వారి చేతుల్లోని ఆయుధాలు వారు కేవలం చెఫ్‌లు మాత్రమే కాదని సూచిస్తాయి. ఫస్ట్ క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న ఈసినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళీ తదితరులు నటిస్తునానరు.. ఈసినిమాను ఈ ఏడాద విడుదల చేస్తామని మేకర్స్

# 'బాబు నెం1 బుల్ షేట్ గయ్' టీజర్

బిగ్‌బాస్ ఫేం, యంగ్ టాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుపితకల్లపు హీరో, హీరోయిన్లుగా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బాబు నెం1. బుల్ ఫిట్ గయ్. డీడీ క్రియేషన్స్ బ్యానర్‌పై దండు దిలీప్ కుమార్‌రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథనయంలో బేబి నిర్మాత ఎస్‌కెఎన్, దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,



ఈసినిమా ట్రైలర్ చాలా బాగుందని నాకు నచ్చిందన్నారు. ఒకే ట్రైలర్‌లో విభిన్న ఎమోషన్స్‌ను చూపించటం బాగుందన్నారు. సినిమా చాలా మంచి పాజిటివ్ బజ్ ఉందన్నారు. అర్జున్ కళ్యాణ్‌లో ఎపుడూ ఫైర్‌తో ఉంటాడు. తనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చుతుందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు. ప్రముఖ నిర్మాత వివేక్ కూటిభొట్ల మాట్లాడుతూ, డీడీ క్రియేషన్స్ పెద్ద బ్యానర్ అన్నారు. అర్జున్ కళ్యాణజ చాలా కష్టపడి పనిచేసే తత్త్వం ఉన్న నటుడన్నారు.. ఆయన ఇంకా పెద్దసినిమాలు చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. కార్యక్రమంలో హీరో అర్జున్ కళ్యాణ్, హీరోయిన్ కుషిత కల్లపు, దర్శకుడు లక్ష్మణ వర్మ తదితరులు మాట్లాడారు.,

# 'ముఖ్య గమనిక' ప్రీరిలీజ్ వేడుక

విరాన్ ముత్తంశెట్టి హీరోగా, లావణ్య హీరోయిన్‌గా శివిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ , సాయికృష్ణ నిర్మాతలుగా కొత్త దర్శకుడు వేణు మురళీధర్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం ముఖ్యగమనిక... పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. హీరో విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలకానుంది.. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, విరాన్ తను, జిమ్‌ఫ్రెండ్స్ మని అనాననరు. చాలా మంచి వ్యక్తి



అన్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల అవుతుందని అందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు మురళీధర్, హీరోయిన్ లావణ్య, హీరో విరాన్ తదితరులు మాట్లాడారు.

# తమన్నా భాటియా.. ఫొటోషూట్ వైరల్ !

టెస్ట్ స్టోరీస్ 2 నుంచి ఎక్కువగా మాట్లాడిన జంట తమన్నా, విజయ్ వర్మ.. ఇపుడు ఈ జంట చిత్రాలు ఆకర్షిస్తున్నాయి.. ఇటీవల వీరు లండన్‌లో నూయ ఇయర్‌లో మోగించారు..స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. కాగా ఇటీవల మరీ నటి ఇన్‌స్టాగ్రామ్ అభిమానులక హాట్‌స్పాట్‌గా మారింది., ఎందుకంటే ఆమె ఫొటోలు, ముఖ్యంగా ఇటీవల ఫొటోషూట్ మంచి వైరల్ అవుతున్నాయి..




# లవ్, రొమాంటిక్ థ్రిల్లర్‌గా 'వాస్తవం'

మేఘశ్యాం, రేఖ నిరోషా హీరో హీరోయిన్లుగా అంజని సూట్ ఫిలిమ్స్ సంస్థపై ఆదిత్య ముద్గల్ నిర్మాతగా జీవన్ బండి దర్శకత్వంలో వస్తున్న చిత్రం వాస్తవం.. ఈ సినిమాకు పెద్దపల్లి రోహిత్ సంగీతం అందించారు. ఈసినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, ఇష్టంతో చాలా కష్టపడి చేశామన్నారు.. దర్శకుడు చెప్పిన కథ. తీసిన విధానం చాలా బాగుందనాననరు. హీరో ,



హీరోయిన్లు బాగా నటించారని అన్నారు. పిఆర్ సంగీతం అందించినట్టు తెలిపారు.. ఈసినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకుడుమాట్లాడుతూ, నిర్మాతకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. టీం అంతా చాలా బాగా కష్టపడిందన్నారు. ఈసినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రేఖ నిరోషా, హీరో మేఘశ్యాం తదతరులు మాట్లాడారు.



# ఆపరేషన్ వాలెంటైన్ ముచ్చట్లు

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా ఆపరేషన్ వలంటీర్లపై ఈ సమావేశం నిర్వహించనున్నారు. సల్మాన్‌ఖాన్, రామ్‌చరణ్ లాంచ్ చేసిన వరుణ్ తేజ్ బిగ్గెస్ట్ ఏరియల్ వార్ డ్రామా.. ఆపరేషన్ సక్సెస్ అని పేర్కొంది.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ బిగ్గెస్ట్ ఏరియల్ నాగ్ డ్రామా ఆపరేషన్ వాలెంటైన్స్ టీజర్, ఇతర ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది./



# 'సుందరం మాస్టర్' పెద్ద హిట్ కావాలి: సిద్ధు జొన్నలగడ్డ

ఆర్‌టీ టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాపలై మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్యశ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదల కానుందఇ.. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. సుందరం మాస్టార్ ట్రైలర్‌ను చూశానని, ఎంతో బాగుం




దన్నారు,. హర్ష చెముడు ఓ కమెడియన్ అని చెప్పటం నాకు నచ్చదు అని అన్నారు. అతను ఓ కామిక్ యాక్టర్ అని ఓ సపరేట్ కామెడీ టైమింగ్ ఉంటుందన్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్‌కు ఈ తొలి ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇవ్వాలన్నారు. ఈసినిమాను నిర్మించిన రవితేజాగారికి థాంక్స్ అన్నారు.. హర్ష చెముడు మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిగారు ఇచ్చిన సపోర్ట్‌ను మర్చిపోలేనని అనాననరు.. నాగచైతన్య పాటను, సాయిధరమ్‌తేజ్ టీజర్‌ను లాంచ్ చేశారని అన్నారు. కార్యక్రమంలో సుధీర్‌కుమార్, చిత్ర దర్శకుడు కళ్యాణ్ సంతోష్, నిర్మాత ఎస్‌కెఎన్, సాయి రాజేష్, సందీప్‌రాజ్, శ్రీచరణ్ పాకాల, రవికాంత్ పేరపు, రోషన్ కనకాల, ఎడిటర్ కార్తీక్, శరణ్ కొప్పిశెట్టి, ప్రశాంత్ కుమార్ నిమ్మల తదితరులు మాట్లాడారు.

# సాహసాల యాత్ర ఆగదిక...

చక చక మొదలిక... సాహసాల యాత్ర ఆగదికా.. ఇది ఆపరేషన్ రుద్రనేత్ర అని చారి 111 టీమ్ అంటోంది.. స్టైలిష్‌గా పిక్చరైజ్ చేసిన థీమ్‌సాంగ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇపుడు యూట్యూబ్‌లో ఆ సాంగ్ వైరల్ అవుతోంది.. వెన్నెల కిశోర్ హీరోగా నటంచిన సినిమా చారి 111



టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు.. ఇందులో సంయుక్తా విశ్వనాధన్ హీరోయిన్. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మించారు.. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి.. మార్చి 1న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా పూరి 111 థీమ్ సాంగ్ విడుదలచేశారు.

# చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే!



## • సుప్రీం కోర్టు సంచలన తీర్పు • మేయర్ ఎన్నికలో అక్రమాలపై సుదీర్ఘ విచారణ • రిటర్నింగ్ అధికారిపై ఆగ్రహం • బిజెపికి షాక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నిక చెల్లదని తీర్పులో పేర్కొంది. రిటర్నింగ్ అధికారి ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని తెలుస్తోందని తీవ్రంగా పేర్కొంది. రిటర్నింగ్ అధికారి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడంపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉండగా తాజాగా తీర్పులో అసలైన విజేతను ప్రకటించి సస్పెన్స్‌కు తెరవేసింది. ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ మేయర్‌గా ఎన్నికైనట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ సందర్భంగా సంచలనాత్మక తీర్పునిస్తూ ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించింది. సదరు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని పేర్కొంది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహారం సరిగా లేదని తప్పుపట్టింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగిన సంఖ్యా బలం అయిన 16 లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్యంగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మెజార్టీకి అవసరమైన కౌన్సిలర్ల బలం 20 ఉన్నప్పటికీ ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఎన్నికల అధికారి బ్యాలెట్ పేపర్లపై పెన్నుతో రాసి వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపణలుచేశాయి. ఈ నేపథ్యంలో ఆప్ సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తాజా తీర్పును వెల్లడించింది. విచారణ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తులను పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. ఈ బ్యాలెట్ పత్రాలను చూపి మసీహ్‌ను పలు ప్రశ్నలు వేసింది. ఎక్కడ పాడయిపోయాయో చెప్పాలనికోరింది. ఈ సందర్భంగా సిజెఐ మాట్లాడుతూ అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఆ అధికారి గీత గీశారు. అంటూ ఆయా పేపర్లను కోర్టులోని రెండు పక్షాలకు చెందిన న్యాయవాదులకు చూపారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వీడియో ఫుటేజీని వీక్షించారు.

మసీమ్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిజెఐ లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేసి మరీ చూశారు. ఈసందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం అవసరం లేదు. అంతా వేస్తే సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం అంటూ చమత్కరించారు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ చెలరేగిన చండీగఢ్ మేయర్ ఉదంతం ముగిసింది. రిటర్నింగ్ అధికారి చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై ఎక్స్ మార్కు పెట్టిన ఓట్లను చెల్లనివిగా పరిగణించడాన్ని తప్పుపట్టింది. ఆ ఓట్లను కూడా కలిపి లెక్కించి విజేతను ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసింది.



## మరాఠా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం!

**ముంబై, ఫిబ్రవరి 20:** మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమెదం తెలిపింది. మరాఠా సామాజిక వర్గానికి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీలో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించే బిల్లు-2024 అమలులోకి వస్తే.. దశాబ్దం తర్వాత సమీక్షించబడుతుంది. దీనికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే ప్రభుత్వానికిఅందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామజిక వర్గానికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే. ప్రభుత్వానికి అందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి సమచారాన్ని ఆ నివేదికలో పొందుపరిచింది.

మహారాష్ట్రం మొత్తం జనా భాలో సుమారు 28 శాతం మరాఠాలు ఉన్నా రని సీఎం ఎక్‌నాథ్ షిండే పేర్కొన్నారు. 'సుమారు 2.5 కోట్ల మంది మరాఠాలపై సర్వే జరిపించాం. మరాఠా రిజర్వేషన్ బిల్లు కోసమే నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశాం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును చట్టప్రకారం మరాఠా రిజర్వేషన్ కల్పిస్తాం' అని సీఎం ఎకనాథ్ షిండే స్పష్టం చేశారు.



## బెంగాల్ ప్రభుత్వానికి చుక్కెదురు..

### 'సందేశ్‌ఖాలీ'లో సువేందు పర్యటనకు కోర్టు ఓకే

**కోల్‌కతా, ఫిబ్రవరి 20:** 'సందేశ్‌ఖాలీ' వ్యవహారం పశ్చిమ బెంగాల్‌ను రాజకీయంగా కుదిపేస్తోంది. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు విపక్ష బిజెపి నేత సువేందు అధికారికి మంగళవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బిజెపి ఆరోపించిన సంగతి విదితమే. దాంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ పర్యటించేందుకు వెళ్తున్న రాజకీయ నేతలను పోలీసులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అక్కడకు వెళ్లేందుకు సువేందు అధికారి కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. కానీ మంగళవారం ఉదయం ఆయనతో పాటు, సిపిఎం నాయకురాలు బృందాకారత్‌కు ధమఖాలీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాంతో మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంట పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు లేకుండా ఘటనా ప్రాంతానికి వెళ్లొచ్చంటూ తాజాగా పర్మిషన్ లభించింది. సువేందుతో పాటు బిజెపి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులుగా సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులఅంశం పశ్చిమబెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు ఇక్కడి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఫిర్యాదులు చేయగా పోలీసు యంత్రాంగం కూడా టిఎంసి నేతకే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోయారు. ఇడి అధికారులపై దాడి కేసులో నిందితుడైన షేక్ షాజహాన్ ఇప్పటికే పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం సందేశ్‌ఖాలీ కేసును కోల్‌కతా హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారిస్తోంది.

### నకిలీ పత్రాలు సృష్టించిన నలుగురు

## బంగ్లాదేశీయుల అరెస్టు

### జైలుకు పంపించిన పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన వారినివిచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్‌ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి..

### జయలలిత ఆభరణాలు తీసుకెళ్లండి: బెంగళూరు కోర్టు

**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల్లో భాగమైన బంగారు, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని సివిల్ అండ్ సెషన్స్ కోర్టు తేదీలను నిర్ణయించింది. మార్చి 6,7 తేదీల్లో వచ్చి బంగారు, వజ్రాభరణాలను తీసుకెళ్లాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని తీసుకెళ్లడానికి 6 ట్రంకు పెట్టెలతో రావాలని సూచించింది. ఆ రెండు రోజుల్లో ఇతర కేసులను వాదించకూడదని కోర్టు నిర్ణయించింది. బంగారు ఆభరణాలను తీసుకెళ్లడానికి తాము ఒక అధికారిని నియమించామని, తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిసి ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆరు పెద్ద ట్రంకు పెట్టెలతో పాటు అవసరమైన సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, విడియోగ్రాఫర్స్‌తోరావాలని చెప్పారు. ఆ రోజుల్లో భద్రతకు స్థానిక పోలీసులను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయలలిత నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. వీటిలో 468 రకాల బంగారు, వజ్రాభరణాలు, 700 కిలోల వెండి వస్తువులు, 740 ఖరీదైన చెప్పులు, 11,344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టివి సెట్లు, 4 సిడి ప్లేయర్లు, ఒక విడియో కెమెరా, 24 టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్లు, 1,040 విడియోక్యాసెట్లు, 3 ఐరన్ లాకర్లు, రూ.1,93,202 నగదు ఉన్నాయి. జయలలితకు అక్రమాస్తుల కేసులో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్‌బిఐ లేదా ఎస్‌బిఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలిపింది. అయితే ఇంతలోనే జయ మరణించారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. మరోవైపు ఈ కేసు విచారణ కోసం కర్ణాటక ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించిన రూ.5 కోట్ల డిడిని కర్ణాటక ప్రభుత్వానికి తమిళనాడు ప్రభుత్వం ఇంతకు ముందే అందించదని అయితే ఆ మొత్తం ఇంకా కర్ణాటక ఖాజానాలో జమ కాలేదని చెప్పారు.



## అంతఃపుర కుట్ర..అధ్యక్షుడి హత్యలో భార్య హస్తం!



**హైతీ, ఫిబ్రవరి 20:** కరేబియన్ దేశం హైతీ మాజీ అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ హత్య కేసులో ఆయన సతీమణిపైనే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఆమెతో పాటు మాజీ ప్రధాని, హైతీ నేషనల్ పోలీస్ మాజీ చీఫ్‌పై అభియోగాలు మోపుతూ విచారణాధికారి నివేదిక విడుదల చేశారు. 2021లో మోయిస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన వ్యక్తిగత నివాసంలోనే హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. జొవెనెల్ సతీమణి మార్టిన్ మోయిస్, మాజీ ప్రధాని క్లాడె జోసెఫ్ ఈ హత్యకు సహకరించారని పేర్కొన్న అధికారులు, అప్పటి పోలీస్ చీఫ్ లియోన్ చార్లెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. హత్య, హత్యాయత్నం, అంతర్గత భద్రతకు వ్యతిరేకంగా కుట్ర వంటి అభియోగాలు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్నతస్థాయి వ్యక్తుల్ని నిందితులుగా చేర్చుతూ విడుదలైన ఈ నివేదికతో దేశం మరింత అస్థిరతలోకి జారిపోనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, న్యాయమూర్తి హోదాలో ఉన్న అధికారి ఈ కేసును విచారిస్తున్నారు. ఈ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోన్న ఐదో వ్యక్తి ఆయన. హత్యకు గురవుతామనే భయం, ఇతర కారణాలు చెప్పి, మిగతా నలుగురు అధికారులు విచారణ మధ్యలోనే వైదొలగడం విశేషం. 2021లో హైతీ అధ్యక్షుడిగా ఉన్న జొవెనెల్ మోయిస్ (53) హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కాల్చి చంపారు. అధ్యక్షుడి ప్రైవేట్ నివాసంలోనే ఈ ఘటన చోటు చేసుకోగా, ఆయన సతీమణి మార్టిన్ మోయిస్ తీవ్రంగా గాయపడ్డారు. 'సాయుధ కమాండో గ్రూపు' సభ్యులే అందుకు కారణమని అప్పటి ప్రధాని జోసెఫ్ ఆరోపించారు. కరీబియన్ దేశాల్లో ఒకటైన హైతీ దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తోంది. అక్కడ రాజకీయ అస్థిరత, సాయుధ ముఠాల దాడులు సర్వసాధారణం.

## ఉక్రెయిన్‌కు పారిపోయిన రష్యా పైలట్ హత్య!



**మాస్కో, ఫిబ్రవరి 20:** రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓపైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 13న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశాడు. పోలీసులు గాలింపు చేపట్టగా, దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయుఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక, గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి.

2018లో రష్యా గూఢచారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యుకెలో ఉండగా, ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకోపై కూడా పొలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.

## రాహుల్ గాంధీకి అసోం సిఐడి సమన్లు!

**గువహటి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అసోం సిఐడి త్వరలో సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' గత నెల గువహటిలోకి ప్రవేశించిన వేళ పార్టీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. దీనిపై రాహుల్‌ను సిఐడి విచారించనుంది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో రాహుల్‌తో పాటు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, జితేంద్ర సింగ్, జైరాం రమేశ్, శ్రీనివాస్ బివి, కన్హయ్య కుమార్, గౌరవ్ గొగొయ్, భూపేన్ కుమార్ బోరా, దేబబ్రత సైకియా పేర్లు కూడా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి పలువురు నేతలకు ఇప్పటికే సమన్లు జారీఅయ్యాయి. ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దార్‌తో పాటు మరో పార్టీ నేతకు అస్సాం పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 23న ఉదయం 11.30 గంటలకు గువహటి నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామన్ కుమార్ శర్మను అధికారులు ప్రశ్నించనున్నారు. కాగా జనవరి 23న రాహుల్ యాత్ర తొలుత గువహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో దీనికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి, బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. కార్యకర్తలను రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. ఈ కేసును ఇటీవల సిఐడికి బదిలీ చేశారు.

## 'నారీశక్తి' ఇంతేనా?

### కేంద్రానికి 'సుప్రీం' చురకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మహిళా సాధికారికత గురించి మాట్లాడే మీరు ఇక్కడ చూపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ అధికారిణులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి లభించకపోవడంతో ప్రియాంక త్యాగి అనే అధికారిణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. మాట్లాడితే నారీశక్తి, నారీశక్తి అంటారు. దానిని ఇక్కడ చూపించండి. ఆర్మీ, నేవీలో సాధ్యమైనప్పుడు కోస్ట్‌గార్డ్‌లో ఎందుకు వివక్ష మీరు ఎందుకు పితృస్వామ్య విధానం కలిగి ఉన్నారు? కోస్ట్‌గార్డ్ పట్ల ఎందుకు ఉదాసీన వైఖరి. ఈ విషయంలో మీరు అగాధంలో ఉన్నారు. మహిళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే అని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్రివిధ దళాల్లో మహిళలకు శాశ్వత కమిషన్ల ఏర్పాటుపై ఈ న్యాయస్థానం తీర్పులిచ్చినా ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉన్నారా? అని ప్రశ్నించింది. అధికారిణులకు 10 శాతం శాశ్వత కమిషన్ మంజూరు చేయవచ్చని కేంద్ర తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జీత్ బెనర్జీ చెప్పారు. దీంతో 10 శాతమే ఎందుకు మహిళలంటే ఏమైనా తక్కువా? అని ధర్మాసనం ప్రశ్నించింది. నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఉన్నప్పుడు కోస్ట్‌గార్డ్ అలా ఎందుకు చేయడం లేదని నిలదీసింది. మహిళలకు శాశ్వత కమిషన్‌పై పితృస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నారని మండిపడింది. అలాగే, స్త్రీ పురుష సమానత్వం ఉన్న విధానాన్ని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మహిళలు సరిహద్దులను కాపాడుకోగలిగితే తీర ప్రాంతాలనుకూడా రక్షించుకోగలరని పేర్కొంది. ఆర్మీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను మంజూరు చేయాలని 2020లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. శారీరక పరిమితులు, సామాజిక నిబంధనలు అనే ప్రభుత్వ వాదనను ఇది తిరస్కరించింది. ఇది సమానత్వ భావనకు విరుద్ధమని, లింగ సమానత్వాన్ని దెబ్బతీసిందని పేర్కొంది.




## అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్‌కు బెయిల్



**లక్నో, ఫిబ్రవరి 20:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయయాత్రలో భాగంగా యుపిలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్, కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే బిజెపి ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది' అని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యుపికి చెందిన బిజెపి నేత విజయ్ మిశ్రా అదే యేడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీచేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా, కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## హరియానా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

### ఫిబ్రవరి 22న చర్చ



**చండీగఢ్,ఫిబ్రవరి 20:** హరియా అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియన్‌చంద్ గుప్తా అంగీకరించారు. హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవ ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం బిజెపి,జనతా పార్టీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం మనోహర్ ఖట్టర్ గతంలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సేషన్‌లో తన ప్రభుత్వం పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టాలని సవాల్ విసిరాడు. 90మంది సభ్యుల సభలో బిజెపి 41మంది ఎమ్మెల్యేలు ఉండగా, జననాయక్ జనతాపార్టీకి 10 మంది ఉన్నారు. ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్‌కి ఒకరు ఉన్నారు.

## అఖిలేష్ పార్టీని వీడిన ప్రసాద్ మౌర్య

**లక్నో,ఫిబ్రవరి20:** లోక్‌సభ ఎన్నికలకు ముందు స్వామి ప్రసాద్ మౌర్యయ సమాజ్‌వాదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామ చేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. ఆయన పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కురాసిన లేఖలో 'మీతో కలసి పనిచేసే అవకాశం వచ్చింది. కానీ నేను జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసి అనంతరం నాతోచర్చలుజరపడానికి పార్టీ ప్రయత్నించలేదు.

పెద్దలు నాపై వివక్ష చూపిస్తున్నారు. అందుకే నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నాను' అంటూ రాసిన లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# వైభవంగా అంతర్వేది కళ్యాణం, రథోత్సవం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పురాతన దేవాలయాల్లో ప్రసిద్ధి గాంచిన అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది. సాగర సంగమం చెంతన అలా వైకుంఠం దిగి వచ్చిందా అనే విధంగా కల్యాణోత్సవానికి చేసిన ఏర్పాట్లతో భక్తజనం పులకరించింది. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదికపై ఉంచి నిర్వహించిన వేడుకను అశేషంగా తరలివచ్చిన భక్తుల గోవింద నామ స్మరణలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య రంగురంగుల సుగంధ భరిత పుష్పాలతో శోభాయమానంగా విద్యుత్ దీప కాంతులు మధ్య లక్ష్మీ నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. రాత్రి 10 గంటలకు ఎదురు సన్నాహాలతో ప్రారంభమై కాగా పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరుకు చెందిన రాజా కలిదిండి కుమార రామ గోపాల్ రాజా బహుదూర్ స్వామి వారి తరుపున, అర్చక స్వాములు అమ్మవారి తరుపున వివాహ కర్తలుగా వ్యవహరించారు. అర్ధరాత్రి 12 గంటల 29 నిమిషాలకు ఆరుద్ర నక్షత్ర యుక్త వృశ్చిక లగ్న పుష్కరాశిలో కల్యాణోత్సవం వైష్ణవ సాంప్రదాయ ప్రకారం పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ రకాల ఆభరణాలను అలంకరించారు. ఆనవాయితీ ప్రకారం టిటిడి, అన్నవరం దేవస్థానంల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాద్, పొన్నాడ సతీష్, కొండేటి చిట్టిబాబు, కలెక్టర్ హిమాన్ శుక్లా, ఎస్పి ఎస్ శ్రీధర్ ఇతర అధికార యంత్రాంగం కళ్యాణోత్స వంకి హాజరయ్యారు. అలాగే ఈ కళ్యాణో త్సవంలో మరో విశేషమైన రథోత్సవం మంగళవారం అంతర్వేదిలో ఘనంగా నిర్వహిం చారు. నూతన దంపతులుగా మూర్తీభవించిన స్వామి అమ్మవార్లను రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం పాటిస్తున్న సిఎం జగన్

## - పార్టీ గెలుపుకోసం అందరూ కృషిచేయాలి
## - రాష్ట్ర అభివృద్ధి కోసమే కేంద్రంతో సత్సంబంధాలు
## - ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో సిఎం జగన్ సామాజిక న్యాయం పాటిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సిఎం జగన్ ఈ నాలుగు సంవత్సరాల ఏడునెలల పాలనలో అన్ని పథకాలు, అన్నిరంగాల్లో సామాజిక న్యాయాన్ని పాటించి అన్నివర్గాలకు మేలుచేశారని అన్నారు. సామాజిక సమతుల్యత పాటిస్తూ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడ పార్టీ సమతుల్యత పాటిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే రేపల్లె నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా ఈపూరి గణేష్, వేమూరు పార్టీ సమన్వయకర్తగా వరుకూటి అశోక్‌బాబును జగన్ నియమించారని తెలిపారు. వేమూరు నియోజక వర్గం వరుకూటి అశోక్‌బాబు నేతృత్వంలో చుండూరు, భట్టిప్రోలు, అమృతలూరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా వైకాపా కేంద్ర కార్యాలయానికి వచ్చి పార్టీలోచేరారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే రేపల్లె పార్టీ సమన్వయకర్త ఈపూరి గణేష్ నేతృత్వంలో రేపల్లె, నిజాంపట్నం, చెరుకుపల్లి, నగరం మండలాలకు చెందిన టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు వైకాపాలో చేరారు. వీరందరిని విజయసాయిరెడ్డి, బాపట్ల జిల్లా వైకాపా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ రెండు ని యో జక వర్గాల నుం చి పార్టీలో చేరికలు వేర్వేరుగాజరిగాయి. ఈసందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లాడారు.. వరికూటి అశోక్‌బాబు మంచి వ్యక్తి అని, ఆయన్ని వేమూరు నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గతంలో వైకాపాను ఏవిధంగా గెలిపించారో, అదేస్ఫూర్తితో అశోక్ బాబును గెలిపిస్తే, మీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన న్యాయం చేస్తారని అన్నారు. గతంలో చుండూరు వచ్చినపుడు డ్రైనేజీ రోడ్డు మరమ్మతుల కోసం నా ఎంపీ లాడ్స్ నిధులు ఇచ్చానని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ సామాజిక వర్గంలో వర్గ విభేదాలు సృష్టించేందుకు చూస్తున్నారన్నారు.

# ఆకలి అనే పదం వినబడకూడదనే అన్న క్యాంటీన్లు ఏర్పాటు

## ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

### - కుప్పంలో నిజం గెలవాలి కార్యక్రమం.. మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం !!



గుడుపల్లె మండలం యామనూరులో బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ఆకలి అనే పదం వినబడకూడదనే గతంలో సిఎంగా చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించారని జగన్ సర్కార్ ఇబ్బందులు పెట్టినా నేడు రాష్ట్రంలో 150 చోట్ల అన్న క్యాంటీన్లను తెదేపా కార్యకర్తలు నిర్వహిస్తున్నట్లు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి మంగళవారం గుడుపల్లె మండలం కొడతనపల్లికి చెందిన వెంకటేష్,యామిగానిపల్లికి చెందిన శ్రీనివాసులు కుటుంబాలను పరామర్శించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించిన అనంతరం ఒక్కో కుటుంబానికి మూడు లక్షల వంతున చెక్కులను అందించారు. అంతకుముందు గుడుపల్లెలో అన్న క్యా ంటీన్‌ను ఆమె ప్రారంభించి ప్రసంగించారు. 2018లో రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబునాయుడు 364అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశారని అక్కడ రోజుకు 2.25లక్షల మంది భోజనం చేసేవారన్నారు. ఒక్క ఏడాదిలో అన్న క్యాంటీన్లతో 7.50కోట్ల మంది తమ ఆకలి తీర్చుకున్నారన్నారు. అన్న క్యాంటీన్ల వంటి గొప్ప కార్యక్రమును గతంలో ఏ ప్రభుత్వమూ నిర్వహించలేదన్నారు. జగన్ సర్కార్ వచ్చాక అన్నర క్యాంటీన్లను కూల్చడం, నిలిపేయడం జరిగిందన్నారు. మంగళగిరిలో నారా లోకేష్ నాలుగు అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నారన్నారు. కుప్పం కుటుంబ సభ్యుల ఆకలి తీర్చాలని కొత్తగా మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కుప్పం ప్రజలు చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకం, విశ్వాసం, అభిమానాన్ని తమ కుటుంబం మరచిపోదన్నారు. కుప్పంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా చంద్రబాబుతోనే కుప్పం ప్రజలు నిలుస్తున్నారన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్న 53 రోజుల పాటు కుప్పంలో నిరాహార, మౌన దీక్షలు చేపట్టారన్నారు. ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొని ముందుకెళ్లారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబే సరైన వ్యక్తి అన్నారు. అనంతరం నారా భువనేశ్వరి స్థానిక మల్లప్ప కొండ ఆలయంను సందర్శించారు. రాత్రి కుప్పంలోని హెబ్రోన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యస్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. కాగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటన సందర్భంగా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. నారా భువనేశ్వరిని చూసేందుకు జనం రోడ్ల వెంబడి ఎదురుచూశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత న్నం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, మండల టిడిపి అధ్యక్షుడు బాబునాయుడు, బేటప్పనాయుడు,హేమాంబరగౌడు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న కాకినాడ కమీషనర్, టిపిఆర్వో

## - తగినచర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల ప్రధానాధికారికి షరీఫ్ లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ మునిసిపల్ కమీషనర్ నాగ నరసింహారావు, టిపిఆర్వో నూనె కృష్ణ మోహన్‌లు అధికార పార్టీ తొత్తులుగా మారి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ టిడిపి సీనియర్ నేత, 'మండలి' మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మంగళవారం లేఖ రాశారు. వీరి వ్యవహారశైలిపై కాకినాడ సిటీ టిడిపి కోఆర్డినేటర్ తుమ్మల రమేష్ జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.. కాకినాడలోని రాజీవ్ గృహకల్ప జీప్లస్2 బిల్డింగు పరిసరాల్లోని 83,92 పోలింగ్ బూత్‌ల్లో నమోదు చేసుకున్న 10వేల ఓట్లలో ఎవరి ఓటు ఏ పోలింగ్‌బూత్‌లో ఉందో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.. ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్‌బూత్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అనేకమార్లు వినతులు చేసినా పట్టించుకోలేదన్నారు.. ఒకే కుటుంబంలోని ఓటర్లను జంబుల్ చేసి ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారం చేశారని షరీఫ్ పేర్కొన్నారు. కాకినాడ వైకాపా ఎమ్మెల్యే ఆదేశాలతో నాగ నరసింహారావు అధికారపార్టీకి అనుకూలంగా పనిచేస్తూ ఓటర్లను జంబుల్ చేయించారని, దీంతో తమ ఓట్లు ఎక్కడున్నాయో కనుక్కోలేక ఓటర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న నాగనరసింహారావు, నూనె కృష్ణమోహన్‌లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ఆదేశాలతో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారని, ఇలాంటి సమావేశాలు జరపకుండా కాకినాడ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నట్టు తెలిపారు. ప్రతిపక్షాలపై వివక్ష చూపుతూ, అధికారపార్టీకి తొత్తులుగా మారిన వీరిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ షరీఫ్ రాష్ట్ర ఎన్నికల అధికారికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# సంస్కరణలతో సఫలీకృతం చేద్దాం, ధూర్జటి కళాప్రాంగణం మార్పు

## శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని పండగను అందరి సహకారంతో సమన్వయంతో, సంస్కరణలతో సఫలీకృతం చేయటానికి ప్రణాళిక రూపొందించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం దేవస్థానం సమావేశం హాలులో అధికారులు మీడియాతో భేటి అయ్యారు.ఈ సందర్భంగా ఇఓ నాగేశ్వరరావు ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను వివరించారు.గతానుభవాలతో ఇక్కడ ఎంతో కాలంగా పని చేసిన సిబ్బంది సూచనలతో సంస్కరణలకు అవకాశం కల్పించామన్నారు.ఈ ఏడాది శివరాత్రికి తాను, ఇఇ,డెప్యూటీ ఇఓ, పోలీసు శాఖ అధికారులు అందరూ కొత్తవారే అని వివరించారు.ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో చర్చించమన్నారు. ఆయన పలు సూచనలు చేసారన్నారు. తాము కొత్త అయినా రెండు నెలలుగా ఇక్కడ శివరాత్రి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. ఇక తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఎవరెవరు ఏ బాధ్యతలు నిర్వర్తించాలనే అంశాన్ని చర్చించుకొని బాధ్యతల్ని అప్పగించామన్నారు. ముఖ్యంగా శివరాత్రి పండగలో ఒకే ఒక రోజు ఆలయం లోపల మిగిలిన 12 రోజులు పట్టణంలో ఉత్సవాలకే ప్రాధాన్యత అని వివరించారు.ఈమేరకు భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.గతానుభవాలతో కొన్ని సంస్కరణలు చేపట్టామన్నారు. తాము తీసుకున్న నిర్ణయాలు మొదట కొత్తగా ఉన్నా అవి అమలుజరిగిన తరువాత సత్ఫలితాలు తెలుస్తాయన్నారు.

**ధూర్జటి కళాప్రాంగణం మార్పు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని స్థానికంగా ఉన్న సిబ్బంది వివరించారన్నారు.అయితే కొన్ని సంవత్సరాలుగా ఆలయ ప్రవేశ మూడవ గేటు పక్కన 'ధూర్జటి కళాప్రాంగణాన్ని' ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అయితే ఈ ఏడాది భక్తులందరూ పాల్గొనేటట్లు కార్యక్రమాలను తిలకించేటట్లు రాజగోపురం దిగువన దిగువ సన్నిధి వీధి పక్కనే 'ధూర్జటి కళాప్రాంగణాన్ని' ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఇక గతంలో ధూర్జటి కళాప్రాంగణం నిర్వహించే చోటును విఐపిల వాహనాలు పార్కింగ్‌కు కేటాయించామన్నారు. వారు మూడవ గేటు నుంచి ప్రవేశించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ నాగేశ్వరరావు వివరించారు.ప్రోటోకాల్, వివిఐపిలనుమాత్రం నాల్గవగేటు నుంచి దక్షిణ గోపురం ద్వారా అనుమతిస్తామన్నారు. కాగా క్యూలైన్లు పకడ్బందిగా ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.

**మంచి నిర్ణయాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అధికారులు కొత్త అయినా మంచి నిర్ణయాల వైపు అడుగులు వేసారని చెప్పవచ్చు. ముఖ్యంగా ధూర్జటి కళాప్రాంగణాన్ని మార్చటంతో భక్తులు అత్యధిక శాతం కార్యక్రమాలను వీక్షించే అవకాశం ఉంటుంది. అలాగే మరో కీలక నిర్ణయం స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులు బయటకు రావటానికి గతంలో దక్షిణ గోపురం నుంచి ఏర్పాటు చేయటంతో వచ్చే వారు పోయే వారు. విఐపిల హంగామాతో గందరగోళంగా ఉండేది ఈ సారి దర్శనం చేసుకున్న వారు బయటకు రావటానికి భక్తకన్నప్ప కొండ సమీపంలోని ఆలయం గోడపైనుంచికిందకు ప్రత్యేక మెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వారు రంగుల గోపురం నుంచి పట్టణంలోకి రావాల్సి ఉంటుంది. ఇది కార్యక్రమాలు విజయంలో ఎంతో కీలకమైన నిర్ణయం. ఈవిలేకరుల సమావేశంలో ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు, ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ ఏకాంబరం,ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,సూపరింటెండెంట్ శ్రీహరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్



వసతిగృహ సంక్షేమ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** సాంఘీకసంక్షేమ, బి.సి సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ 10వతరగతి, ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్దులు రానున్న పబ్లిక్‌పరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణతసాధించేలా అధికారులు కృషిచేయాలని ఎన్‌టిఆర్ జిలాకలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శ్రీపింగళి వెంకయ్య సమావేశమందిరంలో బిసి సంక్షేమ, సాంఘీకసంక్షేమశాఖ అధికారులు, వసతి గృహసంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు విద్యార్దులను పూర్తిస్థాయిలో సన్నద్దం చేయాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్దులపై ప్రత్యేక శ్రద్దచూపాలని, అవసరమైతే సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేకంగా ట్యూషన్‌లు పెట్టాలని ఆదేశించారు. విద్యార్దులు మంచి మార్కులు సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# 'పెళ్లికానుక' పేరుతో జగన్‌రెడ్డి ఎన్నికల స్టంట్

## - ప్రచార ఆర్భాటం తప్ప... పేదింటి ఆడబిడ్డలకు భరోసానివ్వని దుస్థితి
## - తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శ



**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి చెప్పేది కొండంత-చేసేది గోరింత అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఐదేళ్లుగా పెళ్లికానుక పథకానికి తిలోదకాలు ఇచ్చి, ఎన్నికల వేళ బటన్ నొక్కుడుతో హడావుడి చేయటం మహిళలను మోసం చేయటమే అని దుయ్యబట్టారు.. మహిళా సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన 22 పథకాలను దర్దుచేసి పెళ్లికానుక అనటం సిగ్గుచేటన్నారు.. తల్లికీ, చెల్లికీ న్యాయంచేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలకు న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లి. కుటుంబానికి భారం కాకూడదని తమ పార్టీ అధినేత చంద్రబాబు పెళ్లికానుక పథకం తీసుకొస్తే, జగన్‌రెడ్డి తూట్లు పొడిచారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే సుమారు 80 వేల మందికి పెళ్లికానుకలు ఇస్తే, జగన్‌రెడ్డి ఇచ్చానని చెబుతోంది కేవలం 35వేల మందికే, మాటలు కోటలు దాటించి, చేతలు గడప దాటకపోవటాన్ని మోసకారి సంక్షేమం అనక ఏమంటారు? అని నిలదీశారు.. తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్హత నిబంధన లేకుండా పెళ్లికానుక అమలు చేస్తే, జగన్‌రెడ్డి నిబంధన పెట్టి పేదలకు పథకం దూరం చేయటం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు.. పైగా తన ఫొటో పిచ్చి, ప్రకటనల పిచ్చికి కోట్లకు కోట్లు ప్రజాధనం మంచినీళ్ల ప్రాయంగా దుర్వినియోగం చేసే హక్కు మీకు ఎవరిచ్చారు? అంటూ పేర్కొన్నారు.

ప్రజల సొమ్ముతో ప్రకటనలు ఇస్తూ, గత ప్రభుత్వంపై విమర్శలు చేయటం దుర్మార్గం అని అన్నారు. పైగా గతంలో బటన్ నొక్కిన డబ్బులే ఇంకా పూర్తిగా జమకాలేదన్నారు.. ఇపుడు వేస్తున్న డబ్బులు ఎప్పటికి జమ అవుతాయో కూడ తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.

# తిరుపతిని ఎపి రాజధానిగా చేయాలి

## మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్



**హైదరాబాద్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తిరుపతిని చేయాలని మాజీ కేంద్రమంత్రి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతా మోహన్ డిమాండ్ చేశారు. తిరుపతి రాజధాని అవుతుందని మూడొందల ఏళ్లనాడే బ్రహ్మంగారు చెప్పారని అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆధ్వానప్రదేశ్‌గా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని డబ్బులేకుండా ఏపని కావడం లేదన్నారు. వైసిపి విధానం వల్ల రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందన్నారు. కావున అందరికీ ఆమోదయోగ్యమైన తిరుపతిని రాజధానిగా చేస్తే బాగుంటుందన్నారు. అక్కడ విమానాశ్రయం, యూనివర్సిటీలు సైతం ఉన్నాయన్నారు. రాయలసీమ ప్రజలు తమకు రాళ్లు కాదని రాజధాని కావాలని అంటున్నారని చంద్రబాబు కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తే జగన్ అవినీతిని పెంచి ప్రోత్సహిస్తున్నాడని విమర్శించారు. ఏపీ ప్రజలు కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారని 130 స్థానాలు 20ఎంపీ సీట్లు గెలవడం ఖాయమన్నారు. ప్రజాబ్యాలెట్ పెట్టినా తిరుపతి రాజధాని కావాలని కోరుతున్నారని స్వామి కార్యం ..స్వకార్యం చేసుకోవచ్చుననే భావన ప్రజల్లో ఉందని దాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. చంద్రబాబుకు తిరుపతి కావాలా ..అమరావతి కావాలా..జగన్ విశాఖ కావాలా ..తిరుపతి కావాలా తేల్చుకోవాలన్నారు. త్వరతో తిరుపతి రాజధాని కోసం ప్రజా ఉద్యమం చేయబోతున్నట్లు చింతామోహన్ పేర్కొన్నారు.

# వేదోక్తంగా సూర్యారాధన పూజలు



లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మిథున్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 20, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా వేదోక్తంగా సూర్యారాధనను అర్చకులు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠిస్తూ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదం వితరణ చేశారు.

**-దుర్గమ్మకు 5 వెండిగిన్నెల కానుక:** దుర్గమ్మకు మంగళవారం కోదాడకు చెందిన నీల సత్యనారాయణ, అరుణ దేవి లతో పాటు వారి కుటుంబసభ్యులు 2903 గ్రాముల బరువైన 5 వెండి గిన్నెల నివేదన పాత్రలను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందించారు. ఆ దాతలకు దుర్గమ్మ దర్శనం కలిగించిన తరువారత ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో లోక్‌సభప్యానల్ స్పీకర్:** దుర్గమ్మను మంగళవారం లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఏపి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ జంకె వెంకట్‌రెడ్డి దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తదుపరి ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# దేశంలో తొలిసారిగా ఇఎంజిఎస్ ఎడ్యుకేషన్ ఫెయిర్



**విజయవాడ, జనవరి 20, ప్రభాత'వార్త' :** భారతీయ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలనందించే లక్ష్యంతో స్టడీ ఇన్ మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్ ను ఎడ్యుకేషన్ మలేషియా గ్లోబల్ సర్వీసెస్ (ఈఎంజిఎస్) నేతృత్వంలో విజయవాడ నోవాటెల్‌లో మంగళవారం జరిగింది. ఈ సదస్సుకు మలేషియాకు చెందిన పలు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పాల్గొని తమ విశిష్టతలను వివరించారు. ఆయా విద్యా సంస్థలందించే కోర్సులు, అందుబాటులో వున్న స్కాలర్‌షిప్పులు, కెరీర్ అవకాశాల గురించి తెలిపారు. ఆసక్తి వున్న విద్యార్థులకు తక్షణ ఆఫర్ లెటర్లందించారు.

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రారెడ్డి, ఎపిఎస్సిఎస్టి అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్‌వి ఉషా రాజ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ భారత మలేషియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలున్నాయని, ఈ అవకాశాన్ని మన భారతీయ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలి

## - రాజమండ్రి రూరల్ , అనపర్తి, రాజమండ్రి సిటీ, రాజానగరం జనసేన ఇన్చార్జిలతో సమీక్షలు : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని రాజమండ్రి రూరల్, అనపర్తి, రాజమండ్రి సిటీ, రాజానగరం జనసేన ఇన్చార్జిలతో నిర్వహించిన సమీక్షలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి షెల్టన్ హోటల్‌లో సోమవారం రాత్రి బసచేసిన పవన్ కళ్యాణ్ ఏవీ అప్పారావు రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయానికి మద్యాహ్నం 12 గంటలకు పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజానగరం జనసేన ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, అనపర్తి జనసేన ఇంచార్జ్ మల్లిడి శ్రీనివాస్ , రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై.శ్రీను తదితరులు పవన్‌కు స్వాగతం పలికారు. జనసేన తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, రాజానగరం, అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాల జనసేన ఇన్చార్జిలతో ముఖ్య నాయకులతో పవన్ కళ్యాణ్ ఎన్నికల వ్యూహం, టిడిపి జనసేన సమన్వయం వంటి అంశాలపై నియోజక వర్గాలుగా సమీక్షించారు.

ఒక్కో నియోజకవర్గం నుంచి ఇంచార్జితో పాటు 15 మంది ముఖ్య నాయకులను సమావేశానికి ఆహ్వానించారు.

పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో జన సైనికులు పార్టీ నాయకులు జిల్లాలోని వివిధ వర్గాల జనసేన ఇన్చార్జిలు తరలివచ్చారు. ముందుగా షెల్టన్ హోటల్‌లో పవన్ కళ్యాణ్ ముఖ్య నేతలతో విడివిడిగా చర్చలు జరిపారు.

# బిజెపితో టిడిపి పొత్తు రెండు మూడు రోజుల్లో తేలుతుంది : జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పొత్తు రెండుమూడు రోజుల్లో తేలనుందని, టిడిపి అభ్యర్థుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలో మంగళవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే పెద్ద వడుగూరు యాడికి మండలాల్లో చైతన్య యాత్రను పూర్తి చేసిన విషయం తెలిసింది. పెద్దపప్పూరు మండలంలో ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మీడియాతో జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అభ్యర్థుల లిస్ట్ అంతా రెడీగా ఉంది. బిజెపితో రెండు, మూడు రోజుల్లో పొత్తు ఖరారు అయ్యే అవకాశం ఉండడం వల్ల లిస్ట్ కొంత ఆలస్యమవుతుందన్నారు. ఇంకా వైసీపీలోనే టికెట్లు కన్ఫార్మ్ కాలేదు. అక్కడి నుంచి ఇక్కడికి ఇక్కడి నుంచి అక్కడికి మారుస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు. టికెట్ వస్తే చాలు గెలుచిపోతాం అన్న భ్రమలో చాలా మంది టిడిపి నాయకులు ఉన్నారు అని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోటోగ్రాఫర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా.. మీడియాకే రక్షణ లేదు. మామూలు వ్యక్తులు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. మీడియాపై ఎవరో నాయకులే చేయించిన దాడి ఇది. ఫ్యాక్షనిస్టులు కూడా అలా కొట్టారు. అంత దారుణంగా కొట్టారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జేసి ఫ్యామిలీకి ఒక ఎంపి, ఒక ఎమ్మెల్యే టికెట్ కావాలని అడిగాం మాకు ఒక్క టికెట్ ఇచ్చానా, పార్టీ కోసం పని చేస్తాం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ..

సిద్ధం సభలో ఎక్కడ సీఎం జగన్ తను చేసిన పనులు ఏమి చెప్పుకోలేదు. సీఎం జగన్ బటన్ నొక్కడం తప్ప ఏమిచేయలేదు. గెలిచే వారికే టిడిపి టికెట్ ఇస్తుంది.

టిడిపి అధిష్టానానికి మాపై నమ్మకం ఉంటే టికెట్లు ఇస్తుంది అన్నారు. నాకు సీటు ఇవ్వకపోయినా పర్వాలేదు. కానీ మా కుటుంబంలో ఎవరో ఒకరైతే కచ్చితంగాపోటీలో ఉంటారు జేసి అస్మిత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

# సాంకేతిక రంగంలో భారత దేశం ముందంజలో ఉంది : ప్రధాని మోడీ

## ఐఐటి, ఐసర్ జాతికి అంకితం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** సాంకేతిక రంగంలో భారత దేశం దూసుకు పోతుందని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తిరుపతి ఐఐటి, ఐసర్ సంస్థలను జాతికి అంకితం చేస్తూ ప్రకటించారు. 2015లో కేంద్ర ప్రభుత్వం తిరుపతి పుణ్యక్షేత్రం పేరుతో ఐఐటి, ఐసర్‌లను మంజూరు చేసి అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో 540 ఎకరాల భూమిలో భూమి పూజలు జరిపారు. సుమారు 4 సంవత్సరాల పాటు తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాల ఆవరణలో నిర్వహించారు. క్లాసులు,హాస్టళ్ళను వేర్వేరుగా నిర్వహించారు.అయితే కేంద్ర ప్రభుత్వం రూ.868కోట్లు నిధులు మంజూరు చేసారు. ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో చరిత్రలో నిలిచి పోయేలా ఐఐటి క్యాంపస్‌ను ఏర్పాటు చేసారు. సకల సదుపాయాలతో ఇక్కడ 2022 నుంచి ఇక్కడ పర్మనెంట్‌గా నిర్వహిస్తున్నారు.ఈ ఐఐటి,ఐసర్‌లను సెప్టెంబర్ మాసంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభానికి పరిశీలించారు. కానీ వీలు కాలేదు.ఈ విద్యాసంస్థలను ప్రధాని జాతికి అంకితం చేయాలని నిర్ణయించారు. కాశ్మీర్ నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభానికి నిర్ణయించారు.

**విద్యపట్ల శ్రద్ధ పెరిగింది.:** భారత దేశంలో పదేళ్ళ క్రితం వరకు విద్యపట్ల ఆసక్తి ఉండేది కాదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.కానీ పదేళ్ళలో బిజెపి చేపట్టిన పలు సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి. నేడు విద్యపట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. పోటీ తత్వం పెరిగింది.

వికసత్ భారత్‌లో నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. నరేంద్రమోదీ గ్యారంటీకి గాడి స్పిడ్ పెరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి గడపకు చేర్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రధాని వివరించారు. ప్రతి చదువరునికి ఉద్యోగం గ్యారంటీ నరేంద్రమోదీ లక్ష్యం అన్నారు.తాను తన లక్ష్యాలను రాబోవు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

# కర్నూలు ట్రిపుల్ ఐటీ జాతికి అంకితం

## సాంకేతిక రంగంలో భారత్‌ను అగ్రగామిగా తయారు, వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ సందేశం

**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గుట్ట పై ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఈ సంస్థను కర్నూలు జగన్నాథగట్టు కొండపై 151.51 ఎకరాల్లో 296 కోట్లతో ఈ క్యాంపస్‌ను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పంతో భారతదేశాన్ని 2047వ సంవత్సరానికి ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంలోనే ప్రభుత్వ ఉద్యోగాలను మిషన్‌మోడ్‌లో భర్తీ చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీ సెక్టార్లో భారత్‌ను వచ్చే దశాబ్దంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ఐఐఐటిడిఎం కర్నూలును కేంద్ర ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. స్వాతంత్రానంతరం ఎన్నడూ లేనంతగా గత పది సంవత్సరాలలో కేంద్ర విశ్వవిద్యాలయాలు, సెంట్రల్ ఫండింగ్ ఇన్స్టిట్యూషన్‌లు, నవోదయ పాఠశాలలు ఎక్కువగా నెలకొల్పామని చెప్పారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్‌లో భాగంగా ఐఐఐటీడీఎంను కర్నూలులో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి టెక్నాలజీ సంబంధించిన ఇన్స్టిట్యూషన్ వలన భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతూ వందే భారత్ లాంటి రైలును సొంత టెక్నాలజీతో నిర్మించుకోగలుగుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 12వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అంజాద్ భాష పాల్గొని... అత్యంత వెనుకబడిపోయిన రాయలసీమ ప్రాంతానికి ఐఐఐటీడీఎంను ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఐఐఐటీడీఎం కర్నూలుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు లోక్‌సభ మెంబర్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఈ సంస్థ రావటం ఎంతో ఆనందం ఉందని తెలిపారు. ఈ ఇన్స్టిట్యూషన్ ర్యాంకింగ్లో అగ్రగామిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐఐటీడీఎం చైర్మన్ ప్రొఫెసర్ రంగనాథ్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఇన్స్టిట్యూషన్ అగ్రగామిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఐఐఐటీడీఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ క్యాంపస్‌ను దేశానికి అంకితం చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ గురుమూర్తి, ఫ్యాకల్టీ , సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక పాలనకు పరాకాష్ట -మీడియా లక్ష్యంగా దాడులను ఖండిస్తున్నా: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ప్రతినిధి: మీడియా లక్ష్యంగా జగన్ కాలకేయ సైన్యం దాడులకు తెగబడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు..అంతపురం సభలో పత్రికా ఫోటోగ్రాఫర్‌ను అంతం చేయటానికి ప్రయత్నించిందన్నారు. ఇపుడు ఏకంగా కర్నూలులో పత్రికా కార్యాలయంపైకి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైకాపా మూకల్ని వదిలారన్నారు.. పత్రికా కార్యాలయాలపై వైకాపా దాడులకు తెగబడటం రాష్ట్రంలోఆటవిక పాలనకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి మీడియాపై జగన్ ఫ్యాక్షన్ దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# వైఎస్సార్సీ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో పత్రికా కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరిందన్నారు.. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు సమాధి కట్టారన్నారు. సామాన్య పౌరుల నుంచి జర్నలిస్టుల వరకు ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రశ్నించటానికి వీలు లేకుండా పోయిందన్నారు.. ప్రశ్నిస్తే అక్రమ కేసులు , దాడులు, దౌర్జన్యాలతో వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలను ఎప్పటికపుడు ఎండగడుతున్న పత్రికా విలేకరులపై, సంస్థలపై దాడులు చేసే నీచ సంస్కృతిని జగన్‌రెడ్డి అనుసరిస్తున్నారన్నారు.. నిజాన్ని నిప్పులా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా కార్యాలయంపై దాడి జరిగిందంటే, ప్రజాస్వామ్యంపై జరిగినట్టే అని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎంతటివారిపైనా దాడి చేయటమే అధికారపార్టీ అనుసరిసునతన్న మార్గం అన్నారు. పత్రికా కార్యాలయంపై దాడి జరిగిందంటే రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ఏవిధమైన రక్షణ ఉంటుందన్నారు.. దాడి జరుగుతున్నపుడు పోలీసు వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలకు అంతకంతకు వడ్డీతో సహా బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.. పత్రికా కార్యాలయంపై దాడి చేసిన వారిపైఔ వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌విధానాన్ని పునరుద్ధరించాలి

## -లోకేష్‌కు సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విన్నవించారు. మంగళవారం మాడుగులలో సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఈమేరకు వినతిపత్రం అందజేశారు.. రాష్ట్రంలో 3.80లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ పరిధిలో ఉన్నారని, సిపిఎస్‌ను రద్దుచేసి, ఓపిఎస్‌ను అమల్లోకి తెచ్చేలా, ఎన్నికల మేనిఫోస్టోలో చేర్చాలని కోరారు.. గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అనకాపల్లి గోపాలమిత్ర సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. 1999లో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన గోపాలమిత్ర పథకాన్ని వైకాపా ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసిందని వాపోయారు.. అధికారంలోకి వచ్చాక గోపాలమిత్రకు న్యాయం చేయాలని కోరారు. లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రం విడిపోయి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నపుడు సైతం ఉద్యోగులకు 43శాతం ఫిట్మెంట్ ఇచ్చామని గుర్తుచేశారు.. వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేస్తానన్న సిఎం, అధికారంలోకి వచ్చాక అందరిలాగానే ఉద్యోగులను కూడ మోసగించారని అన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆయా సంఘాలతో చర్చించి సముచితమైన నిర్ణయం తీసుకుంటామని, గోపాలమిత్రల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటామని లోకేష్ పేర్కొన్నారు.

# గవర్నర్ తమిళసై ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణ ముమ్మరం

## ముంబై నుంచి హ్యాక్ అయినట్టు సైబర్ క్రైమ్ పోలీసుల గుర్తింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణను అధికారులు ముమ్మరం చేశారు. ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అయినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. అక్కడి ఓ బొటెక్ వైఫై నెట్‌వర్క్‌ను దుండగుడు వినియోగించినట్టు సాంకేతిక ఆధారాల ద్వారా కనిపెట్టారు. బొటెక్ సంస్థ నిర్వహకురాలిని ప్రశ్నించినప్పటికీ వివరాలు తెలియదని చెప్పినట్టు సమాచారం. దర్యాప్తు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బొటెక్ షాపు మూసివేసే ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ గవర్నర్ ఎక్స్ ఖాతా ఈ నెల 14న హ్యాక్‌కి గురైన పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా పోలీసులు మూడు ఐపీ అడ్రస్‌లను గుర్తించారు. ఐపీ అడ్రస్‌ల ద్వారా వివరాలు పంపాలని ఆయా సర్వీస్ ప్రొవైడర్లను పోలీసులు కోరారు. అలా అందిన సమాచారంతో ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ చేసినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు.

# కబ్జాలపై కలెక్టర్ గౌతమ్ ఆగ్రహం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలల్లో ఆక్రమణలను పరిశీలించిన కలెక్టర్

## నివేదిక ఇవ్వాలంటూ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు ఆదేశాలు

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జలవనరుల కబ్జాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సీరియస్ అయ్యారు. చెరువులను పూడుస్తూ నిర్మాణాలను చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ విభాగాలపై మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి చేపట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. కళాశాలలో పర్యటించి చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ 8ఎకరాలకు పైగా ఆక్రమించినట్లు ఇరిగేషన్ అధికారులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లు ఆక్రమిస్తున్నట్లు తెలిసిన చర్యలు ఎందుకు చేపట్టలేదంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వత భవనాలు, షెడ్లు, ప్లేగ్రౌండ్స్, పార్కింగ్‌లు నిర్మిస్తుంటే కనబడలేదా అంటూ మండిపడ్డారు. ఆక్రమణలపై గతంలో ఫిర్యాదులు చేసినట్లు పలువురు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులు సైతం పట్టించుకోకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. చిన్న దామెర చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, ఆక్రమణలు, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న భవనాలు వాటి అనుమతులపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణల విషయంలో నివేదిక పారదర్శకంగా ఉండాలని ఎవరైనా అధికారులకు అవకతవకలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. అదే విధంగా ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండిఏ జారీ చేసిన అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు. ఆయనతో పాటు మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్, ఏడి బుచ్చిరెడ్డి, దుండిగల్ మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తహసీల్దార్ సయ్యద్‌మతీన్, ఇరిగేషన్ ఏఈఈ సారా, సర్వేయర్ సునీత, ఆర్ఐ భారతి తదితరులు ఉన్నారు.



మంగళవారం కళాశాలలో ఆక్రమణలను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

# ఇన్‌ఛార్జ్ డీఎంఈగా డాక్టర్ వాణి

## ఉత్తర్వులిచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ) ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ ఎన్ వాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ జారీ చేశారు. ఇప్పటి వరకు డీఎంఈ కొనసాగిన డాక్టర్ బి త్రివేణి స్థానంలో వాణిని ఇన్‌ఛార్జ్ డీఎంఈగా నియమించారు. సంగారెడ్డి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్ వాణిని తాత్కాలికంగా ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొ న్నారు. ఇప్పటి వరకు కొనసాగిన డీఎంఈపై అవినీతి ఆరోపణలు రావడం నేపథ్యంలోనే ప్రభుత్వం ఇన్‌చార్జ్ డీఎంఈని నియమించినట్టు తెలుస్తోంది.

# నిత్య పెళ్లికొడుకు అవతారమెత్తిన న్యాయవాది

## భార్య చనిపోయిందంటూ మరొకరిని వివాహమాడిన వైనం , మగసంతానం లేదని నాలుగుసార్లు అబార్షన్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**ఎందరికో న్యాయాన్ని అందించాల్సిన న్యాయవాదే న్యాయవ్యవస్థను పక్కదో పట్టించే విధంగా వ్యవహరించాడు. న్యాయవాద వృత్తిలో ఉండి వివాహితుడైన ఈయన తన భార్య చనిపోయిందంటూ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అయితే మొదటి భార్యకు ఇద్దరు ఆడ సంతానం ఉండగా మగసంతానం లేనందు వల్లే గుట్టుచప్పుడు కాకుండా మరో మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన సరూర్ నగర్ మహిళా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితురాలు పల్లవి తెలిపిన వివరాల ప్రకారం ఎల్బీనగర్ నాగోల్ డివిజన్ జైపూరికాలనీలో నివాసముండే అమరేందర్ వృత్తిరీత్యా న్యాయవాది. అయితే తన భార్య చనిపోయిందని గత సంవత్సరం నవంబర్లో ఓ మహిళను వివాహం చేసుకున్నాడు. అమరేందర్‌కు 2017లో పల్లవి అనే మహిళతో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలిగారు. ఆడపిల్లలే పుడుతున్నారని తరచు గొడవ పడడం ఆమెను కొట్టి పుట్టింటికి పంపించాడు. పల్లవి ఆర్కేనగర్‌లోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. తనకు విడాకులు ఇవ్వాలని పలు రకాల బెదిరింపులకు కూడా పాల్పడినప్పటికీ తనకు భర్త కావాలని పిల్లలకు తండ్రి కావాలని గట్టిగా నిలబడింది. అయితే ఆరు నెలల క్రితం ఆమెను మళ్లీ అమరేందర్ ఇంటికి తీసుకువెళ్లాడు. ఆడపిల్లలే పుడుతున్నారని భార్య పల్లవికి 4 సార్లు స్కానింగ్ చేయించి ఆడపిల్లలే పుడతారని తెలిసి వెంటనే అబార్షన్ చేయించినట్లు భార్య పల్లవి తోపాటు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తనకు చెప్పకుండానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కూడా చేయించాడని పల్లవి తెలిపింది. అమరేందర్ వేధింపుల కారణంగా చాలా రోజులు అమ్మానాన్న వద్దనే ఉన్నానని, రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసి నా భర్త నాకు కావాలని మంగళవారం పల్లవి భర్త అమరేందర్ నివాసం ముందు తన పిల్లలతో బయటకు ఇచ్చింది. సమాచారం తెలిసిన పరిసర ప్రాంత వాసులు పెద్ద ఎత్తున అమరేందర్ నివాసానికి చేరుకున్నారు. భార్య ఉండగా మరో పెళ్లి ఎలా చేసుకుంటావని స్థానికులు అమరేందర్ అతని తండ్రి న్యాయవాది అయిన మహేందర్‌ను కూడా నిలదీయడంతో స్థానికంగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అయితే భర్త అమరేందర్ ఆగడాలకు సంబంధించి నాగోల్ పోలీస్ స్టేషన్, సరూర్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది.

తన భర్త న్యాయవాది కావడంతో ఎవరు తనకు సహ కరించిన వారిని బెదిరించే వారిని అదేవిధంగా మామ మహేందర్ వికారాబాద్‌లో జడ్జి అని బెదిరించే వారిని పల్లవి ఆవేదన వెలుగు వచ్చింది. సిద్ధిపేటకు చెందిన ఓ మహిళతో ఐదు నెలల క్రితం వివాహం చేసుకోవడంతో న్యాయవాది అమరేందర్ అసలు గుట్టు బయటపడింది. ఏది ఏమైనా తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని పల్లవి పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



మహేందర్ ఇంటిముందు తన పిల్లలతో బయటకు ఇచ్చిన పల్లవి, న్యాయవాది అమరేందర్ (ఫైల్)

# దీపాదాస్ మున్షిపై ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు, మహేశ్‌కుమార్‌గౌడ్ ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** బిజెపి మాజీ ఎమ్మెల్సీ ఎన్‌విఎస్ ఎస్ ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సిపై అబద్ధపు వ్యాఖ్యలు చేశారని ప్రభాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపాదాస్ మున్సిపైన బిజెపి నాయకులు ప్రబాకర్ చేసిన ఆరోపణలు వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. దీపాదాస్ మున్షి నిజాయతీ,నిబద్ధత గల నాయకురాలని తెలిపారు. ఆమె తెలంగాణ ఇన్‌చార్జ్‌గా ఉం డటంతో బిజెపి నాయకునినను నిద్ర పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో స్వీప్ చేయబోతుందన్నారు. బిజెపికి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని, దీంతో పిచ్చిలేసినట్లు బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పసలేని,పనికి రాని ఆరోపణలు చేస్తూ రాజకీయంగా పూట గడుపు కోవడానికి బిజెపి నాయకులు కుట్రలు చేస్తు న్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు బిజెపి నాయకుల మాటలను ఎవరూ నమ్మరని అన్నారు. బిజెపి నాయకులు నిరాధార ఆరోప ణలు చేస్తే ఊరుకోము..జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభాకర్ వెంటనే దీపాదాస్ మున్షికి క్షమాపణ చెప్పి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని మహేశ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# టీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, స్యతనారాయణ

## మెరుగైన పీఆర్‌సీ సాధనకు కృషి చేస్తామన్న నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రం సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టీజీవో నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా బి శ్యామ్, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్‌రావు, కోశాధికారిగా ఎం ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఏ పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధిగా జి దీపారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాచర్ల రామకృష్ణ గౌడ్, కార్యనిర్వాహక సభ్యుడుగా పంతంగి యాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు సంఘం నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. టీజీవో రాష్ట్ర కార్యవర్గం మంగళవారం ఎల్‌బీ నగర్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికకు సంబంధించి ఒక రోజులో నామినేషన్, ఎన్నిక



మొత్తం ప్రక్రియను పూర్తి చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. గందరగోళం మధ్య టీజీవో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కొత్త కార్యవర్గం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వ అధికారులంగా అందరూ శక్తివంచన లేకుండా పనిచేసి ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు తెస్తామన్నారు. తమ ఎజెండా.. జెండా ఉద్యోగుల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం కార్యవర్గం అహర్నిశలు కృషి చేసి, సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను త్వరలో విడుదల చేయించడానికి, మెరుగైన పీఆర్‌సీ సాధనకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, రాష్ట్రంలో గెజిటెడ్ అధికారులకు మెరుగైన వేతన సవరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తమ న్యాయ బద్ధమైన డిమాండ్లు సాధిస్తామని టీజీవో అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.

సీపీఎస్ అంశంతోపాటు ఈ-కుబేరులో ఉన్న బిల్లుల విడుదల, జీవో 317 సమస్య, జనరల్ బదలీల విషయమై ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. తదుపరి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి బైలాను మార్చాలని, సవరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించినట్టు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచర్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన
# భారత్ సంతతి చిన్నోడు!

ఆట



### ప్రపంచ క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర సృష్టించిన అశ్వథ్ కౌశిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు భారత్ సంతతికి చెందిన ఒక చిన్న పిల్లవాడు చుక్కలు చూపించాడు. అంతేకాకుండా ఎత్తుకు పై ఎత్తు వేసి గ్రాండ్‌మస్టర్‌ను మట్టికరిపించి క్లాసికల్ చెస్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. భారత్ సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్ తన కంటే వయసులో దాదాపు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను ఖంగుతినిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. స్విడ్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌థాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన 8 ఏళ్ల 6 నెలల 11 రోజులు కలిగిన అశ్వథ్ కౌశిక్ పోలెండ్ గ్రాండ్‌మాస్టర్, 37 ఏళ్ల వయస్సు కలిగిన జసెక్ స్టాపాకుతో ఆడుకున్నాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డుగా నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్ తన ప్రత్యర్థి బల్గేరియాకు చెందిన 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పాప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంత వరకూ రికార్డు. తాజాగా అశ్వథ్ ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌లో 37,338వ ర్యాంకు కలిగిన అశ్వథ్ భారత్ మూలాలు ఉండటం విశేషం. 2017లో అశ్వథ్ కుటుంబం సింగపూర్ వలస వెళ్లింది. జసెక్‌ను ఓడించిన తర్వాత సింగపూర్ చెస్ ఫెడరేషన్ సీఈవో, మాజీ గ్రాండ్‌మాస్టర్ కెవిన్ గో అశ్వథ్‌పై ప్రశంసలు కురిపించాడు. అతడి విజయం ఎంతో మంది చిన్న పిల్లలకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. అశ్వథ్ విజయంపై అతడి తండ్రి శ్రీరామ్ కౌశిక్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ క్షణాల్లో ఒకటని రాశాడు.



# ఐదుగురు ఒకేసారి ఆటకు గుడ్ బై

### మంచి ఆటగాళ్లను కోల్పోయిన టీమ్ ఇండియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2023-24 చివరి దశకు చేరుకుంది. అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌తో ఐదుగురు దేశవాళీ టాప్ క్రికెటర్లు రిటైర్ కాబోతున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బంగాల్ కెప్టెన్ మనోజ్ తివారీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. బీహార్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం తన 19 ఏళ్ల కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. బంగాల్ తరఫున 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 47.86 యావరేజ్‌తో 10,195 పరుగులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 30 శతకాలు కూడా ఉండటం విశేషం. తివారీ గతంలో టీమ్ ఇండియాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టీమ్ ఇండియా వెటరన్, ఝార్ఖండ్ ప్లేయర్ సౌరభ్ తివారీ కూడా క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం తన 17 ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికాడు. ఝార్ఖండ్ తరఫున 115 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ 22 శతకాలు బాది 8,030 పరుగులు చేశాడు. భారత్ తరఫున 3 వన్డేలు కూడా ఆడాడు. కాగా టీమ్ ఇండియా ఓపెనర్, విదర్భ మాజీ కెప్టెన్ ఫైజ్ ఫజల్ కూడా డొమెస్టిక్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ రంజీ ట్రోఫీ సీజనులో హరియాణాతో మ్యాచ్ ఆడిన అనంతరం క్రికెట్ ఆటకు బై చెప్పినట్లు ప్రకటించాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడిన అతడు 24 శతకాలు, 39 అర్ధ శాతకాల సాయంతో 9,183 పరుగులు సాధించాడు. ఇతడు కూడా 2106లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోని కెప్టెన్సీ టీమ్ ఇండియా తరఫున అంతర్జాతీయ ఆరంగేట్రం చేశాడు. అలాగే టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్, మరో ఝార్ఖండ్ క్రికెట్ ఆటగాడు వరుణ్ ఆరోన్ కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం క్రికెట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. 2008లో ఫస్ట్ క్లాస్ ఆరంగేట్రం చేసిన వరుణ్ 65 మ్యాచ్‌లు ఆడాడు. 168 వికెట్లు తీశాడు. ఇందులో ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. అదేవిధంగా భారత్ ఫాస్ట్ బౌలర్, ముంబాయి వెటరన్ పేసర్ ధవల్ కులకర్ణి కూడా క్రికెట్ ఆటకు ముగింపు పలికాడు. రంజీ ట్రోఫీ 2023-24 సీజన్ అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుండి తప్పుకోనున్నట్లు తెలిపాడు. ముంబాయి తరఫున ఇప్పటి వరకూ 95 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 281 వికెట్లు తీశాడు. 2016లో ధోని సారథ్యంలోనే టీమ్ ఇండియా తరఫున కులకర్ణి ఆరంగేట్రం చేశాడు. అతడికి ధోనీ నుండి కూడా మంచి సపోర్టు సైతం ఉండటం విశేషం. కానీ తర్వాత కులకర్ణి అనివార్య కారణాలతో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది.

# రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశవాళీ క్రికెట్‌లో మంచి పాపులర్ అయిన రంజీ ట్రోఫీ-2024 తుది అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్‌ల నుండి ముంబై, ఆంధ్రా, విదర్భ, కర్నాటక, బరోడా, తమిళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ జట్లు నాకౌట్ బెర్తులు దక్కించుకున్నాయి.

దీంతో మంగళవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. క్వార్టర్ ఫైనల్ 1 కింద నాగ్‌పూర్‌లో విదర్భ, కర్నాటక జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 2 కింద ముంబైలో ముంబై, బరోడా జట్ల మధ్య, క్వార్టర్ ఫైన్ 3 కింద కోయంబత్తూర్‌లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 4లో భాగంగా ఇండోర్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గాపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది. రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్ పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుంది.

ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసీ గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూరులోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్టట జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఇక నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు తలపడనున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ చానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. కానీ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టివీతో పాటు, జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎస్ క్రిక్‌ఇన్ఫోలో లైవ్ స్కోరును తెలుసుకునే అవకాశం ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి.

# ముక్కోణపు సిరీస్ కోసం భారత్‌కు నేపాల్ క్రికెట్ జట్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేపాల్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అసోసియేట్ దేశైనా, స్టార్ ప్లేయర్లు లేకున్నా, ఆ దేశంలో క్రికెట్‌ను ఆరాధిస్తారు. నేపాల్ ఏ దేశం మీదనైనా మ్యాచ్ ఆడితే ఆ దేశ అభిమానులు భారీగా తరలిరావడం సర్వసాధారణంగా జరుగుతుంది. సరైన స్టేడియం లేకున్నా నిలబడి మ్యాచ్ చూస్తూ క్రికెట్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటారు. కొన్ని సందర్భాల్లో క్రికెట్ లవర్స్ చెట్టు ఎక్కి మ్యాచ్‌లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నేపాల్‌కు భారత విదేశాంగ మంత్రి బంపర్ ఆఫర్ ఇచ్చారు. భారత్ క్రికెట్ మైదానాన్ని నేపాల్ క్రికెట్ జట్టు తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోవచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ క్రికెట్‌కు గత నెలలో శుభవార్త చెప్పారు. ఈ నేపథ్యంలోనే 120 ప్రపంచ కప్ 2024 కోసం ట్రై సిరీస్ కోసం భారతదేశంలో పర్యటించాలని నేపాల్ క్రికెట్ జట్టు సిద్ధవుతోంది. నేపాల్ జట్టు గుజరాత్, బరోడాలతో కలిసి ముక్కోణపు సిరీస్‌ను ఆడుతోంది. మొత్తం ఈ సిరీస్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 7 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్ మార్చి 31 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుతుంది. ఈ సిరీస్‌కు ఫ్రెండ్‌షిప్ కప్ అని పేరు పెట్టారు. మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 1 గంటల నుండి ప్రారంభమవుతాయి. టీ 20 వరల్డ్ కప్‌కు నేపాల్ ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆసియా క్వాలిఫయర్స్ పోరులో యూఏఈను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన నేపాల్, తొలిసారి టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్‌తోనేపాల్ గ్రూప్ డిలో ఉంది. జూన్ 1వ తేదీ నుండి 29వ తేదీ వరకూ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

# రూ.లక్ష వరకు టాక్స్ నోటీసుల ఉపసంహారణ


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలకు తగ్గట్టుగా 2015-16 మదింపు సంవత్సరం వరకు ఉన్న పన్ను నోటీసుల ఉపసంహారణకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) సిద్ధం అవుతోంది. అప్పటి వరకు ఉన్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఒక్కో పన్ను చెల్లింపుదారుకు రూ.లక్ష వరకు ఉన్న పన్ను బకాయి నోటీసులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, పన్ను బాకీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2010-11 ఆర్థిక సంవత్సరం వరకు రూ.25వేల మేర, 2011-12 నుంచి 2015-16 నాటికి ఉన్న రూ.10వేల లోపు నోటీసులను వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. వీటి విలువ మొత్తం రూ.3,500 కోట్ల మేరకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే సిబిడిటి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది జనవరి 31 నాటికి ఆదాయపు, సంపద, బహుమతి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు రూ.లక్షకు లోబడి ఉన్నప్పుడు వాటిని నిలిపివేయాలని ఆదేశాలకు ఇచ్చింది. రూ.లక్ష పరిమితి అసలు పన్ను బాకీ, దానిపై వడ్డీ, అపరాధ రుసుము, సెస్, సర్‌ఛార్జీ తదితరాలన్నీ కలిపిఉంటాయి. టిడిఎస్, టిసిఎస్ చేసిన వారికి ఇచ్చిన డిమాండ్ నోటీసులకు ఈ నిబంధన వర్తించదు. నోటీసులను ఉపసంహరించుకున్నంత మాత్రాన




రీఫండ్‌ను క్లెయిం చేసుకోవడం సాధ్యం కాదు. అసెసీలు ఆదాయపు పన్ను విభాగం వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమకు ఇప్పటికే ఏమైనా పన్ను బాకీ నోటీసులు వచ్చాయా అన్నది చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఇటీవలమాట్లాడుతూ, పన్నువివాదాలు దాదాపు 1.11 కోట్ల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు.

# డీజిల్ ఎగుమతులపై హూతీ దాడుల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలపై చేపట్టిన దాడులు భారత్ డీజిల్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. 2022లో ఇదే నెలతో పోలిస్తే ఈ మార్గంలో అత్యంత తక్కువగానే రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కారణంగా యూకే, ఐరోపా దేశాలకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు రిఫైనరీల నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువ కావడంతో పశ్చిమ దేశాలకు సరఫరా కంటే తూర్పు దేశాలకు విక్రయించడం



ఆర్థికంగా కొంత లాభదాయకంగా మారింది. వోర్టెక్సా లిమిటెడ్ డేటా ప్రకారం జనవరి తొలి రెండు వారాలతో పోలిస్తే పశ్చిమ దేశాలకు చమురు ఎగుమతి 90శాతం తగ్గిపోయింది. ఇది రోజుకు 18వేల బ్యారెల్స్‌కు మాత్రమే పరిమితమైంది. దీనికి నౌకల్లో రవాణా ఛార్జీలు గణనీయంగా పెరగడమే ప్రధాన కారణం. 'ఐరోపా, అట్లాంటిక్ సముద్రంవైపు వెళ్లే నౌకలు హూతీల కారణంగా కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పోలిస్తే తూర్పున సింగపూర్ ప్రాంతంవైపు విక్రయించడం లాభదాయకంగా ఉంది' అని నిపుణులు చెబుతున్నారు. భారత్ నుంచి ఫిబ్రవరి నెలలో డీజిల్ వంటి ఇంధనం ఐరోపాలోకి వెళ్లలేదు. ఒక్క షిప్‌మెంట్ మాత్రం యూకేకు చేరుకొంది. ఇటీవలే మార్లిన్ సిసిలీ, మార్లిన్ లా ప్లాటా నౌకలు భారత్‌లో ఇంధనం నింపుకొని రోటర్‌డామ్ వైపు బయల్దేరాయి. మరోవైపు బంగ్లాదేశ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు భారత్ డీజిల్ ఎగుమతులు పెరిగినట్లు వోర్టెక్సా డేటా చెబుతోంది. యుకె, ఐరోపా దేశాలతో భారత్ చేసే 80శాతం వాణిజ్యం ఎర్ర సముద్ర మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. రష్యా నుంచి భారత్‌కు వచ్చే ముడి చమురు కూడా రూట్ మారిస్తే, ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హూతీలపై దాడులు చేసేందుకు అమెరికా చేపట్టిన సైనిక సంకీర్ణంలో భారత్ చేరలేదు. కానీ ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలపై కన్నేసి పెట్టేందుకు ఇప్పటికే పలు యుద్ధనౌకలను అక్కడికి తరలించిన విషయం విదితమే.

# టెస్లా పవర్‌లో 2వేల కొత్త కొలువులు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** టెస్లా పవర్ ఇండియా ఇటీవల తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ఏకంగా 2వేల మందికిపైగా ఉద్యోగులను రిక్రూట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, సపోర్ట్ ఫంక్షన్‌లలోని వివిధ రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి సన్నద్ధమవుతోంది. వివిధ విభాగాలలో ఉద్యోగులను నియ మించుకోనున్నట్లు సంస్థ ప్రకటనలో వెల్లడించింది. సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సేవలను అందిస్తున్న టెస్లా పవర్‌కంపెనీ బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను కూడా ప్రారంభించింది. కంపెనీ ఈ 2026 నాటికి దేశవ్యాప్తంగా ఈ రీస్టోర్ యూనిట్లను సుమారు ఐదు వేలకు చేర్చడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే



భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించడంతో భాగంగా ప్రతిభావంతులైన కొత్త ఉద్యోగులను తీసుకోనున్నట్లు, వారికి మా సహకారాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని టెస్లా పవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కవిందర్ ఖురానా అన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 349పాయింట్లు పెరిగి 73,057 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74 పాయింట్లు పెరిగి 22,196 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ ఎన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, మీడియా, పవర్, రియాల్టీ 0.8-2శాతం చొప్పున పుంజుకోగా,




ఆటో, ఐటి, మెటల్ దాదాపు ఒక శాతం పడిపోయాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిసాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, డాలర్ ఇన్‌ఫ్లోల కారణంగా మంగళవారం భారత రూపాయి 0.07శాతం పెరిగింది. అయితే యుఎస్ డాలర్‌లో సానుకూల టోన్, పెరుగుతున్న ముడి చమురు ధరలు పదునైన లాభాలను తగ్గించాయి.

## వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులపై నిషేధం యధాతథం: కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశీయంగా ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి గత యేడాది ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం, ఇది మార్చి 31, 2024 వరకు కొనసాగుతుందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ మంగళవారం తెలిపారు. గత యేడాది ఉల్లి ధరలు ఎక్కువగా ఉండడం తో వాటి ధరలను కట్టడి చేయడంతో పాటు, ఉల్లి లభ్యతను పెంచడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ యార్చ 31, 2024 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధంవిధించింది. అయితే ప్రస్తుతం ధరలు కొంతమేరకు అదుపులో ఉండడంతో నిషేధాన్ని తొలగిస్తారని ఊహాగానాలు వచ్చాయి. దీనిపై తాజాగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి స్పష్టతనిచ్చారు. దేశంలో ఉల్లిని తక్కువ ధరలో అందించడానికి, ప్రజలందరికీ లభ్యత విషయంలో సమస్యలు రానీయకుండా చూడడానికి నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఇటీవల శీతాకాలంలో ఉల్లి పంట విస్తీర్ణం తక్కువగా ఉండడం, పటం దిగుబడి ఆశించిన మేరకు వచ్చే అవకాశం లేకపోవడంతో మార్చి 31 తర్వాత కూడా నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2023 రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి 22.7 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. ఇంతకుముందు దేశంలో ఉల్లి ధరలు భారీ స్థాయికి చేరడంతో 2023 ఆగస్టులో, డిసెంబరు 31, 2023 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించారు. 2023 అక్టోబర్‌లో, వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి



రిటైల్ మార్కెట్‌లలో బఫర్ ఉల్లిపాయ స్టాక్‌ను కిలోకు రూ.25 సబ్సిడీ రేటుతో విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది.

# విభోర్ స్టీల్ షేర్లు భేష్

**ముంబై, ఫిబ్రవరి 20:** స్టీల్ పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఐపిఒలో ఇష్యూ ధర రూ.151 కాగా, ఎన్ఎస్ఇలో ఈ షేరు 181.46 శాతం పెరిగి రూ.450 వద్ద లిస్టయింది. బిఎస్ఇలో 178.81 శాతం పెరిగి రూ.421 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తర్వాత షేరు విలువ 192.72 శాతం పెరిగి రూ.442 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒలో కనీసం రూ.14,949తో 99 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని విభోర్ స్టీల్ ట్యూబ్స్ నిర్దేశించింది. దీంతో లిస్టింగ్‌లో ఇన్వెస్టర్లు ఒక్కో లాట్‌పై రూ.27,126 లాభాన్ని పొందారు. అప్పర్ సర్క్యూట్ వద్ద రూ.28,809 ఆర్జించినట్లయింది. లిస్టింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ బిఎస్ఇలో రూ.838.14 కోట్లుగా నమోదైంది. ఈ ఐపిఒ ఫిబ్రవరి 13-15 మధ్య జరిగింది. షేర్ల ధరల శ్రేని రూ.141-151గా నిర్ణయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ తెలిపింది. భారీ ఇంజినీరింగ్ పరిశ్రమల్లో ఉపయోగించే అత్యున్నత నాణ్యత కలిగిన స్టీల్ ట్యూబులు, పైపులను ఈ కంపెనీల తయారు చేస్తుంటుంది. చమురు, నీరు, గ్యాస్ సరఫరా చేసే వాటితో పాటు వ్యవసాయ అవసరాలకోసం వినియోగించేపైపులనూ అందిస్తుంది. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసే లోహపు బ్యారి



యర్లను తయారు చేస్తుంది. జిందాల్ పైప్స్‌ను ఈ కంపెనీ ప్రధాన కస్టమర్లలో ఒకటి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14